ISSN : 0971-8729

# యోజన

సంపుటి : 45 సంచిక : 10 అభివృద్ధి మాసపత్రిక ఆగష్టు, 2017 ₹ 22

## వస్తు సేవల పన్ను

# జీఎస్‌టీ

భారతదేశంలో వస్తు సేవల పన్ను: ఓ పెద్ద మలుపు
అరుణ్ గోయల్

జీఎస్‌టీ - దేశ చరిత్రలో ఒక మైలు రాయి!
టీఎన్ అశోక్

లాభదాయకత - జి.ఎస్.టి. అమలులో ఒక సవాలు
గిరీష్ చంద్ర ప్రసాద్

ప్రత్యేక వ్యాసం
జీఎస్‌టికి సాంకేతిక దన్ను
ప్రకాశ్ కుమార్

విశిష్ట వ్యాసం
సమాఖ్య ఆర్థిక సంబంధాల్లో సమతుల్యత
జయంత్‌రాయ్ చౌదరి

"నాకు పూలబొకే కన్నా ఒక పుస్తకాన్ని ఇవ్వండి
ఇది ఎంతో ఉపయోగపడుతుంది"

– ప్రధానమంత్రి

ప్రచురణల విభాగంలో అమూల్యమైన పుస్తకాలెన్నో ఉన్నాయి.
కళ, సంస్కృతి, స్వాతంత్ర్యోద్యమం, చరిత్ర, జీవిత చరిత్రలు, గాంధీజీ సాహిత్యం
బాలల సాహిత్యం వంటివెన్నో.



మా పుస్తకాలను

మీ ప్రియమైన వారికి బహుమతిగా ఇవ్వండి.

ఎందుకంటే

"పుస్తకాన్ని మించిన మంచి మిత్రుడు లేడు"

Publications Division
Ministry of Information and Broadcasting
Government of India

పుస్తకాలు కొనడానికి **publicationsdivision.nic.in** ను
ఈ పుస్తకాలు కొనడానికి **kobo.com, play.google.com, amazon.in** లను సంప్రదించండి.

ISSN : 0971-8729

మమ్మల్ని కలవండి: https://www.facebook.com/pages/Yojana-journal

e-mail : yojana_telugu@yahoo.co.in e-mail : yojana.telugu@nic.in

**ఆగస్టు, 2017** సంపుటి : 45 సంచిక : 10

# యోజన

1973 నుండి


ముఖ్య సంపాదకులు : **దీపికా కచ్చల్**
కలిష్ఠ సంపాదకుడు : **విజయకుమార్ వేదగిరి**
సంపాదకుడు : **మహమ్మద్ సిరాజుద్దీన్**

*ఆనోభద్రా క్రతవోయన్తు విశ్వతః*
*(ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

దేశం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక సమస్యలపై విస్తృత చర్చకు యోజన ఒక వేదిక. దీనికోసం ప్రభుత్వ విధానాలపై పరిశీలనకు వ్యాసాల రూపంలో వెసులుబాటు కల్పిస్తోంది. యోజన కేవలం ప్రభుత్వ వాణిని వినిపించే బాకా కాదు. ఈ మాస పత్రిక అస్సామీ, బెంగాలీ, ఇంగ్లీష్, గుజరాతీ, హిందీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళ్, తెలుగు మరియు ఉర్దూ భాషలలో ప్రచురించబడు తున్నది.

చీఫ్ ఎడిటర్ కార్యాలయం: రూం నెంబర్-660 సూచనాభవన్; సి.జి.ఓ. కాంప్లెక్స్; లోధీ రోడ్; న్యూ ఢిల్లీ-110 003. ఫోన్: 011-24362971.
ఈ-మెయిల్: yojanace@gmail.com:
వెబ్ సైట్: www.yojana.gov.in;
www.publicationsdivision.nic.in
యోజన ఇంగ్లీష్; రూం నెంబర్ 647; సూచన భవన్; సి.జి.ఒ. కాంప్లెక్స్; లోధీ రోడ్; న్యూ ఢిల్లీ-110 003.
సంయుక్త సంచాలకుడు (ప్రొడక్షన్) : **వి.కె. మీనా**
మా ప్రతినిధులు: అహ్మదాబాద్: శ్రీమతి అమిత మారు; బెంగుళూరు: కుమారి ఎస్. పునీత; చెన్నై: ఏ. ఇలంగోవన్; గువహటి: అనుపమ దాస్; హైదరాబాద్: విజయకుమార్ వేదగిరి; కొల్ కత్తా: శ్రీమతి రమా మండల్; ముంబై: ఉమేష్ సదాశివరావు ఉజ్గరె; తిరువనంతపురం: శ్రీమతి కె. ధన్య సన్యాల్; జలంధర్: శ్రీమతి గగన్ దీప్ కౌర్ దేవగన్; భువనేశ్వర్ గిరీష్ చంద్ర దాస్.

**సూచన:** ఈ పత్రికలోని వివిధ వ్యాసాలలో వెలువరించిన అభిప్రాయాలు ఆయా వ్యాస కర్తలవే గానీ, ప్రభుత్వానివి కావు.

వ్యాసాలలో ఉపయోగించిన ఏ దేశానికి చెందినవైనా జెండాలు, మ్యాపులు కేవలం సూచనప్రాయమేగానీ, అధికార మ్యాపులను ప్రతిఫలించవు. చట్టపరమైన సూచికలు కూడ కావు.

ఈ పత్రికలో వచ్చే ప్రకటనలలోని నిజనిజాలను పాఠకులు ముందుగా నిర్ధారించుకోవలసిందిగా మనవి. వీటిలోని ఏ అంశానికీ యోజన బాధ్యత వహించదు.

**చందా:**
యోజన మాసపత్రిక ఏ భాషదైనా సంవత్సర చందా రూ. 230/- రెండు సంవత్సరాలకు రూ. 430/- మరియు మూడు సంవత్సరాలకు రూ 610/- విదేశాలకైతే ఇవే చందారేట్లతో పాటు, ఇండియా పోస్టు వారు నిర్ణయించిన ఎయిర్ మెయిల్ ఛార్జీలను చెల్లిస్తే చాలు.
నూతన చందాలు, నవీకరణలు, ఫిర్యాదులకు సంప్రదించండి ఫోన్ 040-27546313; 011-24367453 లేదా ఈ-మెయిల్: www.yojana_telugu@yahoo.co.in; www.pdjucir@gmail.com

## ఈ సంచికలో...

1. భారతదేశంలో వస్తు సేవల పన్ను: ఓ పెద్ద మలుపు
   – *అరుణ్ గోయల్........................5*
2. జీఎస్టీ – దేశ చరిత్రలో ఒక మైలు రాయి!
   – *టీ.ఎన్. అశోక్.......................10*
3. ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే మార్కెట్ – జీఎస్టీ
   – *హస్ముఖ్ అధియా................15*
4. లాభదాయకత – జి.ఎస్.టి. అమలులో ఒక సవాలు
   – *గిరీష్ చంద్ర ప్రసాద్..............17*
5. జీఎస్టికి సాంకేతిక దన్ను
   – *ప్రకాశ్ కుమార్................19*
6. హరితహారం ........................22
7. దర్పణం ............................22
8. సమాఖ్య ఆర్థిక సంబంధాల్లో సమతుల్యత
   – *జయంత్‌రాయ్ చౌదరి.............23*
9. వస్తు సేవల పన్ను (జీ.ఎస్.టీ)
   – *అనిల్ కుమార్..................26*
10. విజ్ఞాన విపంచి
   – *ప్రాతూరి పోతయ్య శర్మ............28*
11. ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకం – జీఎస్టి
   – *డి.ఎస్.మాలిక్.......................34*
12. జీఎస్టీ నూతన శకానికి నాంది
   – *ఉపేంద్ర గుప్తా.......................37*
13. వ్యాపార సౌలభ్య సాధనలో జీఎస్టీ పాత్ర
   – *దేనిష్ ఏ. హాషిం, – వర్షాకుమారి..41*
14. వినియోగదారుడి దృష్టికోణం నుంచి జీఎస్టి
   – *సూరజ్ జైస్వాల్......................45*
15. జీఎస్టీ – సామాన్య పౌరునిపై భారమా?
   – *ప్రొఫెసర్ ఉషాకిరణ్..................48*
16. జీఎస్టీ – పెనుమార్పుల సంస్కరణ
   – *దేవరాజా రెడ్డి........................51*

**పేజీల సంఖ్య 56**

**Sales Emporia:** New Delhi: Soochna Bhawan, CGO Complex, Lodhi Road; New Delhi-110003 (Phone No: 011-24365610). Delhi: Hall No. 196; Old Secretariat; Delhi-110 054(Phone: 01123890205). Navi Mumbai: 701, B Wing, 07th Floor, Kendriya Sadan, Belapur-400 614 (Phone: 022-27570686). Kolkatta: 8, Esplanade East-700 069 (Phone:033-22486696). Chennai: 'A' Wing, Rajaji Bhawan, Basant Nagar-600 090 (Phone: 04424917673). Thiruvananthapuram: Press Road; Near Govt. Press-695 001 (Phone:0471-2330650). **Hyderabad: Room No. 204, Second Floor, CGO Towers, Kavadiguda-500 080 (Phone: 040-27535383).** Bengaluru: First Floor, 'F' Wing, Kendriya Sadan, Koramangala-560 034 (Phone:080-25537244). Patna: Bihar State Co-operative Building, Asoka Rajpath-800 004 (Phone:0612-2675823). Lucknow: Hall No.1, Second Floor, Kendriya Bhawan, Sector-H, Aligunj-226 024 (Phone: 0522-2325455). Ahmadabad: Ambica Complex, First Floor, Above UCO Bank, Paldi-380 007 (Phone: 079-26588669). Guwahati: House No. 4, Pension Para Road-781 003 (Phone:030-2665090).


ISSN : 0971-8729

యోజన

చీఫ్ ఎడిటర్స్ డెస్క్

## సంపాదకీయం

### సమాఖ్య స్ఫూర్తితో సంస్కరణ



జూలై 01, 2017 నుండి అమలైన వస్తు సేవల పన్ను విధానంతో భారత చరిత్రలో ఈ సంవత్సరం ఒక చారిత్రాత్మక సంవత్సరంగా నిలిచిపోతుంది. మొత్తం భారతదేశ పన్ను చరిత్రలో ఇది ఒక విప్లవాత్మకమైన సంస్కరణ. పటిష్టమైన పన్ను విధానాలు పటిష్టమైన ప్రభుత్వ నిర్వహణకు ప్రతీకలు. ఈ విషయం చరిత్రలో అనేకసార్లు రుజువైంది కూడా! చరిత్రలో విజయవంతమైన పాలకులందరూ పటిష్టమైన రెవెన్యూ వసూలు విధానంతోనే తమ ప్రభుత్వాల సమర్ధతను రుజువు చేశారు. మౌర్యులైనా, గుప్తులైనా, ఇల్తుత్మిష్ అయినా, అక్బరైనా ఎవరైనా వారి పేరు ప్రఖ్యాతులు కేవలం రాజకీయ కారణాల వల్ల మాత్రమే రాలేదు. వారు అమలుచేసిన పన్నువిధానాల వల్ల కూడా లబ్ధప్రతిష్టులైనారు.

పన్ను అంటే కేవలం ఆదాయం/అభివృద్ధి మాత్రమే కాదు. పాలకులు పాలితులపట్ల జవాబుదారీగా ఉండటానికి కూడా ప్రధాన ఆధారం. సమర్ధమైన పన్ను నిర్వహణ అనేది, ప్రజాధనం సక్రమంగా వినియోగించబడటానికీ, దీర్ఘకాలిక సామాజిక లక్ష్యాల సాధనకు కీలకం కూడా! అయినప్పటికీ, మనదేశంలో పన్నువిధానం అత్యంత క్లిష్టంగా ఉండి, మేధావులను సైతం తికమక పెడుతున్నది. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలన్నీ పన్ను విధించే అధికారంతో ఉన్నాయి. దీనితో సాధారణ మానవుడు మొదలుకుని, పారిశ్రామికవేత్తలు, ఉత్పత్తిదారులూ, వర్తకులు అందరూ ఈ క్లిష్ట బహుళ పన్నుల విధానంతో సతమతమవుతున్నారు. ఇన్నాళ్లూ, ఈ పన్నులను ఉత్పత్తి స్థానం నుండి గమ్యస్థానం వరకూ అనేక స్థాయిల్లో పన్ను వసూళ్లు జరిగేవి. ఈ పరంపరలో వస్తు, సేవలమీద అనేకసార్లు పన్నువిధింపు జరిగేది. అంతేకాదు, ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి వెళ్ళే సరుకులు సరిహద్దులవద్ద ఈ పన్ను చెల్లింపుకోసం గంటలకు గంటలు, కొండొకచో రోజుల తరబడి కూడా నిలిచిపోయేవి. తత్ఫలితంగా రవాణా ఖర్చులు భారమయ్యేవి.

ఈ నూతన పన్ను విధానం దేశంలోని అన్ని వస్తుసేవలకూ, ఒకే పన్నును వర్తింపచేస్తూ, పన్నువిధానాన్ని సమూలంగా మార్చివేస్తుంది. పన్నుల వ్యవస్థలో అంతిమ సంస్కరణగా ఈ జి.ఎస్.టి. వస్తుసేవలపై వినియోగ స్థాయిలో విధించబడుతుంది. ఉదాహరణకు వస్త్రంపై ఈ పన్నును వస్త్రాన్ని అమ్మే స్థాయిలో విధిస్తారు. గత పన్నులవిధానంలో అయితే, ఒక ఉత్పత్తిలోని వివిధ దశలలో పన్ను చెల్లించాల్సి వచ్చేది. అంటే, అనేక వస్తువులపై అనేక స్థాయిల్లో పన్నువిధించడంవల్ల చివరకు ఆ భారమంతా వినియోగదారునిపై పడేది. ఈ కోణంలోనుండి చూస్తే జిఎస్‌టి వల్ల వినియోగదారునికి నిజంగా ఊరటే! దీని నిర్వహణ కూడా అత్యంత సులభం. దీనివల్ల దేశంలో వ్యాపార నిర్వహణ మరింత సులభతరమవుతుంది. అంతర్జాతీయ వాణిజ్యంలో మన పాత్ర మరింత పెరగటానికికూడా ఇది దోహద పడుతుంది. మనదేశం వంటి దేశానికి ఒక బృహత్తరమైన పన్నులవిధానం ఉండాలి. ఈ అవసరాన్ని జిఎస్‌టి విధానం కొంతవరకూ తీర్చవచ్చు. ఇది పూర్తిగా అమలులోకి వస్తే, మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరాభివృద్ధికీ, ఏకీకృత మార్కెట్ విధానానికీ ఆధారమవుతూ "ఒకే దేశం-ఒకే పన్ను" కలను నిజం చేస్తుంది.

■

# భారతదేశంలో వస్తు సేవల పన్ను: ఓ పెద్ద మలుపు

– అరుణ్ గోయల్





**జీఎస్టీ కౌన్సిల్ మొత్తం 18 సమావేశాలు నిర్వహించింది. అసలు పరిష్కారం కావని భావించిన అనేక మొండి సమస్యలపై కూడా ఏకాభిప్రాయం సాధించడంలో ఇది అసాధారణ కృషి చేసింది. సెంట్రల్ జీఎస్టీ, స్టేట్ జీఎస్టీ, యూనియన్ టెరిటరీ జీఎస్టీ, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ మరియు రాష్ట్రాలకు పరిహారం, జీఎస్టీ సంబంధిత నిబంధనల లాంటి అనేక విషయాలలో ముసాయిదా చట్టాలను కూడా అతి తక్కువ సమావేశాల లోనే అది రూపొందించింది. కొత్తగా రూపొందిన రాజ్యాంగ సంస్థ జీఎస్టీ కౌన్సిల్.. సహకార సమాఖ్య వ్యవస్థకు సరికొత్త ఉదాహరణగా ఏర్పడింది.**

భారతదేశంలో వస్తు మరియు సేవల పన్ను (జీఎస్టీ) పార్లమెంటు సెంట్రల్ హాల్లో జూలై ఒకటో తేదీ అర్ధరాత్రి జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ సమక్షంలో ప్రారంభమైంది. ఇది చారిత్రకమైన సందర్భం, ఒక గణనీయమైన మార్పు. భారతదేశం 'ఒకే దేశం.. ఒకే పన్ను.. ఒకే మార్కెట్' దిశగా ఒక్కసారిగా మారింది. ప్రపంచవ్యాప్తంగా ఇంతకు ముందున్న అనుభవాలను బట్టి చూస్తే జీఎస్టీ అమలు వల్ల ఇందులోని భాగస్వాములందరికీ లెక్కలేనన్ని ప్రయోజనాలు కనిపించినట్లు తెలుస్తుంది. భారతదేశంలో జీఎస్టీ అమలు వల్ల ధరలు తగ్గి వినియోగదారులు ప్రయోజనం పొందుతారు. ఒకే వస్తువుపై వేర్వేరు చోట్ల వేర్వేరు రకాల పన్నులు పడటం ఇకపై ఉండదు. ఇక వాణిజ్యానికి, పరిశ్రమకు అయితే కలిగే ప్రయోజనాలు చాలా ఉన్నాయి. దేశమంతా ఒకేవిధమైన పరోక్ష పన్ను, అడ్డంకులు లేకుండా ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ అందడం, అంతర్రాష్ట్ర సరిహద్దులలో వాణిజ్యపన్నుల చెక్ పోస్టుల ఎత్తివేత, రవాణా ఖర్చులు తగ్గడం, అంతా ఆన్‌లైన్‌లోనే పొందే అవకాశం ఉండటంతో అధికారుల వేధింపులు ఉండకపోవడం లాంటి ప్రయోజనాలు వాళ్లకు అందుతాయి. ఇక ఉత్పత్తిదారులు కూడా ముడిసరుకుల కొనుగోలు, ఉత్పత్తి మరియు నిల్వ సదుపాయాలకు తగిన స్థలం లాంటి విషయాల్లో మరింత సులభంగా నిర్ణయాలు తీసుకోగలరు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల వసూళ్లు చాలా సులభం అవుతాయి, పన్ను వసూళ్ల ఖర్చులు గణనీయంగా తగ్గిపోతాయి. వస్తువులు, సేవలను ఎగుమతి చేసేటప్పుడు వాటిమీద ఎలాంటి అదనపు పన్నులు పడవు కాబట్టి ఎగుమతులు మరింత సమర్థంగా జరుగుతాయి. దిగుమతి చేసుకునే వస్తువులన్నింటికీ ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీతో పాటు సమీకృత జీఎస్టీ అమలవుతుంది కాబట్టి, వాణిజ్య సానుకూలత బాగా పెరగడం వల్ల 'మేకిన్ ఇండియా' కార్యక్రమానికి మంచి ఊతం లభిస్తుంది. ఈ ప్రయోజనాలన్నీ కలిసి దీర్ఘకాలంలో భారతదేశ జీడీపీ వృద్ధికి గణనీయంగా ఉపయోగపడతాయి.

---

జీఎస్టీ కౌన్సిల్‌లో అదనపు కార్యదర్శి, న్యూఢిల్లీ.
E-mail: arun59goyal@gmail.com




**రాజ్యాంగ సవరణ అవసరం:**

ఎక్కడో ఒకటి రెండు చోట్ల తప్ప.. దాదాపుగా జీఎస్టీ అమలైన అన్ని దేశాల్లోనూ అది ఏకరూపత కలిగి ఉంది, అయితే కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే విధిస్తున్నాయి. భారతదేశంలో జీఎస్టీ అమలుకు మాత్రం రాజ్యాంగ సవరణ అవసరమైంది. ఎందుకంటే, ఈ సవరణకు ముందు ఆర్థికపరమైన అధికారాలన్నీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య స్పష్టంగా విభజింపబడి ఉన్నాయి. అవి కేంద్ర, రాష్ట్ర జాబితాలలో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం వస్తువుల ఉత్పత్తి మీద పన్ను విధించే అధికారం కలిగి ఉంటుంది (ఆల్కహాలిక్ మద్యం, ఒపియం, నార్కోటిక్స్ తదితర మత్తు పదార్థాలు మినహా). రాష్ట్రాలు వస్తువుల అమ్మకాల మీద పన్ను విధించే అధికారం కలిగి ఉంటాయి. అంతర్‌రాష్ట్ర పన్నుల విషయంలో, కేంద్ర ప్రభుత్వానికి పన్ను విధించే అధికారం (సెంట్రల్ సేల్స్ టాక్స్) ఉంటుంది గానీ, పన్ను వసూలు చేసేది, దాన్ని ఉంచుకునేది మాత్రం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాలే. ఇక సేవల విషయానికొస్తే, సేవాపన్ను విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. ప్రభుత్వంలో రెండు స్థాయిలలోనూ పనిచేయడానికి నిర్దిష్ట బాధ్యతలున్నాయి. రాజ్యాంగంలో చేసిన అధికార విభజన ప్రకారం కేంద్రం, రాష్ట్రాలు కూడా నిధులను సంపాదించుకోవాలి. అందువల్ల, కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్‌టిని విధించి, వసూలు చేయడానికి తగిన అధికారాలు ఇవ్వడం కోసమే దీని అమలుకు రాజ్యాంగ సవరణ అవసరమైంది. రాజ్యాంగంలోని ఆర్థికపరమైన సమాఖ్య వ్యవస్థను దృష్టిలో పెట్టుకుని జీఎస్టీని అమలుచేశారు.

**భారతదేశంలో జీఎస్టీ దిశగా ప్రయాణం:**

జీఎస్టీని ఇప్పటికే దాదాపు 160 దేశాలలో ప్రవేశపెట్టారు. 1954లో తొలిసారిగా దీన్ని ప్రవేశపెట్టారు. ఆర్థిక వ్యవస్థకు జీఎస్టీ తీసుకొచ్చే అసంఖ్యాక ప్రయోజనాల దృష్ట్యా మన దేశంలో రాజకీయ ఎజెండాలలో ఒకటిగా జీఎస్టీ చాలాకాలం పాటు ఉంది. జీఎస్టీని మన దేశంలో ప్రవేశపెట్టడానికి చాలా సుదీర్ఘ పయనమే పట్టింది. అనేక మంది రాజకీయ నాయకులు, ఆర్థిక వేత్తలు, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అధికారుల సమైక్య ప్రయత్నాల ఫలితమిది. 2000 సంవత్సరంలో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉండగా తొలిసారి జీఎస్టీ ఆలోచన మొదలైంది. నాటి పశ్చిమబెంగాల్ ఆర్థిక మంత్రి అసిమ్ దాస్ గుప్తా నేతృత్వంలో ఓ కమిటీని నియమించి జీఎస్టీ మోడల్ రూపొందించాల్సిందిగా కోరారు. పన్ను సంస్కరణల ప్రతిపాదనల కోసం 2003లో వాజ్ పేయి ప్రభుత్వం విజయ్ కేల్కర్ నేతృత్వంలో మరో టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. 2006 ఫిబ్రవరి 28న నాటి కేంద్ర ఆర్థికమంత్రి 2006-07కు సంబంధించిన తన బడ్జెట్ ప్రసంగంలో.. 2010 ఏప్రిల్ 1న జీఎస్టీని ప్రవేశపెడతామని ప్రతిపాదించారు. రాష్ట్రాల వ్యాట్‌ను రూపొందించడానికి ఏర్పాటైన రాష్ట్ర ఆర్థికమంత్రుల సాధికార కమిటీ (ఈసీ)ని.. జీఎస్టీకి సంబంధించి ఒక నిర్మాణం, రోడ్ మ్యాప్ రూపొందించాల్సిందిగా కోరారు. కేంద్ర, రాష్ట్రాల ప్రతినిధులైన అధికారులతో జాయింట్ వర్కింగ్ గ్రూపులు కూడా ఏర్పడ్డాయి. అవి జీఎస్టీలోని వివిధ అంశాలను పరిశీలించి, ప్రధానంగా మినహాయింపులు, అంతర్రాష్ట్ర సరఫరాల మీద పన్ను, సేవల మీద పన్నుల మీద దృష్టిపెట్టాయి. విస్తారమైన చర్చల తర్వాత సాధికార కమిటీ జీఎస్టీపై తన తొలి చర్చల పత్రాన్ని (ఎఫ్‌బీడీపీ) 2009 నవంబర్ నెలలో విడుదల చేసింది. అందులో ప్రతిపాదిత జీఎస్టీ లక్షణాలు పేర్కొన్నారు. ప్రస్తుత జీఎస్టీకి అప్పుడే పునాదులు వేశారు.

జీఎస్టీని ప్రవేశపెట్టాలంటే రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉన్నందున, రాజకీయ ఏకాభిప్రాయం చాలాకాలం పాటు కుదరలేదు. భారతదేశంలో జీఎస్టీని ప్రవేశపెట్టడానికి ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రయత్నాలు బాగా ముమ్మరం అయ్యాయి. 122వ రాజ్యాంగ సవరణ బిల్లును 2014 డిసెంబర్ 19న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాన్ని 2015 మే నెలలో లోక్ సభ ఆమోదించింది. ఆ తర్వాత బిల్లును రాజ్యసభకు పంపగా, 2015 మే 14వ తేదీన రాజ్యసభ, లోక్‌సభల సంయుక్త సెలెక్ట్ కమిటీకి రిఫర్ చేశారు. ఆ కమిటీ 2015 జూలై 22న తన నివేదిక సమర్పించింది. ఆ తర్వాతి నుంచి అడుగులు వేగంగా పడ్డాయి.

ఎట్టకేలకు ఏకాభిప్రాయం సాధించి, సవరించిన రాజ్యాంగ సవరణ బిల్లును 2016 ఆగస్టు ఒకటిన ప్రవేశపెట్టారు. ఆ బిల్లును రాజ్యసభ 2016 ఆగస్టు 3న ఆమోదించింది. మళ్లీ లోక్‌సభ 2016 ఆగస్టు 8న ఆమోదించింది. తగినన్ని రాష్ట్రాల అసెంబ్లీలు దీన్ని ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదముద్ర కూడా పడిన తర్వాత.. 2016 సెప్టెంబర్ 8వ తేదీన రాజ్యాంగ సవరణను నోటిఫై చేశారు. ఈ సవరణ దేశంలో వస్తు సేవల పన్నును ప్రవేశపెట్టడానికి మార్గం సుగమం చేసింది.

## 2016 రాజ్యాంగ 101వ సవరణ చట్టం:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వస్తు సేవల పన్ను (జీఎస్టీ) విధించి, వసూలు చేసేందుకు ఈ రాజ్యాంగ సవరణ అధికారం ఇస్తుంది. వస్తువులు లేదా సేవల సరఫరా లేదా రెండింటి మీదా విధించే పన్నుగా జీఎస్టీని నిర్వచించారు. అయితే మద్యం సరఫరా మీద మాత్రం ఇది ఉండదు. తద్వారా, రాజ్యాంగంలో జీఎస్టీకి ఇచ్చిన నిర్వచనంలోనే దాన్నుంచి మద్యాన్ని దూరంగా ఉంచారు. మరోవైపు ఐదు పెట్రోలియం ఉత్పత్తులు అంటే... పెట్రోలియం క్రూడ్, మోటార్ స్పిరిట్ (పెట్రోలు), హైస్పీడ్ డీజిల్, సహజ వాయువు, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ లను కూడా తాత్కాలికంగా జీఎస్టీ నుంచి బయట పెట్టారు. ఏ తేదీ నుంచి వాటి మీద జీఎస్టీ అమలవుతుందో జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయిస్తుంది. అంతర్రాష్ట్ర వస్తువులు, సేవల సరఫరా కోసం ఒక సమగ్ర జీఎస్టీ (ఐజీఎస్టీ) ఉంటుంది. దాన్ని కేంద్రమే విధించి, వసూలు చేస్తుంది. దీన్ని బట్టి చూస్తే జీఎస్టీ అనేది పూర్తిగా గమ్య ఆధారిత వినియోగ పన్ను అని, దాంతోపాటు అపరిమితంగా ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ప్రవాహం ఉంటుందని తెలుస్తుంది. ఒక రాష్ట్రం నుంచి మరోరాష్ట్రానికి వస్తువులు వెళ్లినా ఇది వర్తిస్తుంది.

## జీఎస్టీ కౌన్సిల్:

రాజ్యాంగ సవరణలో ఉన్న మరో విభిన్నమైన అంశం.. జీఎస్టీ కౌన్సిల్ ఏర్పాటు గురించినది. ఈ కౌన్సిల్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి (కౌన్సిల్ ఛైర్మన్), కేంద్ర రెవెన్యూశాఖ సహాయ మంత్రి, మొత్తం 29 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఆర్థిక మంత్రులు ఉంటారు. ఈ కౌన్సిల్ ప్రధాన సూత్రం.. జీఎస్టీలోని వివిధ అంశాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సరైన రీతిలో పంపిణీ అయ్యేలా చూడటం, దాంతోపాటు వివిధ రాష్ట్రాలు సైతం భారతదేశంలో తమ వస్తువులు, సేవలకు విస్తృత జాతీయ మార్కెట్ ఉండేలా చూసుకోవడం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ కింది అంశాలపై కౌన్సిల్ కొన్ని ప్రతిపాదనలు చేయాల్సి ఉంటుంది. అవి ఏంటంటే:

(1) కేంద్రంతో పాటు వివిధ రాష్ట్రాలు, స్థానిక సంస్థలు విధించే పన్నులు, సెస్సులు, సర్ చార్జిలు అన్నీ జీఎస్టీ పరిధిలోకి వచ్చి కలిసిపోతాయి.

(2) జీఎస్టీ పరిధిలోకి వచ్చే వివిధ రకాల వస్తువులు, సేవలు మరియు దాన్నుంచి మినహాయింపు పొందేవి.

(3) పెట్రోలియం క్రూడ్, మోటార్ స్పిరిట్ (పెట్రోలు), హైస్పీడ్ డీజిల్, సహజ వాయువు, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ తదితరాలపై జీఎస్టీ ఎప్పటి నుంచి వర్తించాలో నిర్ణయించడం.

(4) మోడల్ జీఎస్టీ చట్టాలు, పన్ను విధించే సూత్రాలు, ఐజీఎస్టీ నియామకం, మరియు సరఫరా స్థలాన్ని పరిశీలించే సూత్రాలు.

(5) జీఎస్టీ నుంచి మినహాయింపు పొందేందుకు వివిధ వస్తువులు, సేవల టర్నోవర్ పరిమితి.

(6) జీఎస్టీ బ్యాండ్లతో సహా ఫ్లోర్ రేట్లు కూడా ఉండాలి.

(7) ప్రకృతి విపత్తులు, విధ్వంసాల సమయంలో కొన్ని వస్తువుల సేకరణకు గాను ఏదైనా కొంత కాలం పాటు ప్రత్యేకమైన రేటు విధించే అవకాశం

(8) ఈశాన్య రాష్ట్రాలు, జమ్ము & కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ప్రత్యేక అవకాశాలు (9) జీఎస్టీకి సంబంధించిన ఇంకేమైనా అంశాలు... కౌన్సిల్ నిర్ణయించిన విధంగా.

జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి హాజరైన మొత్తం సభ్యులలో మూడొంతుల మంది.. అంటే 3/4 మెజారిటీకి తగ్గకుండా ఓట్లు వేసి మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని రాజ్యాంగ సవరణ చెబుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ఉండే ఓటు హక్కు విలువ మొత్తం ఆరోజు పడిన ఓట్లలో 1/3 అవుతుంది. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలన్నింటి ఓట్లు కలిపి 2/3 వంతు విలువ కలిగి ఉంటాయి. సమావేశాలలో కోరం ఉండాలంటే మొత్తం సభ్యుల సంఖ్యలో కనీసం సగం మంది దానికి హాజరై ఉండాలి. ఓట్లకు ప్రత్యేకంగా విలువ ఎందుకు పెట్టారంటే, ఇటు కేంద్ర ప్రభుత్వం గానీ, అటు రాష్ట్రాలు గానీ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోడానికి వీలు ఉండదు. కేంద్రానికి కేవలం 33 శాతం విలువ మాత్రమే ఉంటుంది కాబట్టి, కౌన్సిల్ ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే తప్పనిసరిగా రాష్ట్రాల మద్దతు కూడా అవసరం అవుతుంది. అయితే ఇప్పటివరకు కౌన్సిల్ లో తీసుకున్న నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నారు తప్ప ఒక్కసారి కూడా ఓటింగ్ అవసరం రాలేదు.

## జీఎస్టీ కౌన్సిల్ పని చేసే విధానం:

2017 జూలై 1న జీఎస్టీ చట్టం అమలులోకి వచ్చేవరకు జీఎస్టీ కౌన్సిల్ మొత్తం 18 సమావేశాలు నిర్వహించింది. ఒకానొక సమయంలో అసలు పరిష్కారం కావని భావించిన అనేక మొండి సమస్యలపై

కూడా ఏకాభిప్రాయం సాధించడంలో ఇది అసాధారణ కృషి చేసింది. సెంట్రల్ జీఎస్టీ, స్టేట్ జీఎస్టీ, యూనియన్ టెరిటరీ జీఎస్టీ, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ మరియు రాష్ట్రాలకు పరిహారం, జీఎస్టీ సంబంధిత నిబంధనల లాంటి అనేక విషయాలలో ముసాయిదా చట్టాలను కూడా అతి తక్కువ సమావేశాల లోనే అది రూపొందించింది. అత్యంత సంక్లిష్టమైన క్రాస్ ఎంపవర్‌మెంట్ మరియు పన్ను చెల్లింపుదారులను పాలనాపరంగా కేంద్ర, రాష్ట్రాల మధ్య విభజించడం లాంటి సమస్యలను కూడా ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో పరిష్కరించారు. వివిధ వస్తువులపై వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు పన్ను రేట్లున్నా, అన్ని వస్తువులు మరియు సేవలను చాలా సులభమైన పద్ధతిలో వేర్వేరు శ్లాబులలోకి చేర్చారు. కొత్తగా రూపొందిన రాజ్యాంగ సంస్థ జీఎస్టీ కౌన్సిల్.. సహకార సమాఖ్య వ్యవస్థకు సరికొత్త ఉదాహరణగా ఏర్పడింది. ఇందులో కేంద్రం, రాష్ట్రాలు కూడా తమ సమగ్రతను పంచుకోవడానికి ఇష్టపడుతూనే పరస్పరం ఆర్థిక సహకారం అందించుకున్నాయి. కౌన్సిల్ అసలు ఏమాత్రం ఊహించలేని విధంగా ఆర్థిక, పన్ను సంబంధిత నిర్ణయాలను ఏకాభిప్రాయంతోనే తీసుకుంది. కేంద్ర, రాష్ట్రాల మధ్య ఇతర రంగాల్లో కూడా ఇలాంటి సహకారం ఏర్పడేందుకు మార్గం సుగమం చేసింది.

### రాష్ట్రాలకు పరిహారం:

జీఎస్టీ అనేది గమ్య ఆధారిత పన్ను కావడంతో, కొన్ని బలమైన రాష్ట్రాల నుంచి కొన్ని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ప్రధానంగా ఉత్పత్తి రాష్ట్రాల నుంచి ఇవి వచ్చాయి. జీఎస్టీ అమలుతో తాము ఆదాయం కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేశాయి. అందువల్ల 2016 రాజ్యాంగ సవరణ (101వ సవరణ) చట్టంలో, జీఎస్టీ అమలు వల్ల కలిగే ఆదాయ నష్టాన్ని ఐదేళ్ల పాటు భర్తీచేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. జీఎస్టీ కౌన్సిల్ ప్రతిపాదనల మేరకు, వస్తువులు మరియు సేవల చట్టం (రాష్ట్రాలకు పరిహారం), 2017 రూపొందింది. ఇందులో 2015-16 సంవత్సరం నాటి ఆదాయాలను పరిగణన లోకి తీసుకున్నారు. అప్పటి నుంచి సగటున ఏడాదికి 14శాతం వృద్ధి ఉంటుందని అంచనా వేశారు. ఈ చట్టం ప్రకారం ఒక సెస్ విధించి, దాన్ని ఏవైనా రాష్ట్రాలు ఆదాయాన్ని కోల్పోతే వారికి పరిహారంగా ఇవ్వడానికి వాడాలి. ఈ సెస్‌ను విలాస వంతమైన వస్తువులు, సిన్ గూడ్స్‌పైన విధించాలి.

### పన్ను రేట్ల నిర్ణయం:

పన్ను రేట్లను నిర్ణయించడంలో జీఎస్టీ కౌన్సిల్ మూడు రకాల లక్ష్యాలను సమన్వయం చేయడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. మొదటిది, పేద ప్రజలు, సమాజంలో వెనకబడిన వర్గాల ప్రయోజ నాలు కాపాడటం, దాంతోపాటు ఎక్కువ మంది ఉపయోగించే వస్తువులు, నిత్యావస రాలు భరించగలిగే స్థాయిలోనే ఉండాలి. రెండోది, కేంద్ర రాష్ట్రాల ఆదాయాలను కాపాడాలి. మూడోది, ప్రస్తుతమున్న పన్ను పరిధి కంటే ఇప్పుడు విధించే పన్ను బాగా ఎక్కువ కావడం లేదా బాగా తక్కువ కావడం లేకుండా చూసుకోవాలి. సుదీర్ఘచర్చల తర్వాత ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని, కౌన్సిల్ ప్రధానంగా 5 శాతం, 12 శాతం, 18 శాతం, మరియు 28 శాతం. పన్ను రేట్లను నిర్ధారించింది. దానికితోడు, ఒక మినహాయింపు కూడా ఇచ్చింది.

### చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలకు మద్దతు:

జీఎస్టీలో చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల ఆందోళనలను పరిష్కరించడానికి చాలా అంశాలున్నాయి. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 20 లక్షల కంటే తక్కువ టర్నోవర్ కలిగిన వ్యాపార, వాణిజ్య సంస్థలు (ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలకైతే రూ. 10 లక్షల లోపు) జీఎస్టీకి తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాల్సిన అవసరం లేదని చట్టం చెబుతోంది. ఇలాంటి చిన్న సంస్థలను జీఎస్టీ నుంచి మినహాయించారు. దానికితోడు, గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ. 75 లక్షల కంటే టర్నోవర్ దాటని వ్యక్తులు త్రైమాసిక పద్ధతిలో రిటర్నులు దాఖలు చేయొచ్చని తెలిపారు. వస్తువులతో వ్యాపారం చేసేవారు (ఉత్పత్తిదారులు మరియు వ్యాపారులు), ఇంకా రెస్టారెంట్ రంగం వాళ్లు మాత్రమే ఈ తరహా పథకాన్ని ఎంచుకోవచ్చు. కాంపోజిషన్ స్కీములో ఉత్పత్తిదారులు 1 శాతం, పన్ను చెల్లిస్తే, రెస్టారెంటు రంగంలో 2.5 శాతం, వ్యాపారులు 0.5 శాతం చొప్పున పన్ను చెల్లిస్తారు. ఇవన్నీ సీజీఎస్టీ, ఎస్జీఎస్టీల కింద చెల్లిస్తారు. అయితే సేవలు అందించేవారు, అంతర్రాష్ట్ర సరఫరాలు చేసేవారు లేదా ఈ-కామర్స్ ఆపరేటర్ల ద్వారా సరుకులు పంపిణీ చేసేవారు మాత్రం ఈ కాంపోజిషన్ స్కీముకు అర్హులుకారు.

### పన్ను లీకేజీలు, అవినీతిని అడ్డుకోవడం:

భారతీయ జీఎస్టీలో ఇన్వాయిస్‌లను పోల్చిచూసే వ్యవస్థ ఉంది. కొనుగోలు చేసిన వస్తువులు మరియు సేవల మీద ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ అనేది... కొనుగోలుదారుడు అందుకున్న వస్తువుల మీద పడే పన్ను, సరఫరా దారుడు సరఫరా చేసిన వస్తువుల మీద పన్ను సరిపోతేనే అమలవుతుంది. అంటే..అవతలివాళ్లు పంపిన సరుకు, ఇవతలివాళ్లు అందుకున్న సరుకు సరిపోయేలా ఉండాలన్నమాట. ఆదాయపన్ను వ్యవస్థకు వస్తువులు మరియు సేవల పన్ను నెట్‌వర్క్ అనేది వెన్నెముకలా ఉంటుంది. ఇది నెలకు దాదాపు 300 కోట్ల ఇన్వాయిస్‌లను పోల్చి చూస్తుంది. ఇదంతా ఒక స్వయం నియంత్రిత వ్యవస్థ. ఇందులో కేవలం పన్నుల మోసాలు, పన్నుల ఎగవేతను

పరిశీలించడమే కాకుండా.. మరింతగా వ్యాపార వాణిజ్యాలను ఆర్థిక వ్యవస్థ పరిధిలోకి తీసుకొస్తుంది. కొత్త జీఎస్టీ వ్యవస్థలో, పన్ను చెల్లింపుదారులు రిజిస్టర్ చేసుకోవడం, రిటర్నులు దాఖలు చేయడం, పన్నులు చెల్లించడం అన్నీ ఇంటర్‌నెట్‌లో ఒకే పోర్టల్‌లో చేయొచ్చు. అరుదైన సందర్భాలో పన్నుల అధికారులతో కూడా దీనిద్వారా సంప్రదించవచ్చు. అయితే వాళ్లు కేవలం రాష్ట్ర లేదా కేంద్ర అధికారులలో ఒక్కరితోనే మాట్లాడాలి. ఎందుకంటే, కేంద్రప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు ఒకరి చట్టాలలో మరొకరిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. అవినీతి కూడా చాలావరకు అంతం అవుతుంది. ఎందుకంటే, పన్నులు ఎగవేయడం దాదాపుగా అసాధ్యం అయిపోతుంది. దాంతోపాటు అధికారులతో వ్యవహారం చాలావరకు తగ్గిపోతుంది.

**ముగింపు:**

2017 జులై 1 నుంచి భారతదేశంలో జీఎస్టీని అమలుచేయడం ఒక విప్లవాత్మకమైన సంస్కరణ. ఇది మన దేశంలో వ్యాపారం చేసే తీరునే మార్చేస్తుంది. ఇందులోని వాటాదారులంతా ఈ సంస్కరణను ఆహ్వానించారు. ఈ కొత్త జీఎస్టీ వ్యవస్థ మరింతగా వ్యాపార వాణిజ్యాలను ఆర్థిక వ్యవస్థ పరిధిలోకి తీసుకొస్తుంది. అయితే ఇంత పెద్దస్థాయిలో మార్పు చేయడం వల్ల కొంత ఇబ్బంది తప్పకపోవచ్చు. కేంద్రం, రాష్ట్రాలలో ఉండే పన్ను అధికారులు ఈ మార్పు సజావుగా సాగేందుకు చాలా కష్టపడి పనిచేస్తున్నారు. కొద్దిపాటి బాధ వల్ల కలిగే అపార ప్రయోజనాలు భారతీయ ఆర్థిక వ్యవస్థకు సుదీర్ఘ కాలం పాటు ఉండిపోతాయి. ■

**యోజన అభిమానులకు సూచన:**

యోజన పత్రిక యాజమాన్యం వీలైనంతవరకు సంచికను సకాలంలో పాఠకులకు అందచేయాలని కృషిచేస్తుంది. అయితే, అనేక కారణాలవల్ల, చందా కట్టిన వెంటనే పాఠకులకు పత్రికను పంపటం వీలుకాదు. చందావివరాలు మాకు చేరాలి, ఆసమయానికి సంచిక అందుబాటులో ఉండాలి. ఈ కారణాలవల్ల ఆన్‌లైన్ చందాదారులకు ఒక్కొక్కసారి చందా కట్టిన 15, 20 రోజుల తరువాతనే సంచికను పంపటం వీలవుతుంది. యోజన తెలుగు పత్రికకు 20వ తేదీ తరువాత అందిన చందాలకు, ఆ తరువాత నెలనుండే సంచికను పంపడం వీలవుతుంది. పత్రికను ఎప్పుడూ, సాధారణ పోస్టు ద్వారానే పంపుతాము. దీనికి రికార్డేమీ ఉండదు. ఒకవేళ ఎవరికైనా పత్రిక అందకపోతే, బదులుగా మరో సంచికను పంపడం లేదా చందాను సర్దుబాటు చేయడం వీలుకాదు. చందాదారులే తమ చిరునామా సరిచూసుకోవడం, స్థానిక పోస్టుమ్యాన్‌తో మాట్లాడటం చేయాలి. గమనించగలరు.

–సీనియర్ సంపాదకుడు.


యోజన

సెప్టెంబర్, 2017 సంచిక

అందరికీ ఇళ్ళు

# జీఎస్‌టీ - దేశ చరిత్రలో ఒక మైలు రాయి!

- టీఎన్ అశోక్





జీఎస్టీ అన్ని లావాదేవీలపై అంటే అమ్మకం, ట్రాన్స్‌ఫర్, కొనుగోలు, మార్పిడి, లీజ్, సరుకులు, సేవల దిగుమతులపై విధించబడుతుంది. భారతదేశం ద్వంద జీఎస్టీ విధానాన్ని అమలు చేస్తోంది. పన్ను విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ నియంత్రిస్తాయి. ఒక రాష్ట్రం పరిధిలోనే జరిగిన లావాదేవీలపై కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ జీఎస్టీని, ఆ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ జీఎస్టీని విధిస్తాయి. అంతర్ రాష్ట్రాల మధ్య లావాదేవీలు, సరుకులు, సేవల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ కింద పన్ను విధిస్తుంది.

వాణిజ్య, వ్యాపారాలు తేలికగా నిర్వహించు కోవడానికీ, పెట్టుబడులను ఆకర్షించడానికి ఒక పన్ను విధానం అవసరం.

జూలై 30, 2017 అర్ధరాత్రి చారిత్రక సంఘటనను మనమంతా ప్రత్యక్షంగా చూశాం. అయితే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 1947 ఆగస్టు 15 అర్ధరాత్రిని, జూన్ 30, జూలై 1, 2017 అర్ధరాత్రిని పోల్చడం సమంజసం కాకపోయినా, ప్రముఖుల సమక్షంలో పార్లమెంట్ సెంట్రల్ హాల్ చరిత్రను వాస్తవికంగా సింహావలోకనం చేసుకుంది. అయితే, ఈసారి ఇది ఆర్థిక స్వాతంత్ర్యానికి సంబంధించింది అయితే అలనాటిది రాజకీయ స్వేచ్ఛకి సంబంధించినది.

ఒకే దేశం, ఒకే పన్ను నినాదంతో భారత ప్రభుత్వం ఒక ఏకీకృత మార్కెట్‌ను సృష్టించి, తద్వారా దేశంలో అన్ని ప్రాంతాలకు సరుకులు, సేవలను స్వేచ్ఛగా రవాణా చేయగలగడాన్ని సుసాధ్యం చేయడంతో తయారీదారులు, ఉత్పత్తిదారులు, మదుపరు లకు ఎన్నడూ లేని సౌలభ్యత కలగడమేగాక చేసిన కృషి సాకారమైంది.

నిజానికి జీఎస్టీ అన్నది అంతర్జాతీయ ప్రమాణాలు, పద్ధతుల ప్రకారం మరీ ముఖ్యంగా మనకు ప్రధాన వాణిజ్య భాగస్వాములైన యూరోప్, అమెరికా విధానాలతో పోలిస్తే భారతీయ పన్ను విధానానికి ఎంతో తేడా ఉంది. ఇక నాలుగు పొరల పన్ను విధానంతో సమస్యలున్నాయి. కొన్ని ఉత్పత్తులు ఖరీదుగా, మరికొన్ని చౌకగా మారిపోతున్నాయి.




ఎక్కువ మంది వినియోగించే వస్తువులు చౌక అయ్యాయి. విలాసవంతమైన వస్తువులు మరింత ఖరీదుగా మారాయి. ధరలు పైకి ఎగబకాయి. ఈ కొత్త పన్ను విధానాన్ని అర్థం చేసుకోవడానికి ప్రజలకు మరింత సమయం పడుతుంది. అనుదినం ఉపయోగించే వస్తువులపై తక్కువ పన్ను, అరుదుగా అందుకొనే సేవలపై అధిక పన్ను

మాజీ సంపాదకులు (ఆర్థిక వ్యవహారాలు) పి.టి.ఐ.సంస్థ, న్యూఢిల్లీ.
E-mail: feedback@ashoktnex@gmail.com

మధ్య సమతుల్యత రావడానికి సమయం పడుతుంది.

అయితే ఈ జీఎస్టీ అమలులోకి రావడాన్ని ఏ ఒక్క రాజకీయ పార్టీ గొప్పగా కూడా చెప్పలేం. అన్ని పార్టీలు జీఎస్టీ అమలుపై భిన్నాభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేసి ఉన్నాయి. నేడు జీఎస్టీ అమలులోకి రావడంలో గతంలో ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడైన నాటి ప్రధాని పీవీ నరసింహారావు, తరువాత డాక్టర్ మన్మోహన్ సింగ్‌ల కృషిని కూడా మనం మరువరాదు. అయితే అప్పటి ప్రభుత్వాలు, నేటి ప్రభుత్వం కొన్ని అంశాల్లో భేదాభిప్రాయాన్ని కనపరి చాయని చెప్పాలి.

ఒకసారి చరిత్రను పరిశీలించి, జీఎస్టీ ఏ విధంగా సాకారమైందో అర్థం చేసుకొనే ప్రయత్నం చేద్దాం.

ప్రస్తుత ప్రభుత్వం జీఎస్టీని చట్టరూపం చేయడానికి లోక్‌సభలో నాలుగు చట్టాలను చేయడం వాటిని రాజ్యసభ తిప్పిపంపడం జరిగింది (రాజ్యసభ ఆర్థిక బిల్లులపై ఆమోదముద్ర వేయలేదు).

పరోక్ష పన్నుల్లో ఏకస్వామ్యాన్ని సాధించడానికి ఉద్దేశించిన కొత్త పన్ను చట్టంతో దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి పోతుందనే భయాందోళనలు ముప్పరిగొన్న నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి ఒక స్పష్టత ఇవ్వడం జరిగింది. జీఎస్టీ అమలులోకి రావడానికి గత ప్రభుత్వాల పాత్ర కూడా గణనీయంగా ఉందని, ఇది ఏ ఒక్కరి విజయం కానే కాదని ఆర్థికమంత్రి స్పష్టం చేశారు. జీఎస్టీకి ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అనేకానేక సవరణలను రాజ్యసభలో కొట్టివేసిన తరువాత తిరిగి లోక్‌సభ పరిశీలనకు వచ్చింది. లోక్‌సభ ఈ బిల్లులను మార్చి 29న ఆమోదించింది. మే నెల మధ్యలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ నిబంధనలు, పన్ను రేట్లపై అంతిమంగా ఆమోదం తెలిపింది.

జీఎస్టీని అమలు చేయడానికి పార్లమెంటు 1) సెంట్రల్ జీఎస్టీ బిల్లు, 2017, 2) ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ బిల్లు, 2017, 3) జీఎస్టీ (రాష్ట్రాలకు నష్టపరిహారం) బిల్లు, 4) కేంద్ర పాలిత ప్రాంతాల జీఎస్టీ బిల్లు, 2017ను ఆమోదించింది.


వస్తు సేవల పన్ను, జీఎస్టీ, ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నుల స్థానంలో అమలులోకి వచ్చింది. జీఎస్టీని రాజ్యాంగ (121వ సవరణ) చట్టం 2016 ద్వారా, దీనితో పాటు 122 సవరణ బిల్లును ఆమోదించడం ద్వారా అమలులోకి వచ్చింది. జీఎస్టీని జీఎస్టీ మండలి నియంత్రిస్తుంది. దీనికి కేంద్ర ఆర్థిక మంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. జీఎస్టీ కింద సరుకులు, సేవలపై 0.25, 5, 12, 18, 28 శాతాల్లో పన్ను విధిస్తారు. 0.25 శాతం పన్ను ముడి రాళ్లు, విలువైన రాళ్లపైనా 3 శాతం పన్ను బంగారంపైనా ప్రత్యేక పన్నుగా విధించారు.

మనం ఒకసారి చరిత్రలోకి తొంగి చూస్తే, 1986లో అప్పటి ప్రధానమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ మోడీఫైడ్ వాల్యూ యాడెడ్ ట్యాక్స్ (ఎమ్ఓడీవీఏటీ)ను ప్రవేశపెట్టారు. సరుకులు, సేవల పన్ను అనేక పరోక్ష పన్నులను అనగా సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, సర్వీస్ ట్యాక్స్, అదనపు కస్టమ్స్ డ్యూటీ, సర్ చార్జీలు, రాష్ట్ర స్థాయి వాల్యూ యాడెడ్ పన్ను, ఆక్ట్రాయ్ వంటి పన్నులను తనలో కలిపేసుకుంది. ఇవే కాకుండా రాష్ట్రాల మధ్య జరిగే సరుకు రవాణాపై విధించే పన్నులన్నీ జీఎస్టీ రాజ్యం రావడంతో కనుమరుగయ్యాయి.

సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, కమర్షియల్ ట్యాక్స్, వాల్యూ యాడెడ్ ట్యాక్స్, ఫుడ్ ట్యాక్స్, సెంట్రల్ సేల్స్ ట్యాక్స్, ఆక్ట్రాయ్, వినోద పన్ను, ఎంట్రీ ట్యాక్స్, పర్చేజ్ ట్యాక్స్, లగ్జరీ ట్యాక్స్, ప్రకటనల పన్ను వంటివన్నీ జీఎస్టీలో గంపగుత్తగా ఇమిడి పోయాయి.

జీఎస్టీ అన్ని లావాదేవీలపై అంటే అమ్మకం, ట్రాన్స్‌ఫర్, కొనుగోలు, మార్పిడి, లీజ్, సరుకులు, సేవల దిగుమతులపై విధించబడుతుంది. భారతదేశం ద్వంద జీఎస్టీ విధానాన్ని అమలు చేస్తోంది. అనగా పన్ను విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ నియంత్రిస్తాయి. ఒక రాష్ట్రం పరిధిలోనే జరిగిన లావాదేవీలపై కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ జీఎస్టీని, ఆ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ జీఎస్టీని విధిస్తాయి. అంతర్ రాష్ట్రాల మధ్య లావాదేవీలు, సరుకులు, సేవల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ కింద పన్ను విధిస్తుంది.

జీఎస్టీ అన్నది వినియోగపరమైన పన్ను విధానం. అందువలన, సరుకులు, సేవలు ఎక్కడైతే వినియోగిస్తారో ఆ రాష్ట్రాలోనే తప్ప అవి తయారు అయ్యే రాష్ట్రాల్లో విధించరు. ఐజీఎస్టీతో రాష్ట్ర ప్రభుత్వాలు తమకు రావాల్సిన పన్నులను నేరుగా కేంద్ర ప్రభుత్వం నుంచి రాబట్టుకొనే పద్ధతికి చెక్ పెట్టడం జరిగింది. గత పన్ను వ్యవస్థలో ఒక రాష్ట్రం తనకు రావాల్సిన పన్ను ఆదాయానికై ఒకే ప్రభుత్వంతో సంప్రతింపులు జరపాల్సి వచ్చేది.




పెట్రోల్, పెట్రోలియం ఉత్పత్తులపై జీఎస్టీ విధించే పక్షంలో రాష్ట్రాల ఆదాయానికి గండి పడకుండా కొన్ని రక్షణ చర్యలను ప్రతిపాదించడం జరిగింది. అయితే జీఎస్టీ అమలు రోజు నుంచి అయిదేళ్లపాటు రాష్ట్ర ప్రభుత్వాలకు ఏదేనీ ఆదాయ నష్టం

సంభవిస్తే దాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం తగు రీతిలో హామీ ఇవ్వడం జరిగింది. జీఎస్టీ అమలులోకి రావడంతో భారత్‌లో కనిపిస్తున్న ప్రధానమైన మార్పు ఇంధన ధరలు ఏ రోజుకా రోజు నిర్ణయించడంగా చెప్పవచ్చు.

ప్రతిపాదిత జీఎస్టీని అధ్యయనం చేసి నివేదిక ఇవ్వడానికి 21 మంది సభ్యులతో కూడుకున్న సెలెక్ట్ కమిటీని ఏర్పాటు చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల జీఎస్టీ చట్టాలను అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, ఒక్క జమ్ము, కాశ్మీర్ మినహా ఆమోదించడంతో జూలై, 1వ తేదీ నుంచి ఒకే పన్ను విధానం సజావుగా అమలులోకి రావడానికి మార్గం సుగమమం అయింది. ఇక సెక్యూరిటీస్ విక్రయం, కొనుగోళ్లపై జీఎస్టీ లేదు. దాన్ని సెక్యూరిటీస్ ట్రాన్స్‌క్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ) నియంత్రిస్తుంది.

ఒకే వేదికపైకి జీఎస్టీలో భాగస్వామ్యులైన పన్ను చెల్లింపుదారులు, ప్రభుత్వం, ఇతర భాగస్వామ్యులను తీసుకొని రావడానికి లాభాపేక్ష లేని గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ నెట్ వర్క్ (జీఎస్టీఎన్)ను సమాంతరంగా ఏర్పాటు చేశారు. ఈ వెబ్ పోర్టల్ ద్వారా జరిగే ప్రతి లావాదేవీ కేంద్ర ప్రభుత్వానికి అందుబాటులో ఉంటుంది. పన్ను చెల్లింపుదారులు కూడా ఈ పోర్టల్ ద్వారా తమ పన్ను చెల్లింపులను జరుపుకోవడంతో పాటు, స్వీయ వివరాల రికార్డులను నమోదు చేసుకోవడం వీలవుతుంది. ఈ పోర్టల్ ఐటీ నెట్ వర్క్‌ను ప్రైవేటు సంస్థలు అభివృద్ధి చేసి, కేంద్ర ప్రభుత్వంతో అనుసంధానం చేస్తూ, ఇందులో తమ భాగస్వామ్యం మేరకు ఆయా సంస్థలు తమ పాత్ర పోషిస్తాయి. జీఎస్టీఎన్ రూ.10 కోట్ల రూపాయలు కేటాయించగా అందులో కేంద్ర ప్రభుత్వం వాటా 24.5 శాతం, రాష్ట్ర ప్రభుత్వం వాటా 24.5 శాతం కాగా, మిగిలిన వాటా ప్రైవేటు బ్యాంకింగ్ సంస్థలకు చెందుతుంది.

జీఎస్టీ పూర్తి స్థాయిలో 01, సెప్టెంబర్, 2017 నాటికి అమలులోకి రానుండగా, మరో పన్నెండు రోజులు గ్రేస్ పీరియడ్ పొడిగించడంతో 12,సెప్టెంబర్, 2017 నాటికి గతంలో ఉన్న అన్ని పన్నులు ఉనికిలో లేకుండా పోనున్నాయి. అందుకనే కేంద్ర ప్రభుత్వం 01, జూలై, 2017లోగా అన్ని పరోక్ష పన్నులను ఉపసంహరించుకొని ఒకే ఏకీకృత పన్ను విధానం అమలులోకి తీసుకొని రావాలని భావించింది. పన్నులేని పరిస్థితిని దేశం భరించలేదు.

అందుకనే కేంద్ర ప్రభుత్వం అర్ధరాత్రి వరకు మేల్కొని, వాగ్దానం చేసిన విధంగా జీఎస్టీ ఆరంభోత్సవాన్ని అత్యంత ఆర్భాటంగా పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో నిర్వహించారు. యావత్ ప్రపంచం ఈ చారిత్రిక ఘట్టాన్ని వీక్షించింది. అయితే పన్ను రేట్లపై, త్వరితగతిన అమలు చేసిన తీరుపై, కొన్ని వర్గాల్లో అభ్యంతరాలున్నాయి. అంతే కాకుండా పారిశ్రామిక రంగం కూడా ఈ కొత్త పన్ను విధానానికి తగిన విధంగా పునర్మించుకోవడానికి సిద్ధంగా లేదని భావిస్తూ వచ్చింది. ఏ కొత్త చట్టమైనా అమల్లోకి వచ్చినప్పుడు ఒకింత అనుమానం, కూసింత గందరగోళం ఉన్నట్లే, జీఎస్టీని కూడా యావత్ దేశం, దేశ పౌరులు ఆశ్చర్యానికి గురయ్యారు, వారి చెల్లింపుల్లో పెరుగుదలను గుర్తించారు. అయితే దేశ పౌరులు ఇంకా అర్థం చేసుకోని అంశం ఏంటంటే యావత్ దేశం ఒక లక్షిత పన్ను విధానానికి సమూలంగా మారిపోయింది. అదే వినియోగ పన్ను విధానం. ఎక్కడైతే వినియోగం జరుగుతుందో అక్కడే పన్ను వేయడం ఉంటుంది. ఉదాహరణకి ఒక సరుకు తమిళనాడులో లేదా మహారాష్ట్రలో లేదా ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అవుతుంది. అయితే అవి ఢిల్లీ, చండీగఢ్, జైపూర్, లక్నోల్లో వినియోగంలోకి వస్తే అక్కడే పన్ను వేయడం జరుగుతుంది.

08, నవంబర్, 2016లో పెద్ద నోట్ల రద్దు తరువాతి వారంలో యావత్ జాతి అర్థంకాని స్థితిలోకి పడిపోతే, తరువాత ఈ ఏడాది జూలై మొదటి తేదీ నుంచి అమల్లోకి వచ్చిన సరుకులు, సేవల పన్నుతో (జీఎస్టీ) పెరిగిన బిల్లులు ప్రజలను మరింత ఆశ్చర్యానికి, దిగ్భ్రాంతికి గురి చేసింది. అయితే ప్రభుత్వ ఉద్దేశ్యాలు మాత్రం సుస్పష్టంగా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో భారత్ తన పోటీ సామర్థ్యాన్ని మరింతగా పెంపొందించుకోవడానికి, ప్రపంచస్థాయి ప్రమాణాలకు చేరువ కావడానికి, దేశంలోని వివిధ ప్రాంతాల మార్కెట్లను ఏకీకృతం చేయడానికి ఒకే దేశం, ఒకే పన్ను విధానాన్ని తీసుకొని రావడం జరిగింది.

దేశంలోని ప్రతి వ్యాపారి ప్రతి నెలా లేదా త్రైమాసికానికి తన పన్ను వసూళ్ల నివేదికను సమర్పించడానికి తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకొని జీఎస్టిన్ (రిజిస్ట్రేషన్ నెంబర్) తీసుకోవాల్సి ఉండడంతో జీఎస్టీ నిజంగా నల్లధనంపై రెండవ సర్జికల్ స్ట్రైక్‌గా భావించాలి. ప్రతి వ్యాపారి తన లావాదేవీల వివరాలను సమర్పించడం తప్పనిసరిగా మారింది.

**ఇక ప్రభుత్వం ఏమాశిస్తోందంటే..**

1) దేశంలోని 15 నుంచి 20 వరకు ఉన్న అన్ని పన్నులను తనలో కలుపుకొని, దేశ వ్యాప్తంగా ఉన్న మార్కెట్లను ఏకీకృతం చేసి, దేశంలోని అన్ని ప్రాంతాల్లో సరుకుల ధరలు ఒకే విధంగా చూడడం జీఎస్టీ లక్ష్యంగా ఉంది. అయితే కొన్ని సరుకులు ఖరీదుగానూ, మరికొన్ని చౌకగా ఉండడం జీఎస్టీ ప్రత్యేకం.

2) నిజానికి జీఎస్టీ అత్యంత సరళమైన పన్ను విధానమై అయినా వివిధ

సరుకులు, సేవలపై అయిదు పొరల పన్ను శ్లాబులు సంక్లిష్టంగా మార్చాయి. విలాసవంతమైన సరుకులు, సేవలు ఖరీదుగానూ, బహుళ జనావళి వినియోగించే సేవలు, సరుకులు చౌకగా మారాయి. నిజానికి ఇదేం కొత్త కాదు. అనేక దేశాలు వాటి సరుకులు అంతర్జాతీయ విపణిలో పోటీ పడడానికి వీలుగా జీఎస్టీని అమలు చేస్తున్నాయి. అయితే ఖరీదైన సరుకులు, సేవలపై అత్యధికంగా 28 శాతం పన్ను అన్నది ప్రపంచంలోనే అత్యధికం అన్నది మాత్రం వాస్తవంగా చెప్పాలి. యూకే, అమెరికాల్లో కూడా జీఎస్టీ అత్యధికంగా అంటే 17 శాతం మించలేదు.

3) జీఎస్టీ భావన అన్నది పూర్తిగా భిన్నమైంది. వస్తు తయారీ వద్ద పన్ను వేయడం కాదు. ఇది లక్షిత ప్రదేశంలో విధించే పన్ను. లేదా వినియోగ పన్నుగా చెప్పవచ్చును. ఒక ఉత్పత్తి తమిళనాడులో తయారయి, అది దేశమంతా తిరిగి ఢిల్లీ చేరితే అక్కడ దాన్ని వినియోగదారుడు కొన్నప్పుడు అప్పుడే దానిపై పన్ను వేయడం జరుగుతుంది. ఈ పన్ను విధానంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం తమ వాటా నిర్దేశించుకున్నదాని ప్రకారం పొందుతాయి. ఒక రెస్టారెంట్‌లో 18 శాతం పన్ను విధిస్తే అందులో సీజీఎస్టీ కింద కేంద్రానికి 9 శాతం, ఎస్‌జీఎస్టీ కింద మిగిలిన 9 శాతం రాష్ట్ర ప్రభుత్వానికి వెళతాయి. ఈ వివరాలు వినియోగదారుడికి ఇచ్చే బిల్లులో స్పష్టంగా కనిపిస్తాయి.

విందు భోజనాలు, మధుపాన సేవనం ఖరీదుగా మారతాయి. విమాన మార్గంలో ప్రయాణం, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్లు తదితరాల ఖరీదు పెరుగుతుంది. అయితే విస్తారంగా వినియోగంలో ఉండే దాదాపు 1200 రకాల వస్తువులు, సేవలపై 18 శాతం పన్ను విధించడం జరిగింది. ఇందులో 81 శాతం సరుకులు వస్తాయని పేర్కొనడం జరిగింది.

**ఇక జీఎస్టీలో చౌకగా మారే వస్తువులు, సేవలు: తినుబండారాలు:**

1. పాలు, 2. పెరుగు, 3. మజ్జిగ, 4. బ్రాండ్ కాని సహజమైన తేనె. 5. పాల పదార్థాలు, 6. వెన్న, 7. మసాలా దినుసులు, 8. టీ, 9. గోధుమలు, 10. బియ్యం, 11. పిండి, 12. సుగంధ ద్రవ్యాలు, 13. వేరుశెనగ నూనె, 14. పామాయిల్, 15. సన్‌ఫ్లవర్ ఆయిల్, 16. కొబ్బరి నూనె, 17. ఆముదం, 18. చక్కెర, 19. బెల్లం, 20. చెక్కరతో చేసే తినుబండారాలు, 21. పాస్తా, 22. స్పెగెట్టి, 23. మకరోని, 24. నూడుల్స్, 25. పండ్లు, కాయగూరలు, 26. పచ్చళ్లు. 27. మురబ్బా, 28. చట్నీలు. 29. తీపి పదార్థాలు.

**రోజువారీ వినియోగించే ఐటమ్స్:**

1. స్నానం సబ్బు, 2. తలనూనె, 3. డిటర్జెంట్ పౌడర్, 4. సోప్, 5. టిష్యూపేపర్లు, 6. నాప్‌కిన్స్, 7. అగ్గిపుల్లలు, 8. కేండిల్స్, 9. బొగ్గు, 10. కిరోసిన్, 11. గృహ వినియోగ ఎల్పీజీ, 12. స్పూన్స్, 13. ఫోర్క్‌లు, 14. గరిటెలు, 15. స్కిమ్మర్స్, 16. కేక్ సర్వర్లు, 17. చేపలు కోసే కత్తులు, 18. పట్టకార్లు, 19. అగరబత్తులు, 20. టూత్‌పేస్టులు.

**స్టేషనరీ:**

1. నోట్‌బుక్స్, 2. పెన్నులు, 3. అన్ని రకాల పేపర్లు, 4. గ్రాఫ్ పేపర్, 5. స్కూల్ బ్యాగ్, 6. ఎక్సర్‌సైజ్ బుక్స్, 7. పిక్చర్, డ్రాయింగ్, కలరింగ్ పుస్తకాలు, 8. పార్చ్‌మెంట్ పేపర్, 9. కార్బన్ పేపర్, 10. ప్రింటర్స్.

**హెల్త్‌కేర్:**

1. ఇన్సులిన్, 2. వైద్య ప్రయోజనం కోసం ఎక్స్‌రే ఫిలిమ్స్, 3. డయాగ్నొస్టిక్ కిట్స్, 4. కరెక్టీవ్ స్పెక్టికల్స్ కోసం గ్లాసెస్, 5. డయాబెటిస్, కేన్సర్ కోసం ఔషధాలు.

**దుస్తులు:**

1. సిల్క్, 2. వుల్లెన్ ఫ్రాబ్రిక్స్, 3. ఖాదీ యార్న్, 4. గాంధీ టోపీ, 5. రూ. 500 పాదరక్షలు, 6. రూ. 1,000 వరకు దుస్తులు.

అయితే జీఎస్టీలో తక్కువ పన్ను రేటు ద్రవ్యోల్బణం తగ్గడానికి కారణమవుతుందని, స్వల్పకాలిక వ్యవధిలో ఆర్థికాభివృద్ధి గణనీయంగా పుంజుకోదని, అయితే అది దేశంలోని పారిశ్రామిక సంస్థలకు, ప్రభుత్వానికి లబ్ధి చేకూరుస్తుందని కొంతమంది నిపుణులు చెబుతున్నారు. అయితే అత్యధిక ఆర్థికవేత్తలు మాత్రం చాలా మటుకు వస్తువులు, సేవల పన్ను రేటు దిగువన ఉండడంతో ద్రవ్యోల్బణం దిగి వస్తుందని జోస్యం చెప్పారు. జీస్టిన్ ద్వారా అనేక చిన్న కంపెనీలు పన్ను పరిధిలోకి రానుండడంతో యావత్ దేశం జీఎస్టీకి మారపోయిన తరుణంలో భారత ప్రభుత్వంపై భారీస్థాయిలో భారం పడింది.

ఇక ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టే లక్ష్యం పెట్టుకున్నా, ఇదేమీ ఆర్బీఐ తన తదుపరి విధాన సమీక్షలో వడ్డీ రేట్లను తగ్గించడానికి దారి తీయదని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. ఆర్బీఐ వర్షాకాలంలో పరిస్థితిని మదింపు వేసి, అదే విధంగా కొత్త పన్ను విధానం ఏ విధంగా అమలవుతుందో పరిశీలించి నిర్ణయం తీసుకుంటుందని ఇండియా రేటింగ్స్ చీఫ్ ఎకనమిస్ట్ సునిల్ సిన్హా వ్యాఖ్యానించినట్లుగా మీడియాలో వార్తలొచ్చాయి. ఆర్థికవేత్తలు, పారిశ్రామిక పరిశీలకులు చెబుతున్నదాని ప్రకారం స్వల్పకాలికంగా జీఎస్టీ అయిదు ప్రధాన ప్రభావాలను ప్రసరింప చేస్తుంది.

**కార్పొరేట్ వ్యవహారాల్లో మార్పులు వస్తాయి:**

ఏ విధంగా? కొత్త పన్ను విధానం అనేక కంపెనీల వ్యవహార తీరుతెన్నులను

మార్చుకోవాల్సిన పరిస్థితికి నెడుతుంది. కంపెనీలు ఇప్పుడు విక్రేతలను, సరఫరాదారులను ఇన్‌వాయిస్ సమర్పించాలని ఒత్తిడి చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే జీఎస్టీ కారణంగా పన్ను ఎగవేత అన్నది అసాధ్యం కానుంది. పెద్ద కంపెనీలు దీని ద్వారా లబ్ధి పొందుతాయి. వస్తు తయారీకి కొనుగోలు చేసే ముడిసరుకులపై పన్ను లేకపోవడం వాటికి లాభంగా మారింది. అయితే చిన్న కంపెనీలు ఈ విషయంలో ఎక్కువ వ్యయం చేయాల్సి ఉంటుంది. "ఎక్సైజ్ మినహాయింపు జోన్‌లో ఉన్న తయారీ పరిశ్రమలకు, మిగిలిన పరిశ్రమలపై ప్రభావం వేర్వేరుగా ఉండనుంది. జీఎస్టీ అమలు కారణంగా సరఫరా ప్రక్రియలో వ్యయ భారం తగ్గడంతో పాటు, అసంఘటిత రంగం నుంచి ఆయా కంపెనీలు సంఘటిత రంగానికి మారనున్నాయి." అని ఒక విదేశీ బ్రోకరేజీ సంస్థ నిపుణుడు వ్యాఖ్యానించినట్లు మీడియాలో వార్తలొచ్చాయి.

తక్కువ పన్ను ప్రయోజం ప్రజలకు ఏ విధంగా చేరవేయాలి? కేంద్ర ఆర్థికమంత్రి నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ తక్కువ పన్ను ప్రయోజనాన్ని కంపెనీలు వినియోగదారులకు చేరవేస్తున్నాయా లేదా అన్న దానిపై అతి సన్నిహితంగా పరిశీలిస్తోంది. అయితే లాభాలకు వ్యతిరేకమైన ఈ విధానంపై నిపుణులు దీనిపై రెండుగా విడిపోయి ఉన్నారు.

"జీఎస్టీ ప్రత్యక్ష పన్ను ప్రయోజనాన్ని కార్పొరేట్ కంపెనీలు వినియోగదారులకు అందిస్తాయని (తక్కువ పన్ను రేటు వంటివి) భావిస్తున్నాం. ఇన్‌పుట్ క్రెడిట్స్ నిరంతర సరఫరా, వ్యాపార ప్రక్రియ సజావుగా జరగడం, రవాణా ఖర్చులు తగ్గడం వంటి పరోక్ష పన్నుల (పూర్తిగా కాకపోయినా) ప్రయోజనాలే లక్ష్యంగా కార్పొరేట్ కంపెనీలు వ్యవహరిస్తాయి" అని ఆర్థిక సేవల సంస్థ నోమురా పేర్కొన్నట్లుగా వార్తలొచ్చాయి.

లాభాలకు వ్యతిరేకంగా పనిచేసే చర్యలపై జీఎస్టీ చట్టం దృష్టి పెట్టినా, పన్ను రేటు, ఇన్‌పుట్ క్రెడిట్స్ తగ్గింపులో ప్రయోజనం ధరల తగ్గింపులో ప్రతిఫలించాల్సి ఉండగా, అలాంటి చర్యలను అమలు చేయడం సంక్లిష్టంగా మారనుండడంతో తొందరపడితే ధరల నియంత్రణ చర్యలాగా ప్రతికూల ప్రభావం కనిపిస్తుందని నోమురా అభిప్రాయపడింది.

జీఎస్టీ విధానంలో బయటకి వెళుతున్న పన్నుల నుంచి పొదుపు చేయడం ద్వారా కంపెనీలు లబ్ది పొందుతూ వాటి లాభదాయతను కొంతమేరకు పెంచుకొని, మిగిలిన దాన్ని వాటి సామర్థ్య పెంపుపై మదుపు చేయవచ్చని నోమురా భావించింది. అయితే కేంద్ర ప్రభుత్వ ఈ బిగ్ బ్యాంగ్ సంస్కరణ ఫలితాలు పూర్తిగా ఒక ఆర్థిక సంవత్సరం పూర్తి అయిన తరువాతే అంచనా వేయడం సాధ్యమవుతుందని అత్యధిక పన్ను నిపుణులు అభిప్రాయపడ్డారు. అయితే దీని తక్షణ ప్రభావం వెంటనే వినియోదారుల జేబుపై పెను భారం పడడమో లేదంటే, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌తో వ్యాపారులకు ఊరట లభించే అవకాశముంది.

ప్రభుత్వ ఖజానాపై జీఎస్టీ ప్రభావాన్ని అంచనా వేయడానికి వేచి చూసే ధోరణి అవలంభించడమే ఉత్తమంగా భావిస్తున్నారు. బ్యాంకింగ్, టెలీకాం వంటి సేవలు మరింత ఖరీదు కానున్నాయి. ఫ్లాట్ల కొనుగోలు, రెడీమేడ్ గార్మెంట్స్, నెలవారీ మొబైల్ బిల్లులు, ట్యూషన్ ఫీజులు మోతెక్కనున్నాయి. జీఎస్టీ విధానంలో ఫ్లాట్ లేదా షాప్ కొనాలంటే ప్రస్తుతం ఉన్న 6 శాతం పన్నుకి బదులుగా దాదాపు 12 శాతం పన్ను చెల్లించుకోవాల్సి ఉంటుంది. విదేశీ మదుపరులు జీఎస్టీని స్వాగతించారు. జీఎస్టీతో విదేశీ కంపెనీలు వస్తు తయారీతో పాటు వాటిని తరలించడం కూడా తేలిక కానుంది. దేశంలోని 23 రాష్ట్రాలు వాటి చెక్‌పోస్టులను, టోల్‌గేట్లను ఇప్పటికే తీసేయడంతో స్వేచ్ఛా విపణి అవతరించింది.

కమాడిటీస్ ట్రేడింగ్ గురు మరియు హెడ్జ్ ఫండ్ మేనేజర్ జిమ్ రోజర్ 2015లో భారత్‌లోని తన పెట్టుబడులను ఉపసంహరించుకుంటూ, విదేశీ మదుపరుల అంచానాలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాంటి విదేశీ మదుపరు ఇప్పుడు జీఎస్టీ ప్రవేశపెట్టిన తరువాత తిరిగి భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి సుముఖత చూపిస్తున్నారు. భారతీయ మార్కెట్లు రికార్డు స్థాయిలో అభివృద్ధి నమోదు చేస్తుండడంపై స్పందించిన రోజర్ మంచి అవకాశం తప్పి పోయిందని బాధపడ్డారు. "జీఎస్టీతో నేను నిర్ఘాంత పోయాను, దిగ్భ్రాంతికి గురయ్యాన"ని దేశంలో ఏకీకృత మార్కెట్ ఏర్పాటుకి ఉద్దేశించిన జీఎస్టీ అమలుపై జరిగిన చర్చలో రోజర్ కామెంట్ చేశారు.

**ముగింపు**

పన్ను ఎగవేతదారులకు జీఎస్టీ రెండో సర్జికల్ స్ట్రైక్ లాంటిది. అనేకమంది వ్యాపారులు పన్ను పరిధిలోకి రానున్నారు. దేశంలో సరుకు సరఫరా తేలిక కానుంది. ఒకే పన్ను, ఒకే మార్కెట్ కారణంగా విదేశీ మదుపరులు దేశీయ మార్కెట్లకు మరింతగా ఆకర్షితులవుతారు. అయితే భారమైన బిల్లులతో దేశ పౌరులకు ఒకింత భారంగా వుంటుంది. మద్యపానం, విందు భోజనాలు, విమానయానాలు, స్థిరాస్థి కొనుగోలు వంటివి భారం కానున్నాయి. అయితే 81 శాతం వస్తువుల, సేవల ధరలు మరింత చౌక కానున్నాయి. దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం స్వల్ప కాలిక బాధలను భరించడం మరీ ప్రత్యేకించి దేశం సరికొత్త పన్ను విధానంలోకి ప్రవేశిస్తున్న తరుణంలో భరించక తప్పదు. ఇది సహజం కూడాను!

■

# ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే మార్కెట్ - జీఎస్‌టీ

– హస్ముఖ్ అధియా




**అన్ని వస్తువులను 4 రకాలుగా విభజిస్తూ, ఏదో ఒక రేటుతో కూడిన ట్యాక్స్‌ను విధిస్తున్నారు. 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం, దీనితో పాటు కొన్ని వస్తువులు, సేవలపై ఎటువంటి ట్యాక్స్ విధించరు. అంటే అవి ఉచితంగా లభించే లిస్టులోని ఐటమ్‌లయ్యాయి. ఎగుమతి చేసే వస్తువులపై దేశం లోపల ఎటువంటి పన్ను చెల్లిస్తున్నారో దానిపై పూర్తి రిఫండ్ లభిస్తుంది. దిగుమతి చేసుకున్న వస్తువులపై ట్యాక్స్ డ్యూటీకి బదులు దేశం లోపల ఆ వస్తువుపై ఎంత జిఎస్‌టి ఉందో అంతే మొత్తంలో జిఎస్‌టిని వసూలుచేస్తారు.**

జీఎస్‌టి విధానంపై దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసింది. జీఎస్‌టి జూలై 1, 2017 అమలులోకి వచ్చింది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత జీఎస్‌టీ అనేది అతి పెద్ద ఆర్థిక సంస్కరణ అని ప్రజలందరూ గ్రహించాల్సిన అవసరం ఎందు కుంది? ఈ వ్యాసం ద్వారా నేను జిఎస్‌టి యొక్క స్వరూపం, జిఎస్‌టి వలన చేకూరే కొన్ని ప్రయోజనాలు, అలాగే జీఎస్‌టిలో పన్నుల వసూళ్లు, రిటర్ను నింపే ప్రక్రియ ఎలా ఉంటుంది అనే దానిపై కొన్ని విషయాలు వివరిస్తాను.

కేంద్ర ప్రభుత్వం ఇంతకు ముందు వివిధ రకాలైన వస్తువులపై ఉత్పాదాక పన్ను, అదనపు ఉత్పాదక పన్ను, అదనపు దేశీయ పన్ను, ప్రత్యేకమైన అదనపు పన్ను తదితర పేర్లతో రకరకాల ట్యాక్స్‌లు విధించేది. అలాగే సేవలపై సర్వీసు టాక్సు వసూలు చేసేవారు. దీనితో పాటు కేంద్రం మరియు రాష్ట్రాల ద్వారా వివిధ రకాలుగా సేస్ లేదా సర్ ఛార్జ్ కూడా విధిస్తుండేవి. జిఎస్‌టిలో ఇప్పుడు వీటన్నింటినీ విడివిడిగా ఉంచడాన్ని తొలగించారు. కేవలం ఒకే టాక్సు జిఎస్‌టిని విధిస్తున్నారు. దీంతో ప్రతీ వస్తువుతో పాటు సేవలకూ జిఎస్‌టిని వర్తింపజేస్తున్నారు. ఒక వస్తువుపై ఏ విధమైన జిఎస్‌టి పన్నురేటు విధిస్తారో అదే భారతదేశం మొత్తానికి ఒకేలా వర్తిస్తుంది.

పెద్ద సంఖ్యలో కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా విధిస్తున్న పన్నులను మిళితం చేసి ఏకీకృతం చేయడం ద్వారా వివిధ రకాల పన్నులు, తద్వారా తలెత్తే సమస్యలు సమసిపోతాయి. ఏకీకృత దేశీయ మార్కెట్‌కు మార్గం సుగమవుతుంది. లబ్ధిదారుని దృష్టికోణంలో నుండి చూస్తే ఎంతో లాభదాయకం కానుంది. వస్తువులపై మోపే పన్ను భారం మరింత తగ్గనుంది. ప్రస్తుతం ఈ భారం సుమారుగా 25 శాతం నుండి 30 శాతం వరకూ వుంది. జిఎస్‌టిని అమలుచేయడం ద్వారా భారతదేశ ఉత్పాదాక రంగం అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడగలుగుతుంది. ఇటీవల నిర్వహించిన అధ్యయనాల ప్రకారం దీని వలన ఆర్థికాభి వృద్ధిపై కూడా ప్రోత్సాహకర ప్రభావం పడనుందని తేలింది.

పార్లమెంటులో జరిగిన జిఎస్‌టి చర్చలో (రేటుతో సహా) అన్ని ప్రధాన అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకొనే పూర్తి అధికారం జిఎస్‌టి కౌన్సిల్‌కు అప్పగించారు. కౌన్సిల్‌కు చెందిన కమిటీలో ఇప్పటివరకూ తీసుకున్న నిర్ణయాలలో ముఖ్య నిర్ణయం ఒకటుంది. అన్ని వస్తువులను 4 రకాలుగా విభజిస్తూ, ఏదో ఒక రేటుతో కూడిన ట్యాక్స్‌ను

రెవెన్యూ కార్యదర్శి, భారత ప్రభుత్వం.
E-mail: rsecy@nic.in

విధిస్తున్నారు – 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం, దీనితో పాటు కొన్ని వస్తువులు, సేవలపై ఎటువంటి ట్యాక్స్ విధించడంలేదు. అంటే అవి ఉచితంగా లభించే లిస్టులోని ఐటమ్‌లయ్యాయి. ఎగుమతి చేసే వస్తువులపై దేశం లోపల ఎటువంటి పన్ను చెల్లిస్తున్నారో దానిపై పూర్తి రిఫండ్ లభిస్తుంది. దిగుమతి చేసుకున్న వస్తువులపై ట్యాక్స్ డ్యూటీకి బదులు దేశం లోపల ఆ వస్తువుపై ఎంత జిఎస్‌టి ఉందో అంతే మొత్తంలో జిఎస్‌టిని వసూలు చేస్తారు. జిఎస్‌టిని అమలులోకి తీసుకువచ్చిన తరువాత వ్యాపారులకు మరియు ఉత్పాదకులకు అప్పటి నుండి ఒకే రకమైన పన్ను ప్రక్రియను చేపట్టారు. దీనివలన చిన్న వ్యాపారులకు భారీ ప్రయోజనం చేకూరుతుంది. ఇంతకు ముందు దేశంలోని చాలా రాష్ట్రాల్లో 10 లక్షలకు మించి వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు వ్యాట్ చెల్లించేవారు. జిఎస్‌టిలో ప్రత్యేక కేటగిరిలో ఉన్న పర్వత ప్రాంత రాష్ట్రాలను మినహాయిస్తే, మిగిలిన అన్ని రాష్ట్రాలలో ఈ పరిమితి 20 లక్షలుగా నిర్ణయించారు. దీనర్థం ఏమిటంటే, ఏ వ్యాపారుల వార్షిక టర్నోవర్ 10 లక్షల నుండి 20 లక్షల మధ్యలో ఉందో వారు కూడా ఇకపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. అలాగే ఇందుకోసం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవలసిన అవసరం కూడా లేదు. ఇప్పటివరకూ, వ్యాట్, సర్వీస్ ట్యాక్స్ మరియు ఎక్సయిజ్ నెంబర్ ఎవరి వద్దనైతే ఉందో వారిలో చాలా మందికి చెందిన లావాదేవీలన్నీ జిఎస్‌టి ప్రక్రియ కిందకే వస్తాయి.

జిఎస్‌టిలో ప్రతి వ్యాపారీ నెలలో ఒకసారి ముఖ్యమైన రిటర్న్ నింపాల్సి వుంటుంది. తన ట్యాక్స్ వివరాలు సరిచూసుకోవాల్సి ఉంటుంది. ఏదైనా వస్తువు, లేదా సేవపై ఎంత ట్యాక్స్ విధిస్తున్నారో, వాటిని కొనుగోలు చేసేవారు అంతే ట్యాక్స్ చెల్లించాల్సి ఉంటుంది. దీని పూర్తి ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ప్రతీ వ్యాపారికీ ఆటోమేటిక్‌గా అందుతుంది. రిటర్న్ ఫైల్ దాఖలు చేసే ప్రక్రియంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతుంది. ఒక వేళ మనం మన దగ్గరున్న జమాఖర్చుల పుస్తకాన్ని జిఎస్‌టిఎస్ అందించి ఎక్సెల్ షీట్‌కు అనుసంధానం చేస్తే, ప్రతీ నెలా అదే జమాఖర్చుల పుస్తకంలో మన సొంత ఆఫ్‌లైన్ టూల్ సాయంతో రిటర్నులో మార్పుచేర్పులు చేసుకోవచ్చు.

ఒకవేళ ఏవరైనా వ్యాపారి తన పూర్తి సామగ్రిని కేవలం చిల్లర వర్తకులకు (బి టు సి) విక్రయించిన పక్షంలో అటువంటి వ్యాపారి యొక్క రిటర్ను చాలా సులభతరంగా వుంటుంది. దానిలో రేటువారీ టర్నోవర్‌ను చూపించాల్సి ఉంటుంది. అయితే ఏవరైనా వ్యాపారి కంపోజిషన్ స్కీం యొక్క లాభాన్ని పొందుతూ ఉంటే, అటువంటివారి టర్న్‌ఓవర్ 50 లక్షల కన్నా తక్కువగా వుంటే అటువంటి వ్యాపారుల ద్వారా ప్రతీనెలా కాకుండా, మూడు నెలలకు రిటర్న్ దాఖలు చేయాల్సి వుంటుంది. దానిలో అతను తన మొత్తం టర్న్ ఓవర్‌ను చూపించాల్సి వుంటుంది.

ఏ వ్యాపారైనా బిజినెస్ టు బిజినెస్ (బిటుబి) వస్తువులు విక్రయిస్తుంటే అతను తన విక్రయానికి సంబంధించిన ప్రతీ ఇన్‌వాయిస్‌కు చెందిన పూర్తి వివరాలు రిటర్న్‌లో సమర్పించాల్సి వుంటుంది. ప్రతీ వ్యాపారీ తన సేల్స్ (విక్రయాలు) యొక్క వివరాలు నెలలోని 10వ తేదీ వరకూ జిఎస్‌టికి సంబంధించిన వెబ్‌సైట్‌పై రిటర్న్ ఫారంలో నింపడం ద్వారా అప్పటివరకూ చేసిన కొనుగోళ్ల యొక్క పూర్తి డిటైల్స్ చూడవచ్చు. దీనిని మనం వాటి కొనుగోలుదారులకు చెందిన జిఎస్‌టిఆర్2 (జిఎస్‌టి ఆన్‌లైన్ అకౌంట్)లో చూడవచ్చు. అంటే ఆటో పాప్యులేట్ అవుతుందన్న మాట. కొనుగోళ్లు చేసే వ్యాపారి ద్వారా వాటిని చూసి, సరిగా ఉంటే క్లిక్ చేయడం ద్వారా వ్యాపారి యొక్క పూర్తి రిటర్న్ కంప్యూటర్‌లో అతని ముందు ప్రత్యక్షమవుతుంది. దీనికి సమ్మతి తెలిపేందుకు క్లిక్ చేయడం ద్వారా వ్యాపారి యొక్క టాక్స్ లైబిలిటితో కూడిన ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ యొక్క పూర్తి డిటైల్స్ జిఎస్‌టి సిస్టం ద్వారా స్వతఃసిద్ధంగా రూపొంది నెట్ టాక్స్ లైబిలిటితో పాటు చూసే అవకాశం కలుగుతుంది. టాక్స్ లైబిలిటితో పాటు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ మధ్యగల తేడా వ్యాపారి భరించాల్సి వుంటుంది. టాక్స్‌ను ఆన్‌లైన్ లేదా బ్యాంకులో జమచేయాల్సి వుంటుంది. దీని తరువాత వ్యాపారి నెలలో 20వ తేదీలోగా కంప్యూటర్ ద్వారా రూపొందిన చివర రిటర్న్ జిఎస్‌టిఆర్3ని క్లిక్ చేసి సబ్‌మిట్ చేయాల్సి వుంటుంది.

బిజినెస్ టు బిజినెస్ లావాదేవీల్లో ఒక వ్యాపారి చేసే వ్యవహారాన్ని మనం ఇన్‌పుట్ క్రెడిట్ రివర్సల్ అంటాము. అంటే దీని ద్వారా మనకు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తెలుస్తుందన్న మాట. అయితే, దీని నుండి బయట పడేందుకు చాలామంది ఆందోళన చెందుతుంటారు. అయితే దీనిలోని పూర్తి ప్రక్రియ మనకి అర్థమైతే దీనికి పూర్తి మద్దతు పలకగలుగుతాం. దీనిని మనం అర్థంచేసుకుంటే మనం ఎవరి నుండి సరుకులు కొనుగోలు చేస్తున్నామో అతను ఆ లావాదేవీని తన రిటర్న్‌లో నెలలో 10వ తేదీలోగా చూపాల్సి వుంటుంది. ఫలితంగా మనకు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ లభిస్తుంది. ఒకవేళ మనకు సరుకు అమ్మే వ్యక్తి సంబంధిత ఇన్‌వాయిస్‌ను తన రిటర్న్‌లో చూపించక పోయినపక్షంలో మనకు మరో అవకాశం దొరుకుతుంది. దీంతో మనం మన జిఎస్‌టిఆర్ 2 రిటర్న్‌లో నెలలో 15వ తేదీలోగా చూపించవచ్చు. మరియు ఈ విధంగా చేయడం వలన అదే నెలలో మనకి మనం సరిచూసుకొవడం ద్వారా పూర్తి ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ మనకు లభిస్తుంది. దాని తరువాత మనం ఆ వ్యాపారిని సంప్రదించి, అతను ఆ ట్రాంజాక్షన్‌ను తన రిటర్న్‌లో చూపాల్సి వుంటుందని అర్థమయ్యేలా చెప్పాలి. ■


# లాభదాయకత - జి.ఎస్.టి. అమలులో ఒక సవాలు

– గిరీష్ చంద్ర ప్రసాద్

దేశ వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 17 రకాల పన్నులను రద్దు చేసి, వాటి స్థానంలో ప్రవేశపెట్టిన వస్తు సేవల పన్ను విధానం నిశ్చయంగా పెట్టుబడి దారులకూ, వ్యాపారులకు వరప్రసాదమే! అయితే, వినియోగదారులకు ఈ నూతన విధానం వల్ల ధరలు తగ్గటంవల్ల వచ్చే ప్రయోజనం చేరాలనేది విధానకర్తల ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నది. అయితే జిఎస్‌టిని అమలుచేసిన మలేషియా, ఆస్ట్రేలియా వంటి దేశాల అనుభవాన్ని గమనించినపుడు, ఇలా ప్రయోజనాన్ని వినియోగదారులకు ఖచ్చితంగా అందే విధంగా తీసుకోవలసిన చర్యలు, అతి లాభ నిరోధక సంస్థ ఏర్పాటు, వినియోగదారులు, వ్యాపారులకు అవగాహన కల్గించడం ప్రధానావశ్యకం అని తెలుస్తున్నది. ఇంతవరకూ ప్రభుత్వానికీ, పన్ను చెల్లింపుదారులకూ కూడ తలనొప్పిగా పరిణమించిన బహుళ పన్నుల విధానంలోలా కాకుండా ఈ వస్తు సేవల పన్ను విధానంలో పన్ను చెల్లించేవారికి ఆ మొత్తం దేనికోసం వినియోగించబడుతున్నదీ, ఎంతమేర సద్వినియోగం అవుతున్నదీ స్పష్టంగా తెలుస్తుంది. అంతేకాదు, ఒక్కో వస్తువుపై ఖచ్చితంగా ఎంత పన్ను విధిస్తున్నారో కూడ తెలుస్తుంది. దీనితో పన్ను రేటు పెరిగిందనే అపోహలకు తావుండదు. మునుపటి విధానంలో వినియోగదారునికి పైకి కనిపించే వ్యాట్ లేదా కేంద్రం విధించే సేవ పన్ను మాత్రమే ఎంతో తెలుస్తుంది. వస్తు తయారీ లేదా సరుకులు వినియోగదారునివరకూ చేరేక్రమంలో ఎంత పన్ను విధిస్తున్నారో తెలియదు. ఉదాహరణకు ఫ్యాక్టరీ గేటు వద్ద విధించే ఎక్సైజు పన్ను ఎంతో వినియోగ దారునికి తెలిసే అవకాశం లేదు. ఈ అంశాలలో వ్యాపారగణం వినియోగ దారులను మోసం చేయకూడదనేది అధికారవర్గ లక్ష్యం.




జీఎస్‌టిలో పన్ను చెల్లించేవారికి ఆ మొత్తం దేనికోసం వినియోగించబడుతున్నదీ, ఎంతమేర సద్వినియోగం అవుతున్నదీ స్పష్టంగా తెలుస్తుంది. అంతేకాదు, ఒక్కో వస్తువుపై ఖచ్చితంగా ఎంత పన్ను విధిస్తున్నారో కూడ తెలుస్తుంది. దీనితో పన్ను రేటు పెరిగిందనే అపోహలకు తావుండదు. మునుపటి విధానంలో వినియోగదారునికి పైకి కనిపించే వ్యాట్ లేదా కేంద్రం విధించే సేవ పన్ను మాత్రమే ఎంతో తెలుస్తుంది.




ఈ వస్తు సేవల పన్ను విధానంలో వ్యాపారస్తులు గతంలో తాము పన్నులు చెల్లించినపుడు వచ్చిన క్రెడిట్‌తో తము

ప్రముఖ బిజినెస్ జర్నలిస్టు, న్యూఢిల్లీ.
E-mail: gireeshchandraprasad@gmail.com

చెల్లించని పన్ను బాకీలను తీర్చివేయవచ్చు. అంటే ఉదాహరణకు ఒక టెలికాం సేవ కంపెనీ తను వినియోగిస్తున్న ఉపకరణాలపై చెల్లించే పన్నును ఈ జి.ఎస్.టి. చెల్లింపు కోసం వినియోగించవచ్చు. ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ అధ్యక్షతన జూన్ 11న సమావేశమైన జి.ఎస్.టి కమిటీ వివిధ ఉత్పత్తులు, సేవలపై పన్ను భారాన్ని తగ్గించ దానికి కృషిచేస్తుందన్నారు. ఇది కూడా ఆయా వస్తు/సేవలను వినియోగించుకునే తీరును బట్టి, ప్రజలకు వాటి అవసరాన్ని బట్టి ఉంటుందన్నారు. అంటే ప్రధాన నిత్యవసరాలపై అసలు ఉండదు. ఆ తరువాత ఆయా వస్తువుల ప్రాధాన్యతనుబట్టీ, వినియోగ అవసరాన్ని బట్టీ పన్ను రేట్లు ఉంటాయి. మొత్తం 66 ఉత్పత్తులపై పన్ను రేట్లను తగ్గించినట్లు, ఆ రోజు ఆర్థిక మంత్రి తెలియ చేసారు. అయితే ఈ పన్ను రేట్ల తగ్గింపు ప్రయోజనాన్ని వ్యాపారులు మాత్రమే అనుభవించడాన్ని నిరోధించి ఈ ప్రయోజనాన్ని సాధారణ ప్రజానీకానికి చేరేటట్లు చేయడానికే లాభ నిరోధక సంస్థ ఏర్పాటు జరిగింది. ఈ సంస్థ కేంద్ర ఎక్సైజ్, కస్టమ్స్ విభాగం నేతృత్వంలో పనిచేస్తుంది. ఈ సంస్థ ఒక వ్యాపార సంస్థను లేదా సేవ సంస్థను ధరలను తగ్గించమని, లేదా ఆమోదించని పన్ను మొత్తాన్ని వినియోగదారునికి తిరిగి ఇచ్చేయమని ఆదేశించ వచ్చు. వ్యాపారస్తుడు అలా చేయకపోతే, 18 శాతం వడ్డీ కూడా చెల్లించాల్సి వస్తుంది. ఒకవేళ వినియోగ దారుడు ఆ అధిక మొత్తాన్ని కోరకపోతే, ఈ లాభ నిరోధక వ్యవస్థే ఆ అధిక మొత్తాన్ని స్వాధీనం చేసుకోవచ్చు. అంతేకాదు, ఇలా అనధికారికంగా అధిక లాభాలను ఆర్జిస్తున్న సంస్థల రిజిస్ట్రేషన్ ను కూడా రద్దు చేయవచ్చు. అయితే, ఈ నియంత్రణ సూక్ష్మ స్థాయిలో ఉండదు. ఇప్పటికే ఎన్నో సంస్థలు ఈ తగ్గింపును వినియోగదారులకు అందచేస్తున్నాయి.




పరోక్ష పన్నులు పేద, గొప్ప వారి అందరిపై సమానంగా ఉంటాయని ఇక్కడ వినియోగదారులు గ్రహించాలి. ప్రత్యక్ష పన్ను అయిన ఆదాయపు పన్ను మాత్రం, మన ఆదాయం పెరిగినకొద్దీ పెరుగుతూ ఉంటుంది. ఈ లాభ నిరోధక నియంత్రణ వల్ల చిల్లర వ్యాపారంలో ద్రవ్యోల్బణం నియంత్రణలోకి వస్తుంది. పన్ను ఆదాయం అధికంగా వసూలైతే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మౌలిక సౌకర్యాల ఏర్పాటుపైన, ప్రజా సంక్షేమంపైనా మరింత అదనంగా ఖర్చు చేసే వీలు కలుగుతుంది. ఏ వ్యాపార సంస్థా కూడా తమ మార్కెట్ను ఒదులుకోదు కనుక, ఈ అధిక లాభాన్ని వినియోగ దారునికి ఇవ్వటానికే మొగ్గుచూపుతుంది. జిఎస్‌టి కౌన్సిల్ కూడా తక్కువ ఆదాయ వర్గాల వారిని ఎక్కువ ఇబ్బంది పెట్టకుండా, వివిధ వస్తు, సేవల వినియోగ స్థాయిని బట్టి, 5 శాతం; 12 శాతం; 18 శాతం; 28 శాతం అని నాలుగు అంచెలలో నూతన పన్ను విధింపును చేస్తుంది. వస్త్ర పరిశ్రమ వంటి కొన్ని పరిశ్రమలు ఈ జిఎస్‌టి నుండి మినహాయింపును కోరుతున్నప్పటికీ, అలాంటి చర్యలు మేలు కన్నా కీడునే ఎక్కువ చేస్తాయి. కొన్ని సేవలపై నూతన జిఎస్‌టి పన్ను కొంచం అధికంగా ఉండవచ్చు, అయితే, ప్రభుత్వం ఈ పన్నును ప్రపంచంలోని మిగతా జిఎస్‌టి అమలుచేస్తున్న దేశాల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని విధించింది. ఉదాహరణకు టెలికాం సేవలపై పన్ను 15 శాతం నుండి 18శాతానికి పెరిగింది. దీనితో టెలిఫోన్ బిల్లులను కూడా పెంచాల్సి వస్తుందేమోనని ఈ సంస్థలు అనుమానించాయి, అయితే, ప్రభుత్వం ఈ సంస్థలు గతంలో చెల్లించిన పన్నులపై ఋణ సౌకర్యాన్ని అందచేస్తూ, ఉపకరణాల దిగుమతిపై పన్నును పెంచిన ధరలో సగంగా మాత్రమే వసూలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ ఋణ సౌకర్యం వల్ల గతంలో చెల్లించిన పన్నులలో 87 శాతాన్ని మాత్రమే ఈ సంస్థలు ఈ నూతన విధానంలో చెల్లించాల్సి ఉంటుంది. ఏది ఏమైనా నూతన విధానంలో మొదటి బిల్లు వచ్చే వరకూ ఏమీ చేయలేమని కంపెనీలు మిన్నకున్నాయి. చర్చల సమయంలో కేరళ, జమ్ము-కాశ్మీర్ ఆర్థిక మంత్రులు ఈ లాభాన్ని నిజంగా వినియోగదారులకు అందచేయడం వీలవుతుందా అనే సంశయాన్ని వ్యక్తం చేయగా, కేంద్ర రెవెన్యూ కార్యదర్శి హస్ముఖ్ అధియా జిఎస్‌టి రేట్లను అమలుచేసిన మొదటి రోజునుండీ మార్కెట్‌లో ధరలలో వచ్చిన వ్యత్యాసాన్ని గమనిస్తున్నట్లూ, భారీ సంస్థలలో భారీ స్థాయిలో జరుగుతున్న లావాదేవీలను నిశితంగా గమనిస్తున్నట్లు తెలియచేసారు. ■

ప్రత్యేక వ్యాసం

# జీఎస్‌టికి సాంకేతిక దన్ను

- ప్రకాశ్ కుమార్




**కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ జి.ఎస్.టి.ఎన్.కి రూపకల్పన చేయగలిగారు. ఇది ప్రభుత్వ కంపెనీ కాదు, లాభాలు సంపాదించే కంపెనీ కూడా కాదు. ఈ కంపెనీలో కేంద్ర ప్రభుత్వానికి 24.5 శాతం వాటాలు, రాష్ట్ర ప్రభుత్వాలకు 24.5 శాతం వాటాలు కలిగి ఉండగా మిగతా 51 శాతం వాటాలు 5 ప్రైవేటు ఆర్థిక సంస్థలు కలిగి ఉన్నాయి. ప్రైవేటు సెక్టారుకు 51 శాతం వాటాలు కేటాయించినను కంపెనీపై పూర్తి అధికారం, నియంత్రణ మాత్రం ప్రభుత్వం వద్దనే ఉంటుంది.**

జూలై 1వ తేదీ, 2017 నాడు భారత్ ఆర్థిక సంస్కరణలో భాగంగా పన్నుల విధానంలో గొప్ప విప్లవాత్మక సంస్కరణలను జి.ఎస్.టి. రూపంలో ఆవిష్కరించింది. ఈ చర్య యావత్ భారత దేశాన్ని ఒకే విపణి కిందకు మార్చుతుంది. జి.ఎస్.టి. వల్ల భారత ఆర్థిక శక్తి బలపడుతుంది. ప్రపంచదేశాలకు ఆర్థిక ద్వారాలు తెరిచిన 26 సంవత్సరాల తరువాత భారత్ ఇపుడు ఒక కొంగ్రొత్త ఆర్థిక సంస్కరణను ప్రవేశ పెట్టింది. ఈ సంస్కరణతో సరళీకృత విధానం యొక్క అభివృద్ధి ఫలాలను అందుకోగలము.

నూతనంగా ప్రవేశపెట్టబడిన జి.ఎస్.టి ఇప్పటి వరకు అమలులో ఉన్న కేంద్రం మరియు రాష్ట్రాల 17 రకాల పన్నులు మరియు 22 రకాల సెస్ పన్నులు అన్నింటిని రద్దు చేసి ఒకే పన్నుగా మారుస్తుంది. ఇంతకు పూర్వము ఉన్న విధానం వలన పన్ను చెల్లింపు దారులు ఇన్ని రకాల పన్నులు చెల్లించడానికి ఇబ్బంది పడేవారు. ఈ జి.ఎస్.టి పన్ను చెల్లింపులో ఉన్న సంక్లిష్టతను తొలగించి సరళతరం చేసింది. 34 రకాల రాష్ట్ర వ్యాట్‌లు వీటికి 97 రకాల రిటర్న్ వీటిని బలపర్చే 317 అనుబంధాలు, మరి 28 డిక్లరేషన్‌లు సమర్పించాలి. అదే విధంగా కేంద్ర ఎక్సైజునకు 13 రిటర్న్ ఫారంలు వీటిని బలపర్చడానికి ఒక డిక్లరేషన్ వుండాలి. చలానాలు కూడా 12 రకాలుగా వుండేవి. వీటన్నింటికి బదులుగా కేవలం 12 ఫారంలు ఒక చలానాగా మార్పు చేశారు. ఈ పన్ను విధానం దేశమంతటికి ఒకేలాగుంటుంది. జి.ఎస్.టి. వల్ల పన్నులు చెల్లించడం, రిటర్న్‌లు ఫైల్ చేయడం సులభంగానూ, అనుకూలంగానూ ఉండడమే కాకుండా పన్నులు చెల్లించే విధానంలో ఉన్న క్లిష్టతను తొలగిస్తుంది. వ్యాపారం చేసే సౌలభ్యాన్ని పెంచుతుంది.

80 లక్షల మంది పన్ను చెల్లింపు దారులు నెలవారీ రిటర్న్ ఫైల్ చేసిన తరువాత వాటినన్నింటిని జి.ఎస్.టి. 10 రోజులలో పూర్తి చేయాలి. ఆ రిటర్న్‌లో ఒక వ్యాపారం నుండి మరో వ్యాపారానికి సంబంధించిన సుమారు 2.6 నుండి 3 బిలియన్ల ఇన్‌వాయిస్ సమాచారం ఉండవచ్చు. ఇంత పని సకాలంలో పూర్తి కావాలంటే దీనికి శక్తివంతమైన సమాచార సాంకేతిక మౌలిక సౌకర్యాలు అవసరము. జి.ఎస్.టి.కి వెన్నెముక వంటిది శక్తివంతమైన ఐ.టి. ఇదే లేనట్లయిన జి.ఎస్.టి. అసంపూర్ణ మయ్యేడిది. ఇందులో జి.ఎస్.టి. పోర్టల్

జీ.ఎస్.టి.ఎన్. ముఖ్యకార్యనిర్వహణ అధికారి. న్యూఢిల్లీ.
E-mail: prakash@gstn.org.in

మరియు ఐ.టి. వేదిక ఉంటాయి. ఈ పురోగమించిన సాంకేతికత వల్ల నూతన పన్ను విధానాన్ని అమలు చేయడంలో ఎలాంటి కష్టాలురావు. కాగా అమలు సులభతరమౌతుంది.

జిఎన్‌టిఎన్ అభివృద్ధి చేసిన జి.ఎస్.టి. పోర్టల్ అన్ని వ్యాపారాలకు, అందరు పన్ను చెల్లింపుదారులకు మరియు పరోక్ష పన్నులలో చిక్కుకున్న వాటాదారులకు వీరందరికీ పన్ను చెల్లింపు విషయంలో ఇది ఒకే ప్రాంగణంగా ఉపయోగపడుతుంది. నేను ఈ వ్యాసం వ్రాస్తున్న సమయానికి 69 మంది పన్ను చెల్లింపుదారులు జి.ఎస్.టి.కి మారిపోయారు. అంటే జి.ఎస్.టి. పోర్టల్‌లో వారి పేర్లను నమోదు చేసుకున్నారు. జూన్ 25, 2017 నాడు ఈ పోర్టల్ కొత్త వ్యాపారస్తులు నూతనంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి పని చేసింది. సుమారు 5 లక్షల వ్యాపారస్తులు నూతన రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు 3 లక్షల వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్ కూడా అయిపోయింది.


**జిఎస్‌టిఎన్:**

జి.ఎస్.టి.ని సాధ్యం చేసిన ఐటి జి.ఎస్.టి.కి వెన్నుదన్నుగా జిఎస్‌టిఎన్ ఐటి విభాగం నిలబడింది. జి.ఎస్.టి. వల్ల పన్ను చెల్లింపుదారుడు వివిధ స్థాయిలలో పలురకాల పన్నులు చెల్లించే బదులుగా అన్నింటిని ఒకటిగా చేసి చెల్లించే వ్యవస్థను ఏర్పరచారు. కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ జి.ఎస్.టి.ఎన్.కి రూపకల్పన చేయగలిగారు. ఇది ప్రభుత్వ కంపెనీ కాదు, లాభాలు సంపాదించే కంపెనీ కూడా కాదు. ఈ కంపెనీలో కేంద్ర ప్రభుత్వానికి 24.5 శాతం వాటాలు, రాష్ట్ర ప్రభుత్వాలకు 24.5 శాతం వాటాలు కలిగి ఉండగా మిగతా 51 శాతం వాటాలు 5 ప్రైవేటు ఆర్థిక సంస్థలు కలిగి ఉన్నాయి. ప్రైవేటు సెక్టారుకు 51 శాతం వాటాలు కేటాయించినను కంపెనీపై పూర్తి అధికారం, నియంత్రణ మాత్రం ప్రభుత్వం వద్దనే ఉంటుందని స్పష్టం చేశారు.

వివిధ స్థాయిలలో ఉన్న వేర్వేరు పన్నులన్నింటినీ ఒకే గొడుగు క్రిందకు తీసుకు రావడం సులభమైన పనేమీ కాదు. జి.ఎన్.టి. యోజన అద్వితీయమైనది మరియు సంక్లిష్టమైన దానిని సరళతరం చేసేది. జి.ఎస్.టి. ప్రత్యేకమైనది ఎందుకంటే ఇది పన్ను చెల్లించే వ్యక్తిని ఇటు రాష్ట్రంతోనూ అటు కేంద్రంతోనూ అనుసంధానం చేస్తుంది. వివిధ స్థాయిలలో ఉన్న సంక్లిష్టమైన 36 భిన్నమైన పద్ధతులను ఒక గొడుగు క్రిందకు తీసుకు రావడం కష్టమైన పనే. గమ్యం ఆధారంగా పన్ను నిర్ణయించే జి.ఎస్.టి., రాష్ట్రాల మధ్య మరియు కేంద్రము, రాష్ట్రాల మధ్య దృఢమైన పరిష్కారం ఇవ్వగలిగిన రచన చేయవలసిన అవసరముంది. ఒక శక్తివంతమైన ఐటి ఇన్‌ఫ్రాస్టక్చర్ మరియు సేవలు ఉన్నపుడే వాటాదారుల, పన్ను చెల్లింపుదారుల, రాష్ట్ర ప్రభుత్వముల, కేంద్ర ప్రభుత్వము, గణాంక కార్యాలయాల, బ్యాంకులు మరియు ఆర్‌బిఐల మధ్య సమాచార మార్పిడి జరగగలదు.

గత కొన్ని సంవత్సరాలుగా జిఎస్‌టిఎన్ ఎంతో శ్రమకోర్చి అన్ని విధాల యోగ్యమైన జి.ఎన్.టి. పోర్టల్‌ను రూపొందించింది మరికొన్ని అవసరమైన సాఫ్ట్‌వేర్ అభివృద్ధికై జిఎస్‌టిఎన్ రానున్న 5 సంవత్సరముల వరకు ఇన్ఫోసిస్ కంపెనీని మానేజ్‌డ్ సర్వీస్ ప్రొవైడర్‌గా నియమించుకుంది.

ఈ జి.ఎస్.టి. పోర్టల్ దేశంలోని అన్ని ప్రాంతాలలోని పన్ను చెల్లింపుదారులందరికి పనికి వస్తుంది. పన్ను చెల్లింపుదారుడిని ఆడిట్ గురించి సూక్ష్మ పరిశీలనకు పిలిచినపుడు మాత్రమే అతడు సంబంధిత పన్ను అధికారులకు జవాబుదారి అవుతాడు. మిగతా అన్ని సందర్భాలలో 95 శాతం పన్ను చెల్లింపుదారులందరికి జి.ఎస్.టి. పోర్టల్ మధ్యవర్తిగా పనిచేస్తుంది.




**ఎలా పని చేస్తుంది**

పరోక్ష పన్నుల చెల్లింపుదారులందరికి ఒకే చోట అవసరమైన సేవలు, రిజిస్ట్రేషన్, చలాన్‌లు తయారు చేసి చెప్పిన బ్యాంకుల ద్వారా చెల్లింపులు, వ్యాపార లావాదేవీల ఇన్‌వాయిన్‌ల సమాచారంతో రిటర్న్‌లు తయారు చేయుటకై జిఎన్‌టిఎన్ రూపొందించబడింది. ఇంతే గాకుండా 27 రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కావలిసిన ఎసెన్స్‌మెంట్, అప్పీల్, ఎన్‌ఫోర్స్‌మెంట్ లాంటి మాడ్యూల్స్‌ను కూడా జిఎస్‌టిఎన్ సమకూర్చుతుంది. జిఎస్‌టిఎన్ నవంబర్ 8, 2016 నాడు రిజిస్ట్రేషన్ మాడ్యూల్‌ను విడుదల చేసింది. వ్యాట్, సర్వీస్

పన్ను, సెంట్రల్ ఎక్సైజ్ పన్నులు మరియు ఇతర పన్నుల చెల్లింపుకై రిజిస్ట్రేషన్ చేసుకున్న పన్ను చెల్లింపుదారుల పన్నులన్నీ జిఎస్‌టి లో కలిసి పోతాయి. జిఎస్‌టికి చేరుకున్న వినతి పత్రాలన్నీ అన్ని కోణాలలో పరిశీలించబడతాయి సిబిడిటి ద్వారా పాన్ కార్డు, యుఐఏడిఐ ద్వారా ఆధార్ కార్డు మరియు డిఐఎన్/సిఐఎన్ ద్వారా ఎంసిఏ ను క్రమబద్ధీకరిస్తారు.

వివిధ రకాలైన పన్నులను జిఎస్‌టి పోర్టల్‌లో సృజించిన ఒకే చలానా ద్వారా చెల్లించే ప్రక్రియ ప్రారంభమైనది. జిఎస్‌టిఐఎన్ ద్వారా చలానా తయారు చేసుకున్నపుడు అందులో పన్ను చెల్లించే వ్యక్తి పేరు, వివిధ పద్దుల క్రింద కడుతున్న డబ్బు వివరాలు నమోదు చేయబడతాయి. అతడు పన్నును రెండు విధాలుగా చెల్లించవచ్చును. ఒకటి నెట్ బ్యాంకింగ్ ద్వారా 25 బ్యాంకులలో ఏ బ్యాంకులో నైనా చెల్లించవచ్చు లేదా చలానా ముద్రించుకొని అధికృత బ్యాంకు కౌంటర్‌లో చెల్లించవచ్చు. దీనినే ఓటిసి (పేమెంట్ ఓవర్ కౌంటర్) అనికూడా అంటారు. ఈ విధంగా పన్ను చెల్లింపుదారుడు నెలలో ఒకమారు కేవలం రూ॥10,000 లు మాత్రమే చెల్లించవచ్చు. మరో పద్ధతిలో జిఎస్‌పోర్టల్‌లో చలానా సృజించి ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చును. ప్రతి రోజు చివరలో జిఎస్‌టి ఆ రోజు జరిగిన లావాదేవీలు, చెల్లింపులు, బ్యాంకుల నుండి పొందినది ఈ వివరాల నన్నింటిని గణాంక అధికారులతో సరి చూసుకుంటారు. గణాంక అధికారులకు ఆ రోజు లావాదేవీల వివరాలు ఆర్‌బిఐ ద్వారా అందజేయబడతాయి. ఆర్‌బిఐకి బ్యాంకుల ద్వారా ప్రతిరోజు సమాచారం అందజేయబడుతుంది. బ్యాంకుల నుండి పొందిన చెల్లింపులు పన్ను చెల్లింపుదారుని క్యాష్ లెడ్జర్‌లో కనిపిస్తాయి. దీనిని అతడు తన అవసరానికి ఉపయోగించుకోవచ్చు.

## సులభంగా అమలు పరచేలా చేయుట

పన్నులు చెల్లించవలసిన వారు పన్నులు చెల్లించడం వారి విధి. పన్ను చెల్లింపు విధానాన్ని సులభతరం చేయాలన్న నేపథ్యం లోనే జిఎస్‌టిఎన్ రూపు దిద్దుకుంది. దీని వల్ల పన్ను చెల్లించే వారికి సమయం ఆదా అవుతుంది. చెల్లించే విధానంలో క్లిష్టత లేనందు వలన పన్ను చెల్లించడానికి వెనుకాడడు. జిఎస్‌టిఎన్‌లో పలు రకాలైన సాంకేతిక విధానాలున్నాయి. వీటివల్ల పన్నుల చెల్లింపు, ఆదాయం పన్ను రిటర్న్ ఫైల్ చేయడం సులభ సాధ్యమైంది.

జిఎస్‌టి రాజ్యంలో సామాన్య పన్ను చెల్లింపుదారుడు ప్రతినెల 10వ తేదీ లోపున జిఎస్‌టిఆర్–1 అనే ఫారం పైన ఆ నెలలో తన వద్దనుండి బయట వర్గాలకు ఎంత సరుకు పంపించాడో తెలియజేయాలి. ఇందుగురించే జిఎస్‌టిఎన్ లో ఒక అప్లికేషన్ ముట్టును తయారు చేశారు. వ్యాపారి తన లావాదేవీలన్నీ ఎక్సెల్ ఆధారంగా ఉన్న ప్రపత్రంలో నమోదు చేసుకోవచ్చు. ఎక్సెల్ షీట్‌లో ఉన్న విషయం ద్వారా, అంతర్జాలం లేనపుడు ఆఫ్‌లైన్ టూల్ ద్వారా జెఎస్‌ఓఎన్ ఫైలు సృష్టించబడుతుంది. ఆ తర్వాతా అంతర్జాలం ఉపయోగించి జిఎస్‌టి పోర్టల్‌లో దీనిని అప్‌లోడ్ చేయవచ్చు. అంటే పన్ను చెల్లింపుదారులకు ఇలా అప్‌లోడ్ చేసే సమయంలోనే అంతర్జాలం అవసరమవుతుంది. కేవలం వినియోగదారులకే నేరుగా అమ్ముకునే వ్యాపారులు, ఇన్‌వాయిస్‌ల ద్వారా వ్యాపారాలు చెయని వారి లాంటి పన్ను చెల్లింపుదారులు 5 వరుసలలో 5 పన్నురేట్లను చెల్లించవచ్చును. సంవత్సరానికి రూపాయలు 75 లక్షల అమ్మకంమొత్తం కలిగిన వారు మరియు అంతకు తక్కువ అమ్మకంమొత్తం కలిగిన పన్ను చెల్లింపుదారులు మూడు నెలల కొకమారు 'రిటర్న్' ఫైల్ చేయవచ్చు.

ఆ రిటర్న్ కూడా చాలా సులభంగా ఉంటాయి. విభిన్న పద్దుల క్రింద ఎక్సెల్ ఫార్మాట్ షీట్‌ను ఉపయోగించుకోవచ్చును. పన్ను చెల్లింపుదారుడు తన వద్దనుండి బయటకు వెళ్ళేదాని గురించి వారం కొకమారు లెక్కించవచ్చు. లేదా అతడికి అనుకూలమైన పద్ధతిని అవలంబిచ్చవచ్చు. దీనిని జిఎస్‌టి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి. అందులో 19000 వరుసలలో 5ఎంబి ఫైలు తయారు చేయవచ్చు. అవసరమైతే ఎన్నిసార్లయినను జిఎస్‌టిఆర్–1 తయారు చేయవచ్చు. మధ్య తరగతా పన్ను చెల్లింపుదారులు కూడా ఈ సౌలభ్యం పొందవచ్చు. జిఎస్‌టిఆర్–1 ఎక్సెల్ షీట్‌తో మనము అంతర్జాలం లేకున్నా జిఎస్‌టిఆర్–1 రిటర్న్ తయారు చేసుకోవచ్చు. దేశంలో మారుమూల ప్రాంతాలలోని ప్రజలు అంతర్జాలం అందుబాటులో లేకున్నా పన్నులు చెల్లించగలరు.

## వ్యాపారం చేసే సౌలభ్యం పెరగడం

వ్యాపారం చేసుకోవడానికి సౌలభ్యం కల్పించినపుడు ఆ వ్యాపారి ఆర్థికంగా ఎదుగుతాడు. దురదృష్టవశాత్తు భారత్ ఈ విషయంలో ప్రపంచ దేశాలతో పోలిస్తే వెనకబడి ఉంది. మన దేశంలో పన్నులు చెల్లించడంలో సరైన సౌలభ్యం లేదని ప్రభుత్వం గ్రహించింది. జిఎస్‌టిఎన్ కేవలం పనులను సులభతరం చేయడమే కాకుండా పన్నులను అనుకూలంగా చెల్లించడాన్ని కూడా ప్రోత్సాహిస్తుంది. దీనినొక దానిని సంస్కరణ చేసుకుంటే ప్రపంచ పట్టికలో భారత్ క్రమసంఖ్య పైకి ఎగబాకవచ్చు. జిఎస్‌టిఎన్ వల్ల పన్ను చెల్లింపులలో చాలా సౌలభ్యం ఉండటం వలన పన్నులు చెల్లించేవారు నిరుత్సాహపడరు. జిఎస్‌టిఎన్ వల్ల శక్తివంతమైన జిఎస్‌టిని విజయవంతంగా అమలు చేస్తూ భారత్ వ్యాపార రంగం సరళతర దిశలో గొప్ప లాభాలను పొందనుంది. దీనిని అమలు పరచడం వలన వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. దానితో దేశం ఆర్థికంగా ఎదుగుతుంది. ■

తెలంగాణ ప్రాభవం: **హరితహారం**

తెలంగాణకు హరితహారం మూడో ఏట అడుగుపెట్టింది. అనుకూలమైన వాతావరణం ఉండటంతో 40 కోట్ల మొక్కలు నాటాలనే లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నాం. గత రెండేళ్ల అనుభవాల నంచి నేర్చిన పాఠాలతో ఊరూ వాడా జులై పన్నెండు నుంచి మూడో విడత హరితహారంలో పాల్గొంటోంది. **అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత 2015లో ముఖ్యమంత్రి తెలంగాణకు హరితహారానికి శ్రీకారం చుట్టారు. ఏడాదికి 40 కోట్ల మొక్కల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలనేది లక్ష్యం. ఈ భూమిపై 33 శాతం పచ్చదనం ఉంటే ప్రకృతి సమతుల్యం సాధ్యం అన్న సూత్రం ఆధారంగా తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 24 శాతం పచ్చదన్నాన్ని 33 శాతానికి పెంచటమే హరితహారం లక్ష్యం.** క్లైమేట్ రియాలిటీ ప్రాజెక్టు అనే సంస్థ ప్రపంచ వ్యాప్తంగా చేసిన సర్వే ప్రకారం కెనడాలో అత్యధికంగా మనిషికి 8,953 చెట్లుంటే, రష్యాలో 4,461, అమెరికాలో 716, చైనాలో 102 చెట్లు ఉన్నాయి. కానీ భారత దేశంలో మాత్రం మనిషికి సగటున 28 చెట్లు మాత్రమే ఉన్నాయి. దీన్నిబట్టి పర్యావరణ పరంగా మనం ఎంత ప్రమాదంలో ఉన్నామో అర్థం అవుతోంది. పచ్చదనాన్ని పెంచేందుకు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన గొప్ప ప్రయత్నాల్లోనే తెలంగాణకు హరితహారం మూడవ అతిపెద్ద మానవ ప్రయత్నం. గోబి ఎడారి విస్తరణను అడ్డుకునేందుకు చైనా గ్రీన్ వాల్ ఆఫ్ చైనా పేరిట 4, 500 కిలో మీటర్ల పొడుగునా భారీ స్థాయిలో మొక్కల పెంపకాన్ని చేపట్టింది. ఇక బ్రెజిల్ లో అమెజాన్ అడవుల్లో నరికివేసిన చెట్లకు పరిహారంగా కోటి మొక్కల పెంపకాన్ని ఆ దేశం మొదలుపెట్టింది. ఇక మూడోది తెలంగాణ తల్లికి ఆకు పచ్చని హారం వేయాలనే సంకల్పంలోంచి పుట్టిన తెలంగాణకు హరితహారం. 230 కోట్లలో 120 కోట్లను అటవిఏతర ప్రాంతాల్లో నాటాలనే లక్ష్యం. అదే విధంగా అటవీ భూముల్లో 100 కోట్ల మొక్కలు నాటడం, లేదంటే సహజ సిద్ధమైన అటవీ పర్యావరణాన్ని కాపాడుతూ అటవీ విస్తరణకు అవసరమైన మొక్కలు, చెట్ల పునరుత్పత్తి జరిగేలా చూడటం. GHMC, HMDAల పరిధిలో పది కోట్ల మొక్కలు నాటేలా పథకం రూపకల్పన జరిగింది. అదే విధంగా తెలంగాణ వ్యాప్తంగా ప్రతీ యేటా ఒక్కో గ్రామంలో 40 వేల మొక్కలు, ప్రతీ నియోజక వర్గంలో 40 లక్షల మొక్కలు నాటాలనేది ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యం. దీనిలో భాగంగా 2015లో 15.86 కోట్ల మొక్కలు నాటారు. ఆ యేడాది ప్రకృతి పెద్దగా అనుకూలించక పోవటం, వానలు లేకపోవటంతో టార్గెట్‌ను చేరుకోలేక పోయారు. ఇక రెండో యేడాది 2016లో 31.67 కోట్ల మొక్కలను రాష్ట్ర వ్యాప్తంగా నాటారు. ఈ రెండేళ్లలో నాటిన మొక్కల్లో చాలా వరకు పెరిగి పచ్చదనాన్ని పంచుతు న్నాయి. ఈయేడాది 2925 నర్సరీల్లో 42 కోట్ల మొక్కలను అటవీ శాఖతో పాటు గ్రామీణాభివృద్ధి, ఉద్యాన శాఖలు సిద్ధం చేశాయి. ఉపాధి హామీ కూలీలను, నిధులను భాగస్వామ్యం చేస్తూ ముళ్ల కంచెలు, లభ్యత ఉన్న చోట వెదురు గార్డులను ఏర్పాటు చేస్తున్నారు. ఇక ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది రహదారులకు ఇరువైపులా అభివృద్ధి చేస్తున్న ఎవెన్యూ ప్లాంటేషన్ గురించి ఈ పనులకు తగినట్లుగా అటవీ శాఖను ప్రభుత్వం పునర్ వ్యవస్థీకరించింది. మొత్తంమీద పుట్టినప్పుడు ఊయల, చనిపోయినప్పుడు పాడే రెండూ కట్టెతోనే తయారవుతాయి.. దీన్ని బట్టే చెట్టుతో మనిషికున్న బంధం అర్థం అవుతుంది. హరితహారంలో పాల్గొని పచ్చదనం కోసం పాటుపడే వ్యక్తులను, సంస్థలను ప్రోత్సహించేందుకు హరిత మిత్ర అవార్డులను ఈ యేడాది భారీ సంఖ్యలో ప్రకటించారు. 15 కోట్ల రూపాయలతో విభిన్న రంగాల్లో 523 హరిత అవార్డులకు రంగం సిద్ధమైంది. వ్యక్తిగతంగా లక్ష రూపాయలు, మొదలు సంస్థలకు 15 లక్షల రూపాయల దాకా నగదు ప్రోత్సాహకాలున్నాయి. ■

# దర్పణం

**జి.ఎస్.టి. యాప్ సిద్ధం:**



నూతన పన్ను విధానం జి.ఎస్.టి.లో వివిధ రకాల వస్తు సేవలపై ఎంతేసి శాతం పన్ను విధిస్తున్నారో తెలుసుకునేందుకు కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఒక యాప్‌ను ప్రారంభించారు. కేంద్ర ఎక్సైజు, కస్టమ్స్ బోర్డువారి సహకారంతో రూపొందించిన ఈ యాప్ గూగుల్ ప్లేస్టోర్‌లో లభ్యమవుతున్నది. ఒకేరకమైన వస్తు సేవలపై విభిన్న రేట్లు ప్రజలను తికమక పెడుతున్నందున ఈ యాప్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

**కుటుంబాలపై జి.ఎస్.టి. ప్రభావం:**




జి.ఎస్.టి అంటే ఏమిటి అనే చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుండగానే, మధ్యతరగతి వారు తమపై ఏమేరకు భారం పడుతుందోననే ఆందోళనతో సతమత మవుతున్నారు. అలాంటి వారికోసం ఇవిగో వివరాలు: పాలు, పళ్ళు, పప్పు ధాన్యాలు, పిండి, కాఫీ, టీ, బాసుమతి బియ్యం వంటివాటిపై ఎలాంటి పన్నూ లేదు. అయితే ప్యాక్ చేసిన పెరుగు, పన్నీర్, బిస్కట్లు, షాంపూలు, తలక్రీములు, మందులు వంటివి మరింత చౌక అయినాయి. రెగ్యులర్‌గా క్యాబ్ లలో ప్రయాణించే వారికి కొంత ఊరట. పన్ను 06 శాతం నుండి 05 శాతానికి తగ్గింది. డి.టి.హెచ్., కేబుల్ టి.విలపై పన్ను 18 శాతం నుండి 15 శాతానికి తగ్గింది. కొన్ని కళాశాలలు, ఉన్నత విద్యా సంస్థల ఫీజులపై మాత్రం ప్రస్తుతమున్న 15 శాతం పన్ను రేటు, 18 శాతానికి పెరిగింది. ఐదు నక్షత్రాల హోటళ్ళ బిల్లులపై 28 శాతం పన్ను విధిస్తారు. ■

# సమాఖ్య ఆర్థిక సంబంధాల్లో సమతుల్యత

- జయంత్‌రాయ్ చౌదరి

వస్తు సేవల పన్ను




**ఒక వేళ జీఎస్టీ అమలు చేయడంలో వైఫల్యం చెందితే తమకు రావాల్సిన ఆదాయం వృద్ధి చెందక పోతే, దాన్ని భర్తీ చేయడానికి వీలుగా కేంద్రం సెస్సు ద్వారా 50 వేల కోట్ల రూపాయలు వసూలు చేసి రాష్ట్రాలకు పంచి పెట్టడానికీ, వాటి నష్టాలను పూరించాలని కోరుతూ రాష్ట్రాలు గట్టిగా వాదించాయి. జీఎస్టీతో సమస్య ఏమిటంటే, ఇతర పన్నుల లాగానే ఇది కూడా ఆర్థిక వ్యవస్థ తీరుపై ఆధారపడి వుంటుంది.**

రాష్ట్రాలు పన్నులు విధించడానికి తమకున్న రాజ్యాంగపరమైన యోగ్యతను వదులుకోవడం ద్వారా-వస్తు సేవల పన్ను (జీఎస్టీ) విజయవంతం కావడంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాయి. ఒక వేళ జీఎస్టీ అమలు చేయడంలో వైఫల్యం చెందితే తమకు రావాల్సిన ఆదాయం వృద్ధి చెందక పోతే, దాన్ని భర్తీ చేయడానికి వీలుగా కేంద్రం సెస్సు ద్వారా 50 వేల కోట్ల రూపాయలు వసూలు చేసి రాష్ట్రాలకు పంచి పెట్టడానికి వాటి నష్టాలను పూరించాలని కోరుతూ రాష్ట్రాలు గట్టిగా వాదించాయి. దీని వెనుక వున్న ఆలోచన ఏమిటంటే, చమురు ధరల సంక్షోభం లేదా మరోసారి ఆర్థిక మాంద్యం ఏర్పడితే, మన ఆర్థిక వృద్ధి రేటు 7.5-8 శాతానికి మధ్య వుండదు. అనుకున్న విధంగా ఆదాయం పెరగదు. జీఎస్టీతో సమస్య ఏమిటంటే, ఇతర పన్నుల లాగానే ఇది కూడా ఆర్థిక వ్యవస్థ తీరుపై ఆధారపడి వుంటుంది. జీఎస్టీ ద్వారా పన్నుల వ్యవస్థను విస్తరించ వలసి వుంది. పన్నులు, స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ)ల మధ్య నిష్పత్తి ప్రస్తుతమున్న 10 శాతం నుంచి 16 శాతానికి పెరగవలసి వుంది. అయితే, దీన్ని సాధించగలమా? లేదా అన్నది వచ్చే ఏడాదికి గాని స్పష్టం కాదు. ప్రభుత్వం పారిశ్రామిక రంగాల మధ్య జీఎస్టీ ఇతర లావాదేవీలపై నెలకొనే సమన్వయంపై ఇది ఆధారపడి వుంటుంది.

"జీఎస్టీని అమలు చేయడం వల్ల వచ్చే రాబడి పై కొనసాగుతున్న అనిశ్చిత పరిస్థితుల్లో రాష్ట్రాలకు వచ్చే ఆదాయంపై కూడా అనిశ్చితి వుంటుందని" రాష్ట్రాల ఆర్థిక పరిస్థితులపై రిజర్వు బ్యాంకు విడుదల చేసిన నివేదిక పేర్కొంది. మరోవైపు పెరిగి పోతున్న వ్యయాలతో రాష్ట్రాలు సతమతమవుతున్నాయి. ఏడవ వేతన సంఘం సిఫార్సులను అమలు చేయడం వల్ల సిబ్బంది వేతనాల బిల్లు భారంగా మారుతోంది. పంట రుణాలను మాఫీచేస్తామని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఉత్సాహంతో మరో మూడు రాష్ట్రాలు కూడా అదే బాటపట్టాయి.

కేంద్ర రాష్ట్రాల సమస్య ఏమిటంటే, ఇప్పటికే, ఋణ మాఫీ అనే టైమ్ బాంబు మొగుతోంది. భారత్ మరో గ్రీసు దేశంలా మారిపోయే ప్రమాదం వుంది. కేంద్ర రాష్ట్రాల రుణాలన్నింటినీ కలుపుకుంటే భారత్‌లో ప్రజల రుణం (సార్వజనిత రుణం) జీడీపీలో 67 శాతంగా వుంది. జపాన్ మినహా, ఆసియా ఖండం లోని మిగిలిన పెద్ద దేశాలతో పోలిస్తే ఇది అత్యధికంగా వుంది. అన్నీ రాష్ట్రాలూ పంట రుణాలను మాఫీ చేసి,


సెంటర్ ఫర్‌బడ్జెట్, గవర్నెన్స్ అకౌంటబిలిటి (సిబిజిఏ), న్యూఢిల్లీ
E-mail: jrchowdhury@yahoo.com

మళ్ళీ కొత్తగా రుణాలు మంజూరు చేస్తే, కొత్త రుణాలే మూడు లక్షల కోట్ల రూపాయలకు చేరతాయని ఆర్థిక శాఖ అధికార్లు అంచనా వేస్తున్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనైనా ఇటువంటి రుణాలను భరించడం చాలా కష్టం. ఒక సరికొత్త పన్ను వ్యవస్థను (జీఎస్టీ)ని అమలుచేస్తున్న ప్రస్తుత తరుణంలో – రాష్ట్రాల ఆర్థిక పరిస్తితి ఎలా వుంటుందో తెలీదు, ఆర్థిక వృద్ధి పెరుగుతుందా, తగ్గుతుందా తెలీని పరిస్థితులు ప్రమాద కరమని రాష్ట్రాలకు కూడా బాగా తెలుసు. గత ఏడాది 17 రాష్ట్రాల్లో రాష్ట్ర స్థాయి రుణాల నిష్పత్తి జీడిపిలో పెరిగిందని రిజర్వు బ్యాంక్ నివేదిక తెలిపింది. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రాల నికర ఆర్థిక పరిస్తితి క్షీణించిందని... 25 రాష్ట్రాల సమాచారాన్ని పరిశీలిస్తే 2016–17లో స్థూల ద్రవ్యలోటు – జిడిపిల నిష్పత్తి మూడు శాతాన్ని దాట కూడదని 2004–2005లో నిర్ణీయయించి నప్పటికీ ప్రస్తుతం అధిగమించింది. ఇటువంటి పరిస్థితుల్లో సిబ్బంది వేతనాల కోసం అభివృద్ధి పనులవ్యయం కొరకు, పంటరుణాల మాఫీ కోసం, అయ్యే ఖర్చులకు నిధుల ఆవశ్యకతను పూరించ లేని పరిస్థితుల్లో రాష్ట్రాలు– కేంద్రంతో అమీతుమీకి దిగే ప్రమాదముంది.

అయితే, రియల్ ఏస్టేటు, పెట్రోలియం ఉత్పత్తులు, మద్యం తదితరాలపై 45 శాతంగా వున్న పరోక్ష పన్నులు జీఎస్టీ పరిధిలో లేవని, వీటిపై పన్ను విధింపు, పన్నులు పెంచే అధికారం రాష్ట్రాలకు వున్నదని అధికారులు పేర్కొంటున్నారు. ఇటువంటి వస్తువులని జీఎస్టీ మండలి క్రమంగా జీఎస్టీ పరిధిలోకి తీసుకు వస్తుందని జీఎస్టీ బిల్లులో నిర్దేశించారు. అయితే, తమకు కొంత ఆర్థిక స్వేచ్ఛ కావాలని రాష్ట్రాలు కోరే అవకాశముంది. రాష్ట్రాలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కోవడానికి వీలుగా ఈ వస్తువులను తమ అధీనంలో ఉంచుకొనే అవకాశముంది.

ఒకసారి మనం గతం లోకి చూస్తే, రాజ్యాంగ సభలో కేంద్రం–రాష్ట్రాల మధ్య ఆర్థికపరమైన అధికారాల విభజన పై జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్రాలకు మరిన్ని ఆర్థికపరమైన అధికారాలు ఇవ్వాలని పలువురు కాంగ్రెస్ ఎంపీలతో సహా అనేకమంది వాదించారు. అయితే, విపరీతమైన సమాఖ్యతత్వం వల్ల ఒకే భారత్ అనే స్ఫూర్తికి వ్యతిరేకమనే వాదనతో పన్నులు విధించే అధికారాలు, తగిన శాసనాలు చేసే అధికారం కేంద్రానికే వుండాలని నిర్ణయించారు.

జీఎస్టీ అమలు వల్ల కేంద్రం పట్ల అనుకూలవైఖరి స్పష్టమవుతోందని రాజ్యాంగ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు. కొన్ని వస్తువులపై పన్నులను పెంచే అధికారం కోసం రాష్ట్రాలు వదులుకుంటే, తమకు సంబంధించిన ప్రత్యేక సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన నిధులను సమీకరించుకోవడంలో ఇబ్బందులు పడతారని నిపుణులు పేర్కొంటున్నారు. జీఎస్టీలో అనేక నిబంధనలను వ్యతిరేకించిన తమిళనాడు రాష్ట్రం, తమకు వస్తున్న పన్ను రాబడి వల్ల ఎన్నో సామాజిక భద్రతా సంస్కరణలు చేపట్టామని పేర్కొంది. ఆరోగ్యం, విద్యా, తదితర సామాహిక పరిస్థితులను అధిగమించడంలోనే తమిళనాడు అనేక రాష్ట్రాల కంటే ముందంజలో వుంది. ఆర్గనైజేషన్ ఆఫ్ ఎకనామిక్ కొ–ఆపరేషన్ అండ్ డెవలప్ మెంట్ (OECD) దేశాలతో సమానంగా వుంది. ప్రముఖ ఆర్థిక వేత్త జీన్ ద్రుజ్ పేర్కొన్న విధంగా కేరళ తమిళనాడు రాష్ట్రాలు అభివృద్ధి సూచికలో ఉన్నత ర్యాంకులకు దగ్గరగా వున్నాయని వేగవంతమైన అభివృద్ధిలో మిగిలిన రాష్ట్రాలను ఇవి మించిపోయాయని'' అన్నాడు. న్యాయ బద్ధంగా చెప్పాలంటే, జీఎస్టీ సవరణ చట్టంతో పెద్ద సంఖ్యలో వస్తువులపై పన్ను విధించే అధికారం జీఎస్టీ మండలికి దక్కుతుంది. **పన్ను రేట్లను నిర్ణయించే అధికారం, పార్లమెంటు, రాష్ట్రాల శాసన సభలకు కాకుండా జీఎస్టీ సవరణ చట్టం ద్వారా ఏర్పడిన జీఎస్టీ మండలికి లభిస్తుంది.** జీఎస్టీ మండలి లో ఓటింగు అధికారాలు, వాటి వెయిటేజీతో నిమిత్తం లేకుండా, దేశ వ్యాప్తంగా వస్తు సేవలపై పన్ను రేట్లను నిర్ణయించే సర్వోన్నత చట్టబద్ధ సంస్థ జీఎస్టీ



మండలి అవుతుంది. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎన్నుకోబడిన పార్లమెంటు లేదా శాసన సభల సభ్యులకు ఆ హక్కులుండవు. సంక్షిప్తంగా చెప్పాలంటే, జీఎస్టీ మండలి అనేది పౌరులు ఓటర్ల పట్ల నేరుగా ఎటువంటి బాధ్యత లేకుండా ఎంపికైన విద్యావంతుల సూపర్ సంస్థలా పనిచేస్తుంది. జీఎస్టీ ఆమోదం పొందిన తరువాత తమ పరిస్థితి మారిన తరుణంలో పురపాలక సంఘాల వంటి కిందిస్థాయి సంస్థలు ఇపుడు పన్నులను పెంచే మరిన్ని అధికారాలు కలిగివుండడంతో రాష్ట్రాలు కూడా పన్నులు విధిచడానికి కొన్ని అధికారాలను జార విడుచుకో కూడదని భావిస్తాయి.

పురపాలక సంఘాల పరిధిలో ఎంట్రీ ట్యాక్స్, వినోద పన్ను స్టాంప్ డ్యూటీ, మద్యం అమ్మకాలు ఇంధనం, విద్యుత్తు సెస్ వంటివి ఇంకా జీఎస్‌టి పరిధిలోకి రాలేదు. వీటిపై పన్నులను పెంచడం లేదా తగ్గించే అధికారం పురపాలక సంఘాలకు ఉంటుంది. అందువలన పురపాలక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరింత ఆర్థిక స్వాతంత్ర్యం లభించినట్లు అవుతోంది. రాష్ట్రాల పరిస్థితి ఇందుకు భిన్నంగా జీఎస్‌టి మండలి నిర్ణయాలకు అనుగుణంగా నడుచు కోవాల్సి ఉంటుంది. భారత్‌లో ప్రత్యక్ష పన్నులపై అన్ని హక్కులు కేంద్రమే కలిగి వుండడమే కాకుండా, ఇందులో కొంత భాగం రాష్ట్రాలకు ఇస్తుంది. జీఎస్‌టి ద్వారా వచ్చే నిధులలో సగభాగం కేంద్రమే పొందుతుంది. భారత్‌లో పన్నుల విధానం, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాలను భవిష్యత్తులో మన రాజకీయ వ్యవస్థ నిర్ణయిస్తుందని భావించవచ్చు. ■


## ఏజెంట్లు కావలెను

యోజన తెలుగు మాస పత్రిక పంపిణీకి ఆంధ్రప్రదేశ్‌లో కమీషన్ పద్ధతిలో ఏజెంట్‌లు కావలెను. సోల్ సెల్లింగ్ విధానంలో కానీ, జిల్లాల వారీగా కానీ ఏజెంట్‌లు కావలెను.

(ఇది ఉద్యోగ ప్రకటన కాదు)

**వివరాలకు సంప్రదించండి**

ఎడిటర్, **యోజన (తెలుగు),**
హైదరాబాద్.
ఫోన్ 040-27546314
e-mail : yojana_telugu@yahoo.co.in


## అభివృద్ధి మార్గ సూచి:

### జీఎస్‌టి ఆవిష్కారం

దేశ ఆర్థిక వ్యవస్థకు జిఎస్‌టి ఒక అద్భుత సంస్కరణ. ఇంతవరకూ అమలులో ఉన్న పరోక్ష పన్నులన్నింటినీ సమూలంగా ప్రక్షాళన చేసే సంస్కరణ జూలై 01, 2017 నుండి అమలులోకి వచ్చింది. ఈ చరిత్రాత్మక సంఘటనను జూన్ 30 - జూలై 01, 2017 అర్ధరాత్రి పార్లమెంట్‌లో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, లోక్ సభాపతి, కేంద్ర ఆర్థికమంత్రి వంటి హేమాహేమీల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రపతి ఇది జాతికి ఒక కీలక ప్రగతి ప్రేరకమనీ, మార్చ్ 22, 2011న కేంద్ర ఆర్థికమంత్రిగా తాను స్వయంగా ఈ బిల్లును ప్రవేశపెట్టాను కనుక తనకు కూడా వ్యక్తిగతంగా ఎంతో సంతోషాన్ని ఇచ్చే ఘటన అని అన్నారు. ఇంత భారీ సంస్కరణను ప్రవేశపెట్టినపుడు కొన్ని కొన్ని సమస్యలు ప్రారంభంలో ఎదురవ్వడంలో ఆశ్చర్యం లేదని ఆయన అన్నారు. అయితే, దీని విజయం అమలుచేసే యంత్రాంగం సమర్థతపై ఆధారపడి ఉంటుందన్నారు. రానున్న కాలంలో, దీని అమలులోని సమస్యల నుండి పాఠాలు నేర్చుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ తగిన సమాధానాలను కనుగొంటాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ జిఎస్‌టి అమలు దేశ ఆర్థిక చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణిస్తూ ప్రధానమంత్రి జిఎస్‌టిని ఒక సహకార ఫెడరలిజంగా నిర్వచించారు. చాణిక్యుని ప్రస్తావిస్తూ ఎంతటి కష్టతరమైన కార్యాన్నైనా అంకితభావంతో కూడిన నిరంతర కృషి సులభసాధ్యం చేస్తుందని ప్రధాని అన్నారు. సర్దార్ పటేల్ స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన దేశ రాజకీయ సమగ్రతకు కృషి చేశారో, జిఎస్‌టి కూడా అలాగే దేశ ఆర్థిక సమగ్రతకు ఒక పటిష్ట చర్య అని అన్నారు. ఆధునిక పన్ను నిర్వహణను మరింత సులభసాధ్యం చేస్తూ ఈ జిఎస్‌టి అవినీతికి ఆస్కారం లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు ప్రయోజనాన్ని చేకూరుస్తుందని అన్నారు. ఋగ్వేదంలోని ఒక శ్లోకాన్ని ఉటంకిస్తూ ప్రధాని ఉమ్మడి నిశ్చయం, ఉమ్మడి లక్ష్య సాధనకు మార్గం సుగమం చేస్తుందని అన్నారు. స్వాతంత్రానంతరం మన ఆర్థిక వ్యవస్థలో అతి పెద్ద సంస్కరణ అయిన ఈ జిఎస్‌టి ఒకే దేశం-ఒకే పన్ను-ఒకే మార్కెట్ లక్ష్యంతో పూర్తిగా సాంకేతికత ఆధారంగా ప్రజలకు మేలు చేస్తుందని ఆశిద్దాం. ■

# వస్తు సేవల పన్ను (జీ.ఎస్.టీ)

– అనిల్ కుమార్, ఐ.ఎ.ఎస్.



**భారతదేశంలో పరోక్ష పన్ను సంస్కరణలలో చాలా ముఖ్యమైన దశ జీ.ఎస్.టీ. పెద్ద సంఖ్యలో కేంద్ర, రాష్ట్ర పన్నులను ఒకే పన్నుగా మార్పు చేశారు. ఇది పన్నులపై పన్ను పడే ప్రభావాలను తగ్గించి, ఒక సాధారణ జాతీయ మార్కెట్‌కు దారి తీస్తుంది. వినియోగదారులకు, వస్తువులపై మొత్తం పన్ను భారం తగ్గి ఎక్కువ లాభం కలుగుతుంది. తయారీ విధానం నుండి చివర వినియోగం వరకు అన్ని దశలలో విలువ జోడించి ముందు దశలో చెల్లించిన పన్నును మినహాయించుకుని మాత్రమే పన్నును చెల్లించే విధానం.**

ఇది వస్తువుల మరియు సేవల వినియోగంపై గమ్య ఆధారిత పన్ను. తయారీ విధానం నుండి చివర వినియోగం వరకు అన్ని దశలలో విలువ జోడించి ముందు దశలో చెల్లించిన పన్నును మినహాయించుకుని మాత్రమే పన్నును చెల్లించే విధానం. క్లుప్తంగా చెప్పాలంటే, పన్ను భారం చివరికి వినియోగదారుడే భరించవలసి ఉంటుంది.

జీ.ఎస్.టీ., వినియోగ స్థలంపై అధికార పరిధిని కలిగి ఉంటుంది. కనుక దీనిని సరఫరా ప్రదేశంగా కూడా పిలుస్తారు.

**జీ.ఎస్.టీ., ఈ క్రింది పన్నులను భర్తీ చేస్తోంది**

### I. కేంద్ర ప్రభుత్వ పన్నులు

1. సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ.
2. ఎక్సైజ్ సుంకాలు (ఔషధాలు, సబ్బులు, షాంపులు, తదితర వస్తువుల తయారీ).
3. ఎక్సైజ్ అదనపు ప్రయోజనాలు (ప్రత్యేక ప్రాముఖ్యత యొక్క వస్తువులు).
4. ఎక్సైజ్ అదనపు వ్యయాలు (వస్త్రాలు మరియు వస్త్ర ఉత్పత్తులు).
5. కస్టమ్స్ అదనపు విధులు (సాధారణంగా సి.వి.డి. అని పిలుస్తారు).
6. కస్టమ్స్ ప్రత్యేక అదనపు డ్యూటీ (ఎస్.ఏ.డి)
7. సర్వీస్ టాక్స్.
8. సెంట్రల్ సర్‌చార్జీలు, సెస్సులు.

### II. రాష్ట్ర ప్రభుత్వ పన్నులు

1. రాష్ట్ర విలువ ఆధారిత పన్ను.
2. సెంట్రల్ సేల్స్ టాక్స్.
3. లగ్జరీ టాక్స్.
4. ఎంట్రీ టాక్స్.
5. వినోద పన్ను (స్థానికంగా విధించినప్పుడు తప్ప).
6. ప్రకటనలపై పన్నులు.
7. కొనుగోలు పన్ను.
8. లాటరీలు, బెట్టింగ్ మరియు జూదంలపై పన్నులు.
9. సరుకులు మరియు సేవలు సరఫరా చేయడానికి రాష్ట్రాలు ఇప్పటి వరకు విధించిన సెస్సులు, సర్‌చార్జీలు.

కేంద్రం, రాష్ట్రాలు మరియు స్థానిక సంస్థల ద్వారా పన్ను విధింపులు, సెస్సులు మరియు సర్‌చార్జీలపై జీ.ఎస్.టీ. కౌన్సిల్ పరిధిలోకి రాగల పన్నులను జీ.ఎస్.టీ. మండలి కేంద్రానికి మరియు రాష్ట్రాలకు సిఫార్సులు చేసింది.

కేంద్ర, రాష్ట్ర మరియు స్థానిక సంస్థల పరిధిలోకి రాగల లెవీ పన్నులను జీ.ఎస్.టీ.

కమీషనర్, వాణిజ్య పన్నుల శాఖ, తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్.
E-mail: cct@tgct.gov.in

పరిధిలోకి తీసుకురావడానికి గల అవకాశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఈ కింది అంశాలను పరిగణలోకి తీసుకున్నారు.

1. వస్తువులు, సేవల సరఫరాపై, పన్నులు లేదా లెవీలు ప్రధానంగా పరోక్ష పన్నుల స్వభావంతో ఉండాలి.
2. పన్నులు లేదా లెవీలు లావాదేవీల మొత్తంలో భాగంగా ఉండాలి. ఇది దిగుమతి లేదా ఉత్పత్తి చివరలో ఇతర వస్తువులు సేవల సంశ్లేషణతో ప్రారంభమవుతుంది.
3. రాష్ట్రాల మధ్య మరియు రాష్ట్రం లోపల ట్యాక్స్ క్రెడిట్ సులువుగా జరగాలి. వస్తు సేవలను సరఫరాకు ప్రత్యేకంగా లేని పన్నులు, లెవీలు, ఫీజులు జీ.ఎస్.టీ. కింద ఉండకూడదు.
4. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలి.

**జీ.ఎస్.టీ. పరిధిలోనికి రాని వస్తు సేవలు**

1. మానవ వినియోగ అల్కహాల్.
2. పెట్రోలియం గ్యాస్ పెట్రోలియం క్రూడ్, మోటర్ స్పిరిట్ (పెట్రోల్).
3. హై స్పీడ్ డీజిల్.
4. సహజ వాయువు.
5. ఏవియేషన్ టర్బైన్ ఇంధనం, విద్యుత్.

పైన ఉన్న వస్తువుల విషయంలో ప్రస్తుత పన్ను విధానం (వ్యాట్, సెంట్రల్ ఎక్సైజ్ కొనసాగుతుంది.

పొగాకు, పొగాకు ఉత్పత్తులపై పన్ను జీ.ఎస్.టీ పరిధిలో ఉంటుంది. పైగా ఈ ఉత్పత్తులపై సెంట్రల్ ఎక్సైజ్ సుంకం విధించే అధికారం కేంద్రానికి ఉంటుంది. ఇది ఒక ద్వంద్వ జీ.ఎస్.టీ. కేంద్రం, రాష్ట్రాలు వస్తు సేవల సరఫరాపై సెంట్రల్ జీ.ఎస్.టీ (సి.జీ.ఎస్.టీ) రాష్ట్ర జీఎస్టి (ఎస్.జీఎస్టి) విధిస్తాయి. అదేవిధంగా సమీకృత జీ.ఎస్.టీ (ఐ.జీ.ఎస్.టీ) వస్తు సేవల ప్రతి అంతర్ రాష్ట్ర సరఫరాపై కేంద్రం విధించడం జరుగుతుంది.

భారతదేశం ఒక సమాఖ్య దేశం, ఇక్కడ కేంద్రం మరియు రాష్ట్రాలు తగిన చట్టాల ద్వారా పన్నులను విధించి మరియు సేకరించే అధికారాలను కలిగివున్నాయి. రాజ్యాంగంలో సూచించిన అధికారాల విభజన ప్రకారం వనరులను పెంపొందించాల్సిన అవస రమున్న ప్రభుత్వ రంగాలలో రెండింటికీ ప్రత్యేకమైన బాధ్యతలు వున్నాయి. అందు వలన ఆర్థిక సమాఖ్య, ద్వంద్వ జీ.ఎస్.టీ., రాజ్యాంగ అవసరాలకై ఏర్పాటు చేశారు.

ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల మధ్య ఉన్న ఆర్థిక అధికారాలు రాజ్యాంగంలో స్పష్టంగా విభజించబడ్డాయి. సరుకుల అమ్మకంపై పన్నును విధించే అధికారాలు, వస్తువుల తయారీకి (మానవ వినియోగ అల్కాహాల్ నార్కోటిక్స్ తదితరాలు మినహా) సంబంధించిన పన్నులు విధించడానికి కేంద్రం అధికారం కలిగి ఉంది. ఇంటర్ స్టేట్ అమ్మకాల విషయంలో, కేంద్రం పన్నును (సెంట్రల్ సేల్స్ టాక్స్) విధించే అధికారం కలిగి ఉంది. కానీ పన్నులను పూర్తిగా రాష్ట్రాలే సేకరిస్తాయి. సేవలపై సర్వీస్ టాక్స్ విధించడానికి అధికారం కేంద్రానికి వుంది.

రాజ్యాంగంలోని జీ.ఎస్.టీ యొక్క సవరణలను ప్రవేశపెట్టడం, అదే సమయంలో కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు పన్ను విధించడం మరియు సేకరించడం కోసం సాధికారత కల్పించడానికి, భారత రాజ్యాంగం (101 సవరణ చట్టం) 2016, ఆర్టికల్ 246 ఏ ప్రకారం, కేంద్రం మరియు రాష్ట్రాలకు జీ.ఎస్.టీ సేకరించేందుకు అధికారాన్ని కల్పించింది.

మినహాయింపబడిన వస్తు సేవలు, జీ.ఎస్.టీ యొక్క పరిధి బయట ఉన్న వస్తువులు, సూచించిన ప్రవేశ పరిధుల క్రింద ఉన్న లావాదేవీలకు మినహా సరుకుల మరియు సేవల యొక్క ప్రతి లావాదేవీలో సెంట్రల్ జీ.ఎస్.టీ మరియు స్టేట్ జీ.ఎస్.టీలు ఏకకాలంలో విధించవచ్చు. CENVATలతో కూడిన వస్తువుల విలువపై విధించిన మొత్తంపై రాష్ట్ర విలువ ఆధారిత పన్ను విధించడం కాకుండా ఇద్దరూ ఒకే ధర లేదా విలువపై పన్ను విధించడం జరుగుతుంది. దేశంలో సరఫరాదారు మరియు గ్రహీత యొక్క స్థానం సి.జీ.ఎస్.టీ యొక్క ఉద్దేశ్యంతో మినహాయింపు అయినప్పటికీ, సరఫరాదారు మరియు గ్రహీత ఇద్దరూ కూడా రాష్ట్రంలో ఉన్నప్పుడే ఎస్.జీ.ఎస్.టీ విధించడం జరుగుతుంది.

ఉదాహరణకు 1. సి.జీ.ఎస్.టీ రేటు 15 శాతం మరియు ఎస్.జీ.ఎస్.టీ 15 శాతం అని అనుకున్నట్లైతే, ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు కర్మాగారాలు ఉక్కు కడ్డీలు మరియు రాడ్లను అదే రాష్ట్రం లోపల ఉన్న ఒక నిర్మాణ సంస్థకు సుమారు 100 రూపాయల వస్తువులను సరఫరా చేస్తున్నప్పుడు, డీలర్ వస్తువుల యొక్క ప్రాథమిక ధర రూ. 100 లకు అదనంగా సి.జీ.ఎస్.టీ రూ. 15 మరియు ఎస్.జీ.ఎస్.టీ రూ. 15 ఛార్జ్ చేయాల్సి ఉంటుంది. వస్తువుల ప్రాథమిక ధరలకు అదనంగా డీలర్ సి.జీ.ఎస్.టీ భాగాన్ని కేంద్ర ప్రభుత్వ ఖాతాలోకి డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఎస్.జీ.ఎస్.టీ భాగం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల ఖాతాలోకి డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అతను వాస్తవానికి సి.జీ.ఎస్.టీ లేదా ఎస్.జీ.ఎస్.టీ (రూ. 15 + రూ 15) రూ. 30 నగదు రూపంలో చెల్లించక తన కొనుగోళ్లకు చెల్లించిన సి.జీ.ఎస్.టీ లేదా ఎస్.జీ.ఎస్.టీ క్రెడిట్‌ను (Inputs) ఉపయోగించుకోవచ్చు. తన కొనుగోళ్లకు చెల్లించిన సి.జీ.ఎస్.టీ క్రెడిట్‌ను సి.జీ.ఎస్.టీ చెల్లించడం కోసం

*తరువాయి 31వ పేజీలో...*



# విజ్ఞాన విపంచి

## ప్రాతూరి పోతయ్య శర్మ

1) సరస్వతి అనే 'గేలాక్సీల సూపర్ క్లస్టర్' (నక్షత్రాల గుంపు)ని ఇటీవల కనుగొన్న దేవరు ?
   ఎ) ఇంటర్ – యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ & ఆస్ట్రో ఫిజిక్స్, పూణే
   బి) ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్సు ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్
   సి) NIT, జెంషెడ్ పూర్ ; న్యూమాన్ కాలేజీ, తోడుపు ఝ
   డి) పై సంస్థలకి చెందిన ఖగోళ విజ్ఞా న శాస్త్ర వేత్తల టీం యొక్క సంయుక్త కృషి (ఇందులో జోయ్ దీప్ బాగ్చి & శిశిర్ సంఖ్యయన్ బాగా కృషి చేశారు )

2) నూతన చీఫ్ ఎలక్షన్ కమీషనర్ అఫ్ ఇండియా ఎవరు (ఇటీవల నియమించబడ్డారు) ?
   ఎ) నసీం జైది బి) అచల్ కుమార్ జోతి
   సి) సుకుమార్ సేన్ డి) పేరి శాస్త్రి

3) మక్కాబియా గేమ్స్‌ని ఇజ్రాయెల్ దేశంలో ఏమని పిలుస్తారు?
   ఎ) జ్యూయిష్ ఒలింపిక్స్ బి) ఏషియన్ గేమ్స్
   సి) వార్ గేమ్స్ డి) యూత్ గేమ్స్

4) QRSAM వివరాలేవీ ?
   ఎ) క్విక్ రియాక్షన్ సర్‌ఫేస్–టు–ఎయిర్ మిస్సైల్ (QRSAM)
   బి) దీన్ని చండిపూర్, ఓడిశా నుండి విజయవంతంగా ప్రయోగించారు
   సి) ప్రస్తుతం ఉన్న ఆకాష్ షార్ట్ రేంజ్ మిస్సైల్ (SAM) స్థానంలో దీన్ని రక్షణ శాఖ వినియోగిస్తుంది డి) పైవన్నీ

5) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాయనున్న పుస్తకంలో యూత్ / విద్యార్థులకు సంబంధించిన ఏ అంశాలు ఉండబోతున్నాయి ?
   ఎ) క్లాసు X & క్లాసు XII పరీక్షలు రాసే వారి గురించి
   బి) పరీక్షల స్ట్రెస్ / ఒత్తిడి ఎలా అధిగమించాలి, మనసు ఎలా ప్రశాంతంగా ఉంచుకోవాలి, పరీక్షలు అయ్యాక విద్యార్థులు ఏమి చెయ్యాలి
   సి) 'మన్ కి బాత్' ప్రోగ్రాంలోని కొన్ని అంశాలు దీనికి 'బేస్' గా ఉండవచ్చును
   డి) పైవన్నీ

6) 'హర్ హాత్ మే ఏక్ కితాబ్' (ప్రతి చేతిలో ఒక పుస్తకం) స్కీంను ఎవరు ప్రవేశ పెట్టారు? వివరాలేవీ?
   ఎ) నేషనల్ బుక్ ట్రస్ట్ (NBT)
   బి) చిన్న పిల్లల కోసం పుస్తకాలు కొనేందుకు ఈ పథకం కింద ప్రతి ఒక్కరు కొంత డొనేషన్ ఇవ్వవచ్చును
   సి) 6 నుండి 12 సంవత్సరాల మధ్య వయస్సు పిల్లలకు సంబంధించిన పుస్తకాలు NBT లో ఉన్నాయి డి) పైవన్నీ

7) ఇటీవల విడుదల చేసిన 'ఏకరేజ్ లైసెన్సింగ్ పాలసీ' & 'నేషనల్ డేటా రిపాజిటరి' వేటికి సంబంధించినవి ?
   ఎ) టెలికాం సెక్టార్
   బి) భారత దేశంలో హైడ్రోకార్బన్ల వెలికి తీత & ఉత్పత్తుల పరిశ్రమ
   సి) రైల్వే రవాణా డి) పౌర విమానయానం

8) ఇజ్రాయెల్ దేశంలో, ఇటీవల భారత ప్రధాన మంత్రి సందర్శించిన ప్రదేశాలు ఏవి ?
   ఎ) 'హైఫా'
   బి) చారిత్రాత్మక కింగ్ డేవిడ్ హోటల్ (ఇక్కడ బస చేశారు కూడా)
   సి) జెరూసలేంలో ఉన్న ' యాడ్ వాషెం'
   డి) పైవన్నీ

9) జూలై 2017లో హామ్‌బెర్గ్, జర్మనీలో నిర్వహించిన సమావేశం ఏది ?
   ఎ) G-8 బి) G-20
   సి) సార్క్ డి) OPEC

10) 'హీరో అఫ్ హైఫా' (Haifa) అని ఎవర్ని అంటారు?
   ఎ) సాగత్ సింగ్
   బి) మేజర్ ఠాకూర్ దళ్ పత్ సింగ్ MC (మిలిటరీ క్రాస్) [ఈయన 1918 శీతాకాలంలో (మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో) ఒట్టామన్ ఫోర్సెస్ (మిలిటరీ దళాల) హస్తాల నుండి హైఫా (ఇజ్రాయెల్) నగరాన్ని విడిపించారు . ప్రతి ఏటా సెప్టెంబర్ 23ని హైఫా దినోత్సవంగా జరుపుతారు.]
   సి) అనూప్ సింగ్
   డి) అమన్ సింగ్ బహదూర్

11) వోల్గా బీచ్ (సముద్రపు ఒడ్డు) ఎక్కడుంది ?
   ఎ) జర్మనీ బి) హైఫా నగరం, ఇజ్రాయెల్
   సి) మాస్కో, రష్యా డి) ఇటలీ

12) సిక్కిం–భూటాన్ – టిబెట్ ట్రై జంక్షన్ వివరాలేవీ?
   ఎ) జోంచేరి రిడ్జ్ దగ్గరున్న 'డోక్లా' ప్రదేశంలో చైనా మిలిటరీ ట్రూప్ రోడ్డు నిర్మించ ప్రయత్నించింది. (ఇది భూటాన్‌కి చెందిన ప్రాంతం)
   బి) డోక్లాం ఏరియా ఇందులో ఉంది
   సి) 1890 నాటి బ్రిటిష్ కాలపు ఒప్పందం ప్రకారం సిక్కిం – భూటాన్‌ల మధ్య సరిహద్దును నిర్ధారించారు. ఇక్కడ రోడ్డు నిర్మిస్తే, ఛుంబి లోయ చేరటానికి చైనా వారికి సులభం అవుతుంది. ఇక్కడ నుంచి ఈశాన్యంలో ఉన్న 'చికెన్స్ నెక్' అనే భూభాగం చాలా దగ్గర
   డి) పైవన్నీ

13) ఎకనామిక్ సర్వే రిపోర్ట్ , మొదటి వాల్యూం లో 'బాడ్ బ్యాంక్' & 'యూనివర్సల్ బేసిక్ ఇన్ కం' అనే రెండు కొత్త ప్రతిపాదనలు కనిపించాయి. ఈ రిపోర్ట్ యొక్క రెండవ వాల్యూంలో ఏ అంశాలు ఉండబోతున్నాయి ?
   ఎ) డిమానిటైజేషన్ గురించిన డేటా
   బి) వ్యవసాయ / రైతు ఋణ మాఫీ
   సి) మానిటరీ పాలసీ కమిటీ బీ ఫిస్కల్ పాలసీ
   డి) పైవన్నీ

14) నేషనల్ మల్టీ కమోడిటీస్ ఎక్స్చేంజి (NMCE), ఇండియన్ కమోడిటీస్ ఎక్స్చేంజి (ICEX)తో కలిసిపోతుంది. వీటిలో షేర్ హోల్డర్స్ ఎవరు?
   ఎ) MMTC
   బి) ఇండియన్ పోటాష్ బీ క్రిభ్ కో
   సి) ఇండియా బుల్స్ ; సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ; పంజాబ్ నేషనల్ బ్యాంకు
   డి) పైవన్నీ

15) మే 31, 2017 నాటికి భారత దేశంలో 16,59,965 రిజిస్టర్డ్ కంపెనీలు ఉన్నాయి. వీటిలో 13,22,175 కంపెనీలు పనిస్తున్నాయి. కొన్ని పనిచెయ్యని కంపెనీలు ఉన్నాయి. ఈ సందర్భంగా 'షెల్' కంపెనీలు అనే మాట వినిపిస్తోంది. 'షెల్ కంపెనీ' అంటే ఏవిటి ?
   ఎ) డొల్ల కంపెనీలు (పేరుకి మాత్రమే కాగితాలపై ఉంటాయి )
   బి) బాగా పనిచేస్తున్న కంపెనీలు
   సి) బాగా పాత కంపెనీలు
   డి) ఇవేవి కావు

16) రాగులు ( ఫింగర్ మిల్లెట్ ) ప్రత్యేకతలు ఏవి?
   ఎ) క్రీస్తు పూర్వం 3000 సంవత్సరాల క్రితం పశ్చిమ ఉగాండా & ఇథియోపియా హై

లాండ్స్ నుండి భారత దేశానికి వచ్చిందంటారు

బి) ఎలాంటి కరువు నైనా తట్టు కోగలదు. బీద వారికి ప్రధాన ఆహారమైన రాగులలో ఉండే 'లో గ్లైసెమిక్ ఇండెక్స్' వల్ల చక్కెర వ్యాధి గ్రస్తులకు చక్కని ఆహారంగా పనికొస్తుంది

సి) ఇటీవల బెంగళూరులోని సైంటిస్ట్ లు దీని జేనోం సీక్వెన్స్ (జన్యువుల వరుస క్రమం ) కనుగొన్నారు డి) పైవన్నీ

17) వెస్ట్ బ్యాంకు సిటీ అయిన 'హెబ్రాన్' తన ప్రాచీనత ఉనికిని కోల్పోయే డేంజర్ లిస్టులో ఉందని ఏ సంస్థ ప్రకటించింది?

ఎ) ILO బి) UNESCO

సి) FAO డి) WTO

18) భాస్కరాచార్య శాటిలైట్ అప్లికేషన్స్ సెంటర్ & జియో ఇన్ఫర్మాటిక్స్ ఎక్కడుంది ?

ఎ) బెంగళూరు బి) గాంధీనగర్, గుజరాత్

సి) శ్రీహరి కోట డి) హసన్

19) 'స్వయం ప్రభ' దేనికి సంబంధించినది ?

ఎ) IIT-PAL మాడ్యూల్‌లో డైరెక్ట్ టు హోం (DTH) ద్వారా ఇంటి వద్దనే TVలో, 9 నుండి 12 తరగతి వరకు చదివే విద్యార్థులు పాఠాలు నేర్చుకుని పోటీ పరీక్షలు రాయటానికి

బి) LED బల్బ్

సి) సెల్ ఫోన్ డి) ఇవేవి కావు

20) నాన్ – గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్ (NGOs)ల సులభతర రెగ్యులేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ అధ్యక్షులు ఎవరు ?

ఎ) ఊర్జిత్ పటేల్ బి) S.విజయ్ కుమార్

సి) S.S. ముంద్ర డి) R.గాంధీ

21) ఇండియా INX ఎమిటి?

ఎ) ఇది బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి వారి అనుబంధ కంపెనీ

బి) ఇందులో 'ఇండెక్స్ డెరివేటింగ్' మీద వ్యాపార లావాదేవీలు కొనసాగుతుంటాయి

సి) దీన్ని GIFT సిటీ, గుజరాత్‌లో ఏర్పాటు చేశారు డి) పైవన్నీ

22) GIFT సిటీ వివరాలేవీ ?

ఎ) గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్సు టెక్ – సిటీని సబర్మతి నది ఒడ్డున, గాంధీనగర్‌కి దగ్గరలో గుజరాత్‌లో నిర్మించారు

బి) 886 ఎకరాల విస్తీర్ణంలో ఉంది.

సి) దేశీయ కంపెనీలు, సరైన స్థలం దొరకక బాధపడుతున్నాయి. మెట్రో నగరాలలో మౌలిక వసతుల కొరత ఉంది. ఈ రెండింటిని అధిగమించటానికి, గిఫ్ట్ సిటీ నిర్మించారు డి) పైవన్నీ

23) UNESCO ఇటీవల ఎరిత్రియా దేశ రాజధానికి 'హెరిటేజ్' ట్యాగ్ అందించింది. ఎరిత్రియా రాజధాని ఏది ?

ఎ) ఆస్థానా బి) అస్మారా

సి) కాబుల్ డి) మాస్కో

24) 'సిటీ ఆఫ్ డ్రీం' & 'పిక్కోలా రోమా' లేక 'లిటిల్ రోమ్' అని ఏ నగరాన్ని అంటారు ?

ఎ) సెయింట్ పీటర్స్ బెర్గ్

బి) ఎరిత్రియా దేశ రాజధాని 'అస్మారా'కు గల ఇతర పేర్లు ఇవి

సి) బెర్లిన్ డి) లండన్

25) 'హొగ్జిల్' వివరాలేవీ ?

ఎ) హొగ్జిల్, క్వింఘై – టిబెట్ పీఠ్ పీఠభూమిలో ఉన్న నేచర్ రిజర్వ్ ఇది

బి) ఇక్కడ 200 రకాల జంతువులున్నాయి . వీటిల్లో టిబెటన్ అన్టేలోప్ (జింక) ప్రధానమైనది

సి) దీని విస్తీర్ణం 45,000 చదరపు కిలోమీటర్లు

డి) పైవన్నీ (ఇటీవల దీనికి UNESCO గుర్తింపు లభించింది)

26) వెల్లోర్ (తమిళనాడు) తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?

ఎ) క్రీస్తు శకం 1806 బి) 1857

సి) 1909 డి) 1927

27) అట్లాంటిక్ & పసిఫిక్ మహా సముద్రాలను కలిపే 'నార్త్ వెస్ట్ పాస్సేజ్'ని వెతుక్కుంటూ 170 క్రితం వెళ్ళిన ఓడల పేర్లేవి ?

ఎ) HMS ఎరేబస్ & HMS టెర్రర్ (కింగ్ విలియం దీవి తీరానికి దగ్గరలో ఉన్న విక్టోరియా జలసంధిలో 170 ఏళ్ల క్రితం ఈ ఓడలకు చెందిన వారు ప్రాణాలు కోల్పోయారు)

బి) HMS బీగల్ సి) USS హెర్మజ్

డి) ఇవేవి కావు

28) గోమిర వుడెన్ మాస్క్ లు ఎక్కడ తయారు చేస్తారు?

ఎ) ఖుష్ మండి బ్లాక్, ఉత్తర దీనాజ్ పూర్ జిల్లా, పశ్చిమ బెంగాల్

బి) జమ్మూ & కాశ్మీర్

సి) అరుణాచల్ ప్రదేశ్ డి) కేరళ

29) UNESCOలోని వరల్డ్ హెరిటేజ్ కమిటీ అహ్మదాబాద్ కి 'వరల్డ్ హెరిటేజ్ సిటీ' గుర్తింపు ఇచ్చింది. ఈ నగరాన్ని క్రీ.శ. 15 వ శతాబ్దంలో ఎవరు నిర్మించారు ?

ఎ) కులీ కుతుబ్ షా బి) సుల్తాన్ అహ్మద్ షా

సి) అల్లా ఉద్దీన్ ఖిల్జీ డి) ఇబ్రహీం లోడి

30) భారతదేశ వ్యాప్తంగా టోటల్ ఫెర్టిలిటీ రేట్ (TFR) తగ్గినప్పటికీ, 12 రాష్ట్రాలలో ఒక మహిళకు 2.1 పిల్లలు (TFR కన్న ఎక్కువగా) ఉన్నట్లు తెల్సింది. కాని ఏ రాష్ట్రాలలో TFR 2.1 కన్నా పడిపోయింది ?

ఎ) కేరళ బి) తమిళనాడు

సి) కర్ణాటక డి) పైవన్నీ

31) భారత దేశ జనాభాలో 55 శాతం మంది జనాభా ఏ రాష్ట్రాలలో ఉన్నారు ?

ఎ) బీహార్, జార్ఖండ్ బి) మధ్య ప్రదేశ్

సి) రాజస్థాన్ & ఉత్తర ప్రదేశ్ డి) పైవన్నీ

32) జూలై 11 ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా UNO 2017 సంవత్సరపు థీమ్ ఏమని ప్రకటించింది ?

ఎ) ఫ్యామిలీ ప్లానింగ్‌కి యాక్సెస్ (అందుబాటులో కుటుంబ నియంత్రణ సౌకర్యాలు )

బి) టూరిజం సి) అందరికీ ఇళ్ళు

డి) అందరికీ ఆరోగ్యం

33) UN ప్రొజెక్షన్స్ ప్రకారం ఏ సంవత్సరం నాటికీ భారత దేశ జనాభా, చైనా దేశ జనాభాను మించి పోతుంది?

ఎ) 2024 బి) 2030

సి) 2040 డి) ఇవేవి కావు

34) బంగాళా ఖాతంలో చెన్నై దగ్గర నిర్వహించే మలబార్ ఎక్సర్ సైజ్ 2017లో పాల్గొనే దేశాలు ఏవి?

ఎ) USA బి) ఇండియా

సి) జపాన్ డి) పైవన్నీ

35) దక్షిణ పసిఫిక్‌లో ఉన్న 'పాలినేషియా' ట్రయాంగిల్ (తపుతా ప్యూటీ)లో మానవులు సెటిల్ అయ్యారు. దీనికి UNESCO హెరిటేజ్ గుర్తింపు లభించింది. ఇటీవల UNESCO వార్షిక సమావేశం ఎక్కడ నిర్వహించారు?

ఎ) జెనీవా బి) క్రాకో, పోలాండ్

సి) డబ్లిన్ డి) జోహన్నాస్ బెర్గ్

36) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్?

(ప్రదేశాలు: అవి ఉన్న దేశాలు)

ఎ) ఓకినో షిమా ల్యాండ్ మాస్ : జపాన్

బి) లేక్ డిస్ట్రిక్ట్ : బ్రిటన్

సి) వోలా గో వార్ఫ్: రియో డి జేనేరియో, బ్రెజిల్

డి) పైవన్నీ

37) భారత దేశం వారు'డోకాలా' అనే పేరుతో పిలుస్తారు. దీన్ని భూటాన్ వారు 'డోకా లాం' అంటారు. చైనా వాళ్ళు ఈ ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?

ఎ) డోంగ్ లాంగ్ ప్రాంతం

బి) ద్రాస్ సి) పుల్వారా డి) సియాచిన్

38) ఏ అంశాలలో భారతదేశ పెర్ఫార్మేన్స్, ఇతర దేశాల కన్నా తక్కువగా ఉంది, వరల్డ్ బ్యాంకు ప్రకారం?

ఎ) కన్‌స్ట్రక్షన్ పర్మిట్‌ల డీలింగ్‌లో

బి) ప్రాపర్టీ రిజిస్ట్రేషన్, పన్నుల చెల్లింపు; సరిహద్దుల గుండా వ్యాపారం; ఒప్పందాల అమలు; దివాలాను పరిష్కరించటంలో

సి) స్టార్టింగ్ బిజినెసెస్ డి) పైవన్నీ

39) G–20లో సభ్యత్వం ఉన్నవన్నీ దాదాపు అన్నీ దేశాలే. కానీ ఇందులో దేశం గాని ఏ సంస్థ కి కూడా సభ్యత్వం ఉంది ?

ఎ) సార్క్ బి) ఆసియన్

సి) యురోపియన్ యూనియన్ డి) నాటో

40) స్వాల్ బార్డ్ ప్రాంతం మీద నార్వేకి సర్వ హక్కులు ఉన్నాయని తెలిపే పారిస్ ఒప్పందం మీద ఎప్పుడు ఐరోపా దేశాలు సంతకాలు చేశాయి?

ఎ) 1920 బి) 1966 సి) 1945 డి) 1919

41) మిషనరీస్ అఫ్ ఛారిటీ వారికి మదర్‌థెరెసా ధరించిన బ్లూ బోర్డర్ చీరపై మేధో సంపత్తి హక్కులు ఎప్పటి నుండి ఇచ్చారు?

ఎ) 1991 బి) సెప్టెంబర్ 4, 2016

సి) 1985 డి) 2001

42) 59 మంది MLAలు ఉన్న నాగాలాండ్ రాష్ట్రానికి గవర్నర్ ఎవరు ?

ఎ) T.R. జెలియాంగ్ బి) P.B. ఆచార్య

సి) S. లీజీట్సు డి) కత్వాన్ సింగ్ సోలంకి

43) క్రీస్తు శకం 19వ శతాబ్దంలో లాహోర్ రాజధానిగా చేసుకుని పరిపాలన చేసిన మహారాజా రంజిత్ సింగ్ కొడుకు పేరు?

ఎ) సతీందర్ సర్ తాజ్ బి) దులీప్ సింగ్

సి) కవిరాజ్ డి) గులాబ్ సింగ్

44) 'ఉడాన్ స్కీం' ఏ రంగ వ్యాపారానికి సంబంధించినది?

ఎ) నౌకా యానం బి) పౌర విమానయానం

సి) పౌర సరఫరాలు డి) బాలికల విద్య

45) QIP పద్ధతి ద్వారా ఆంధ్రా బ్యాంకు ఎంత ధనం సేకరించ తలచినది? (రూ. కోట్లలో)

ఎ) 1000 బి) 500 సి) 1500 డి) 2000

46) 'ప్రగతి' (PRAGATI) ఏమిటి?

ఎ) ప్రోయాక్టివ్ & టైమ్లీ ఇంప్లిమెంటేషన్

బి) ఒక విమానం పేరు

సి) ఒక షిప్ పేరు డి) ఒక వీధి పేరు

47) క్రిప్టో కరెన్సీ (బిట్ కాయిన్స్) ఏ సంస్థ నియంత్రణ లోకి వస్తాయి అనుకుంటున్నారు ?

ఎ) SEBI బి) RBI

సి) IRDAI డి) PFRDA

48) 'పైగా' సమాధులు హైదరాబాద్‌లో ఉన్నాయి . 'పైగా' అనే పదానికి అర్థంగా హోదా / గొప్పతనం అని చెప్పవచ్చును. ఈ పదం పర్షియా భాష నుండి వచ్చింది. రెండవ నిజాం ఎవరికి 'పైగా' అనే బిరుదు ఇచ్చాడు?

ఎ) హుస్సేన్ – ఉన్ – నిసా బేగం

బి) అబుల్ ఫతే ఖాన్ తే గ్ జంగ్

సి) నవాబ్ బషీర్ – ఉద్ – దౌలా

డి) ఫ్రక్రుద్దీన్ ఖాన్

49) నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) ఆదేశాల ప్రకారం హరిద్వార్ నుండి 'ఉన్నావో' వరకు గంగా నది ప్రవహించే చోట ఏ పనులు నిషేధం? వివరాలేవీ ?

ఎ) గంగా నది ఒడ్డు అంచు నుండి 100 మీటర్ల లోపు వరకు 'నో డెవలప్ మెంట్ జోన్'గా ప్రకటించారు

బి) గంగా నది ఒడ్డు నుండి 500 మీటర్ల లోపు ఎవరూ చెత్త పారబొయ్య కూడదు. అలాచేస్తే పర్యావరణ నష్ట పరిహారం గా రు.50,000 చెల్లించాలి.

సి) కాన్పూర్‌లో జాజ్ మౌవ్ వద్ద ఉన్న తోళ్ళ పరిశ్రమను తరలించాలి. డి) పైవన్నీ

50) ఇండియా – చైనా సరిహద్దు రేఖ పొడవు ఎంత?

ఎ) 409 6 కి.మి.

బి) సుమారు 3,488 కిలో మీటర్లు [లైన్ అఫ్ యాక్చువల్ కంట్రోల్ ( LAC) ప్రకారం]

సి) 2488 కి.మి. డి) 1500 కి.మి.

51) క్రిప్టో కరెన్సీ లేక బిట్ కాయిన్స్‌కు ఏ దేశం వాళ్ళు ఏ రకమైన వర్గీకరణ ఇచ్చారు ?

ఎ) ఆస్ట్రేలియా : 'ప్రాపర్టీ'

బి) జపాన్ : 'లీగల్ మెథడ్ అఫ్ పేమెంట్'

సి) చైనా : 'వర్చ్యువల్ కమోడిటీ' డి) పైవన్నీ

52) పశ్చిమ బెంగాల్‌లోనూ, చుట్టుపక్కల ఉన్న దేశంలోను ఉన్న సుమారు 10,000 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంతో వ్యాపించి ఉన్న సుందర్ బన్స్‌లో గల దీవులు ఏవి ?

ఎ) జంబూ ద్వీప్ బి) దల్హౌసీ

సి) బుల్చేరీ డి) పైవన్నీ

53) 'టీ & టూరిజం' ఏ ప్రాంతానికి ముఖ్య ఆదాయ వనరులు ?

ఎ) డార్జిలింగ్ బి) పాట్నా

సి) భువనేశ్వర్ డి) త్రివేంద్రం

54) ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్ ? (ఇండియా – చైనా సరిహద్దు గురించి)

ఎ) లడక్ బోర్డర్ : 1865లో WH జాన్సన్ సరిహద్దు రేఖ గుర్తించాడు (దీని ప్రకారం అక్సాయి చిన్ ప్రాంతం , జమ్మూ & కాశ్మీర్‌లో భాగం)

బి) నార్త్ – ఈస్ట్ (అరుణాచల్ ప్రదేశ్) : మెక్ మహోన్ లైన్ (1914లో సిమ్లా సమావేశంలో బ్రిటిష్ ఎంపైర్ & టిబెట్ ప్రతినిధులు పాల్గొని తీర్మానించుకున్నారు)

సి) మిడిల్ సెక్టార్ : ఇందులో హిమాచల్ ప్రదేశ్ & ఉత్తరాఖండ్ ఉన్నాయి. ఇక్కడ సమస్యలు లేవు డి) పైవన్నీ

55) 'గొండాలా రోప్ వే' ఎక్కడ ఉంది ?

ఎ) సిమ్లా బి) గుల్ మార్గ్ దగ్గర (J & K)

సి) సిక్కిం డి) ఉదకమండలం

56) గుజరాత్ సముద్ర తీరంలో ద్వారక మునిగి పోయిందని తెల్సుకోటానికి 1963లో ఎవరి ఆధ్వర్యంలో సముద్రంలో పరిశోధనలు చేపట్టారు?

ఎ) H.D. సంకాలియా బి) K.S.వాల్డియా

సి) మెకంజీ డి) నీలకంఠ శాస్త్రి

57) 'పూంపు హార్' లేక 'పుహార్', చోళ రాజుల పరిపాలన కాలంలో ఉన్న ఓడ రేవు. ఇది ఎక్కడ సముద్రతీరంలో ఉండేది, గతంలో [ప్రస్తుతం సముద్రంలో మునిగి ఉంది]?

ఎ) కేరళ బి) తమిళనాడు

సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

58) కైలాష్ మానస సరోవర్ యాత్రకు వెళ్ళే క్లిష్టమైన మార్గం ఏ రాష్ట్రములో ఉంది ?

ఎ) ఉత్తరాఖండ్ బి) సిక్కిం

సి) బీహార్ డి) అరుణాచల్ ప్రదేశ్

59) భారత దేశ తొలి డెడికేటెడ్ స్ట్రైక్ కార్ప్స్ (మౌంటెన్ ఆపరేషన్స్) వివరాలేవీ ?

ఎ) దీని పేరు 17 కార్ప్స్

బి) దీనిలో 3 డివిజన్‌లు ఉండాలి. ప్రస్తుతం ఒకటే ఉంది. దీనిలో 60 వేల మంది సైనికులు విధులు నిర్వహిస్తుంటారు.

సి) హిమాలయాలలో సరిహద్దులలో కాపలా కాస్తుంది డి) పైవన్నీ

60) స్థూల జాతీయ ఉత్పత్తి (GDP) ఆధార సం॥గా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి మారుస్తారు. తాత్కాలికంగా ప్రస్తుతం ఏ సంవత్సరాన్ని కొత్త బేస్ ఇయర్‌గా ఇటీవల మినిస్ట్రీ అఫ్ స్టాటిస్టిక్స్ &ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ వారు ప్రకటించారు?

ఎ) 2011–12 బి) 2017–18

సి) 2004–2005 డి) 1999–2000

61) ఇటీవల RBI విడుదల చేసిన ఫైనాన్షియల్ స్టెబిలిటీ రిపోర్ట్ (FSR) ప్రకారం, ఈ కింది వాటిల్లో ఏది కరెక్ట్ ?

ఎ) అన్ని బ్యాంకుల గ్రాస్ నాన్ పెర్ఫార్మింగ్ అడ్వాన్సెస్ రేషియో మార్చి 2017 నాటికీ: 9.6 శాతం

బి) క్రెడిట్ ఫ్లో 2016–17లో 38శాతానికి పడిపోయింది

సి) 2016–17లో షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల డిపాజిట్‌ల గ్రోత్ పెరిగింది డి) పైవన్నీ

## జవాబులు (ఆగుష్టు - 2017)

| | | | |
|---|---|---|---|
| 1–డి | 17–బి | 32–ఎ | 47–ఎ |
| 2–బి | 18–బి | 33–ఎ | 48–బి |
| 3–ఎ | 19–ఎ | 34–డి | 49–డి |
| 4–డి | 20–బి | 35–బి | 50–బి |
| 5–డి | 21–డి | 36–డి | 51–డి |
| 6–డి | 22–డి | 37–ఎ | 52–డి |
| 7–బి | 23–బి | 38–డి | 53–ఎ |
| 8–డి | 24–బి | 39–సి | 54–డి |
| 9–బి | 25–డి | 40–ఎ | 55–బి |
| 10–బి | 26–ఎ | 41–బి | 56–ఎ |
| 11–బి | 27–ఎ | 42–బి | 57–బి |
| 12–డి | 28–ఎ | 43–బి | 58–ఎ |
| 13–డి | 29–బి | 44–బి | 59–డి |
| 14–డి | 30–డి | 45–ఎ | 60–బి |
| 15–ఎ | 31–డి | 46–ఎ | 61–డి |
| 16–డి | | | |

## *27వ పేజీ తరువాయి...*

## వస్తు సేవల పన్ను (జీ.ఎస్.టీ)

ఉపయోగించుకోవచ్చు. కానీ సి.జీ.ఎస్.టీ చెల్లించడం కోసం అతను ఎస్.జీ.ఎస్.టీ క్రెడిట్ సాధారణంగా ఉపయోగించకూడదు. అదేవిధంగా ఎస్.జీ.ఎస్.టీ చెల్లించడం కోసం అతను ఎస్.జీ.ఎస్.టీ క్రెడిట్‌ను సాధారణంగా ఉపయోగించకూడదు. మరో మాటలో చెప్పాలంటే, సి.జీ.ఎస్.టీ క్రెడిట్ సాధారణంగా ఎస్.జీ.ఎస్.టీ చెల్లింపు కోసం ఉపయోగించబడదు. సి.జీ.ఎస్.టీ యొక్క చెల్లింపు కోసం ఎస్.జీ.ఎస్.టీ క్రెడిట్‌ను ఉప యోగించలేరు.

మరో ఉదాహరణ 2 చూద్దాం – సి.జీ.ఎస్.టీ రేటు 15 శాతం మరియు ఎస్.జీ.ఎస్.టీ 15 శాతం అని, మళ్ళీ ఊహా త్మకంగా అనుకోండి. హైదరాబాద్‌లో ప్రింటింగ్ కంపెనీ స్థానికంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న కంపెనీ ఉత్పాదక వినియోగదారు ఉత్ప త్తులకు ప్రింటింగ్ సేవలను అందించి నప్పుడు (మాకు ఊహించుకోని) రూ. 100 ముద్రణా ఆ సంస్థ సి.జీ.ఎస్.టీ రూ. 15 అలాగే ఎస్.జీ.ఎస్.టీ రూ. 15 సేవ ప్రాథమిక విలువకు, అతను ఎస్.జీ.ఎస్.టీ భాగాన్ని కేంద్ర ప్రభుత్వ ఖాతాలో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఎస్.జీ.ఎస్.టీ భాగం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల ఖాతాలోకి వస్తుంది. అయినప్పటికీ అతడు వాస్తవానికి సి.జీ.ఎస్.టీ లేదా ఎస్.జీ.ఎస్.టీ కి వ్యతిరేకంగా ఈ కొనుగోలు బాధ్యతలను చెల్లించటానికి అర్హతను కలిగి ఉన్న నగదులో రూ. 30 (రూ. 15 + రూ 15) (కాగితం, సిరా, పేపర్ మెటీరియల్ తదితరాలకు) కానీ సి.జీ.ఎస్.టీ చెల్లించటానికి ఎస్.జీ.ఎస్.టీ కోసం మాత్రమే, ఎస్.జీ.ఎస్.టీ క్రెడిట్‌ను ఉపయోగిం చుకోవటానికి సి.జీ.ఎస్.టీ తన క్రెడిట్‌ను మాత్రమే ఉపయెగించుకోవచ్చు. మరో మాటలో చెప్పాలంటే, సి.జీ.ఎస్.టీ క్రెడిట్ సాధారణంగా ఉండకూడదు. ఎస్.జీ.ఎస్.టీ చెల్లింపు కోసం ఉపయోగించబడదు లేదా ఎస్.జీ.ఎస్.టీ చెల్లింపు కోసం ఎస్.జీ.ఎస్.టీ క్రెడిట్‌ను ఉపయోగించవచ్చు.

భారతదేశంలో పరోక్ష పన్ను సంస్కరణలలో చాలా ముఖ్యమైన దశ జీ.ఎస్.టీ. పెద్ద సంఖ్యలో కేంద్ర, రాష్ట్ర పన్నులను ఒకే పన్నుగా మార్పు చేశారు. ఇది పన్నులపై పన్ను పడే ప్రభావాలను తగ్గించి, ఒక సాధారణ జాతీయ మార్కెట్‌కు దారి తీస్తుంది. వినియోగదారులకు, వస్తువులపై మొత్తం పన్ను భారం తగ్గి ఎక్కువ లాభం కలుగుతుంది. ఇది ప్రస్తుతం 30 శాతానికిపై వుంటుదని అంచనా వేశారు. దేశీయ మరియు అంతర్జాతీయ విఫణుల్లో మన ఉత్పత్తులను కూడా జీ.ఎస్.టీ ప్రభావితం చేస్తుంది. ఇది తక్షణమే ఆర్థికవృద్ధిని పెంచుతుందని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. పన్ను మూలధనాన్ని విస్తరించడం, వాణిజ్యం పరిమాణంలో పెరుగుదల, పన్ను విస్తరణ వలన కేంద్రం, రాష్ట్రాలకు ఆదాయం పెరుగు తుంది.

జీ.ఎస్.టీ పాలనలో, ఐ.జీ.ఎస్.టీ అని పిలిచే సమగ్ర జీ.ఎస్.టీ, వస్తు సేవలను అంతర్–రాష్ట్ర సరఫరాపై కేంద్రం విధించింది రాజ్యాంగంలోని ఆర్టికల్ 269 (ఎ) కింద, అంతర్ రాష్ట్ర వర్తకం లేదా వాణిజ్యానికి సంబంధించి జీ.టి.టి.ని కేంద్ర ప్రభుత్వం వసూలు చేస్తుంది.

జీ.ఎస్.టీ మండలి కేంద్రం–రాష్ట్రాల మధ్య జీ.ఎస్.టీకి సంబంధించిన వివిధ అంశాలపై సమన్వయం సాధిస్తుంది.

సాలుకు రూ.10 లక్షల వరకు ఆదాయం ఉండే సంస్థలకు పన్ను మినహాయింపు ఉంటుంది. సమిష్టి టర్నోవర్ పన్నులు చెల్లించదగిన మరియు పన్ను చెల్లించని సరఫరాల యొక్క మొత్తం విలువ, మినహాయింపు సరఫరా మరియు వస్తువుల లేదా సేవల ఎగుమతులను, జీ.ఎస్.టీ వంటి పన్నులను మినహాయిస్తారు. అగ్రిగేట్ టర్నోవర్‌ను జాతీయ స్థాయిలో లెక్కిస్తారు. ఈశాన్య రాష్ట్రాలు, సిక్కింలకు మినహాయింపు పరిమితి మరింత అధికంగా ఉంటుంది. ప్రవేశ పన్ను మినహాయింపుకు అర్హత పొందిన మొత్తం పన్ను చెల్లింపుదారులు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ప్రయోజనాలతో పన్ను చెల్లించే ఎంపికను కలిగి ఉంటారు. పన్ను చెల్లింపుదారులు అంతర్ రాష్ట్ర సరఫరా లేదా రివర్స్ చార్జ్ ప్రాతిపదికన పన్ను చెల్లించడం వలన ప్రవేశ మినహాయింపుకు అర్హత ఉండదు.

సాధారణంగా HSN కోడ్ అని పిలిచే నామావళి చెందిన హార్మోనైజ్డ్ సిస్టమ్ జీ.ఎస్.టీ పాలనా పరిధిలోని వస్తువులను వర్గీకరించడానికి ఉపయోగించబడుతుంది. పన్ను చెల్లింపుదారులు దీని టర్నోవర్ రూ. 15 కోట్లు కానీ రూ. 5 కోట్లు 2 అంకెల కోడ్‌ను మరియు టర్నోవర్లను రూ. 5 కోట్లు మరియు పైన 4 అంకెల కోడ్ ఉపయోగిం చాలి. సర్వీసెస్ అకౌంటింగ్ కోడ్ ప్రకారం SAC అని పిలువబడే సర్వేలు వర్గీకరించ బడతాయి.

వస్తువులు మరియు సేవల దిగుమతి అంతర్ రాష్ట్ర సరఫరాగా పరిగణిస్తారు. ఐ.జీ.ఎస్.టీ దేశంలోకి వస్తు సేవల దిగుమతిపై విధించబడుతుంది. పన్ను సంభావ్యత గమ్య సూత్రాన్ని అనుసరిస్తుంది. ఎస్.జీ.ఎస్.టీ విషయంలో పన్ను ఆదాయం దిగుమతి చేసుకున్న వస్తు సేవలను వినియోగించే రాష్ట్రానికి చెందుతుంది.

ఎగుమతులపై జీరో రేటింగ్ సరఫరా పరిగణించబడతుంది. వస్తు సేవల ఎగుమతులపై ఎలాంటి పన్ను చెలించబడదు. అయినప్పటికీ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ అందుబాటులో ఉంటుంది.

సంవత్సరానికి 50 లక్షల వరకు టర్నోవర్ కలిగిన చిన్న పన్ను చెల్లింపు దారులు కంప్రహెన్సివ్ లెవీకి అర్హులు. ఈ పథకం కింద, పన్ను చెల్లింపుదారుడు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ ప్రయోజనం లేకుండా సంవత్సరంలో తన టర్నోవర్‌లో ఒక శాతంగా పన్ను చెల్లించాలి. సి.జీ.ఎస్.టీ, ఎస్.జీ.ఎస్.టీలకు సంబంధించిన కనీస రేటు ఒక శాతం కంటే తక్కువగా ఉండదు. కంపోజిషన్ లెవీ కోసం పన్ను చెల్లింపు దారుడు తన ఖాతాదారుల నుండి ఏ పన్నునూ వసూలు చేయరాదు. పన్ను చెల్లింపుదారులు అంతర్ రాష్ట్ర సరఫరాలు చేసినా లేదా రివర్స్ చార్జ్ ప్రాతిపదికన పన్ను చెల్లించినా, కంప్రహెన్సివ్ పథకానికి అర్హులు కాదు. కంపోజిషన్ పథకం పన్ను చెల్లింపుదారుడి ఎంపికలో వుంటుంది.

GSTN వస్తు సేవల పన్ను నెట్‌వర్క్. GSTN అనే స్పెషల్ పర్పస్ వెహికల్ జీ.ఎస్.టీ అవసరాలను తీర్చడానికి ఏర్పాటు చేయబడింది. GSTN అమలు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, పన్ను చెల్లింపు దారులకు, ఇతర వాటాదారులకు భాగస్వామ్య సమాచార సాంకేతిక పరిజ్ఞానాన్ని, సేవలను అందిస్తుంది. GSTN విధులు.

1. రిజిస్ట్రేషన్లను చేయడం.
2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్ను శాఖలకు తిరిగి చెల్లించడం. ఐ.జీ.ఎస్.టీ.ని గుణించడం.
3. బ్యాకింగ్ నెట్‌వర్క్ పన్ను చెల్లింపు వివరాలను సరిపోల్చడం.
4. పన్ను చెల్లింపుదారుల సమాచారం ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ MIS నివేదికలను అందించడం.
5. పన్ను చెల్లింపుదారుల ప్రొఫైల్ మరియు విశ్లేషణను అందించడం.
6. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సరిపోల్చడం.

GSTN ఒక సాధారణ జీ.ఎస్.టీ. పోర్టల్‌ని అభివృద్ధి చేస్తుంది. నమోదు, చెల్లింపు, రిఫండులు, నెలసరి సమాచార నివేదికల కోసం దరఖాస్తు చేసుకోవడం తదితర అంశాలను నిర్వహిస్తుంది. GSTN కూడా ప్రస్తుత పన్ను పాలన వ్యవస్థతో సాధారణ GST పోర్టల్‌ను అనుసంధాని స్తుంది. IT వ్యవస్థలు మరియు పన్ను చెల్లింపుదారుల కోసం ఇంటర్ఫేస్‌లను తయారుచేస్తారు. ఇంకా GSTN 19 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల కోసం అంచనా, ఆడిట్, రిఫండ్, అప్పీల్ మొదలైనవి వంటి బ్యాంక్ తరపు మాడ్యూల్సును అభివృద్ధి చేస్తుంది.

2016లో రాజ్యాంగం (101 సవరణ) చట్టం, ఏదైనా వివాదాన్ని తీర్చడానికి వస్తు సేవల పన్ను మండలి ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సి వుంటుంది.

■

## గమనిక

**వ్యాసకర్తలకు సూచన** యోజన మాసపత్రికకు వ్యాసాలు పంపేవారు తమ వ్యాసం సాఫ్ట్ కాపీని పేజిమేకర్ 6.5 లేదా 7 మరియు "అను" 7 ఫాంట్‌లో, వర్డ్‌లోనూ పంపాలి. వ్రాతప్రతిని కూడ హామీ పత్రంతో కలిపి పోస్టుద్వారా పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదం, అనుసరణ కాదనీ, మరే పత్రికకూ పంపలేదనీ, ఇంతకుముందు పుస్తకంగా ముద్రించలేదని పేర్కొనాలి. రచనలు ప్రతి నెలా 15వ తేదీ లోపు మాకు చేరాలి. ప్రచురణకు నోచుకోని రచనలు తిరిగి పంపబడవు. దీనిపై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకూ చోటులేదు. గమనించగలరు.

***సీనియర్ ఎడిటర్***

యోజన తెలుగు మాసపత్రిక, 205, రెండవ అంతస్తు, సి.జి.ఓ. టవర్స్,
కవాడిగూడ, హైదరాబాద్ – 500 080.
E-mail: yojana_telugu@yahoo.co.in - yojana.telugu@nic.in

**ప్రచురణల విభాగం వారి హోమ్ లైబ్రరీ పథకం: పుస్తకప్రియులకు శుభవార్త:**

మా ప్రచురణల విభాగం అమలు చేస్తున్న హోమ్ లైబ్రరీ పథకం పథక సభ్యులకు వందరూపాయలపై బడిన పుస్తక కొనుగోలుపై 20 శాతం ముదరా ఇస్తారు. పోస్టేజి ఉచితం. సభ్యులకు ఉచితంగా మా ప్రచురణల కేటలాగును కూడ అందచేస్తాం. ఒక వ్యాపార సంవత్సరంలో డిస్కౌంటుతో రూ. 500/– లకన్నా అధిక విలువ గలిగిన పుస్తకాలు కొంటే, రూ. 25/ల విలువైన పత్రికలను ఉచితంగా అందిస్తాము. అవకాశాన్ని పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోగలరు.

–సీనియర్ ఎడిటర్.

**గమనిక**

ముందస్తు అనుమతి లేకుండా అధికారులెవరూ జీఎస్‌టి తనిఖీల పేరుతో వ్యాపారులు, దుకాణ సముదాయాల వద్దకు వెళ్లరాదని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. వ్యాపారులు, దుకాణదారులకు ఎలాంటి సందేహాలు, ఫిర్యాదులున్నా 011-23370115 నంబరుకు ఫిర్యాదు చేయవచ్చు.

## జీ.ఎస్.టి రిటర్నులను దాఖలు చేసే తేదీలు

| జీ.ఎస్.టి. రిటర్నులు | ఇంతకుముందు | ప్రస్తుతం |
|---|---|---|
| **జూలై-2017** | | |
| జీఎస్‌టిఆర్ - 1 | ఆగష్టు, 10 | సెప్టెంబర్, 5 |
| జీఎస్‌టిఆర్ - 2 | ఆగష్టు, 15 | సెప్టెంబర్, 10 |
| జీఎస్‌టిఆర్ - 3 | ఆగష్టు, 20 | సెప్టెంబర్, 15 |
| జీఎస్‌టిఆర్ - 3 బి | - | ఆగష్టు, 20 |
| **ఆగష్టు-2017** | | |
| జీఎస్‌టిఆర్ - 1 | సెప్టెంబర్, 10 | సెప్టెంబర్, 20 |
| జీఎస్‌టిఆర్ - 2 | సెప్టెంబర్, 15 | సెప్టెంబర్, 25 |
| జీఎస్‌టిఆర్ - 3 | సెప్టెంబర్, 20 | సెప్టెంబర్, 30 |
| జీఎస్‌టిఆర్ - 3 బి | - | సెప్టెంబర్, 20 |
| **సెప్టెంబర్-2017** | | |
| జీఎస్‌టిఆర్ - 1 | అక్టోబర్, 10 | అక్టోబర్, 10 |
| జీఎస్‌టిఆర్ - 2 | అక్టోబర్, 15 | అక్టోబర్, 15 |
| జీఎస్‌టిఆర్ - 3 | అక్టోబర్, 20 | అక్టోబర్, 20 |
| జీఎస్‌టిఆర్ - 3 బి | - | - |

**పుస్తకాల ద్వారా అలనాటి త్యాగాలను స్మరించుకోండి!**

'క్విట్ ఇండియా' ఉద్యమం 75వ వార్షికోత్సవం సందర్భంగా ప్రచురణల విభాగం ఒక ప్రత్యేక పుస్తక ప్రదర్శనను నిర్వహిస్తుంది. ఆగష్టు 9 నుండి 31 వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వుండే ఈ ప్రదర్శనలో పుస్తకాలపై 10% నుండి 50% వరకు డిస్కౌంట్ ఇస్తారు. కవాడిగూడలోని ప్రచురణల విభాగం కార్యాలయం (సి.జి.ఓ.టవర్స్, రూమ్ నం. 204) లో జరిగే ఈ ప్రదర్శనలో యోజన, కురుక్షేత్ర మాస పత్రికల చందాలను కూడా కట్టవచ్చు.

**- సీనియర్ ఎడిటర్**

**సూచన**

యోజన తెలుగు మాస పత్రిక ఆగష్టు, 2017 సంచిక నుండి "తెలంగాణ ప్రాభవం" అనే ఒక రెగ్యులర్ కాలం ప్రారంభిస్తున్నది. పాఠకులు గమనించగలరు.

**- సీనియర్ ఎడిటర్**

# ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకం - జిఎస్‌టి

**- డి.ఎస్.మాలిక్**




**జిఎస్‌టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నులను సమ్మిళితం చేసిందని చెప్పవచ్చు. తద్వారా దేశ ఆర్థిక యూనియన్ ఏర్పాటుకు వేదికను కల్పించినట్టు అయ్యింది. మన రాజ్యాంగంలో పొందు పరిచిన ఫెడరల్ విధానాన్ని వాస్తవంగా క్షేత్రస్థాయిలో ఎలా అమలు చేయవచ్చో చూపడానికి జిఎస్‌టి ఒక ఉదాహరణగా నిలుస్తుంది. జి.ఎస్.టికి సంబంధించి మరో ముఖ్యమైన అంశం, సరఫరా ముందు దశలో చెల్లించిన పన్నుపై ప్రతిదశలో ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అందుబాటులో ఉండడం. ఇది పెద్దఎత్తున ద్వంద్వ పన్నుల భారాన్ని తగ్గిస్తుంది.**

దేశంలో వస్తు సేవల పన్ను (జిఎస్‌టి)ని ప్రవేశపెట్టడానికి మూలం 2006 ఫిబ్రవరి 28న నాటి చరిత్రాత్మక బడ్జెట్ ప్రసంగంలో ఉంది. దేశంలో జి.ఎస్.టిని 2010 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి తీసుకురానున్నట్టు నాటి ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఆతర్వాత, దేశంలో జి.ఎస్.టిని ప్రవేశపెట్టేందుకు నిరంతర కృషి జరిగింది. దాని ఫలితంగా 2014 డిసెంబర్‌లో రాజ్యాంగంలోని 122వ సవరణ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది.

### జిఎస్‌టి ఎందుకు?

దేశంలో జిఎస్‌టిని ప్రవేశపెట్టాల్సిన అవసరం ఏమిటన్నది ప్రజలకు కలిగే ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలంటే, దేశంలో ఉన్న పరోక్ష పన్నుల వ్యవస్థను అర్థం చేసుకోవాలి. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తులపై పన్ను విధిస్తుంది. (సెంట్రల్ ఎక్సైజ్ సుంకం), సేవలపై (సర్వీస్ టాక్స్) అంతర్ రాష్ట్ర సరకు అమ్మకాలపై సి.ఎస్.టి.(కేంద్రం సిఎస్‌టిని విధిస్తుండగా దానిని వసూలు చేసి వినియోగించుకునేది రాష్ట్రాలు). ఇక చిల్లర అమ్మకాలపై రాష్ట్రప్రభుత్వాలు సుంకం విధిస్తాయి(వ్యాట్), రాష్ట్రంలోకి ప్రవేశించే సరకులపై (ఎంట్రీటాక్స్), విలాసపన్ను, అమ్మకపు పన్ను ఇలా రకరకాల పన్నులు ఉన్నాయి. దీనిని బట్టి ఒకే వస్తువు సరఫరా వ్యవస్థలో పలు రకాల పన్నులు ఉండడం గమనించే ఉంటారు.

### జిఎస్‌టి అంటే ఏమిటి?

ఇంతకు ముందు ప్రస్తావించిన అన్నిరకాల పరోక్ష పన్నులను ఒకే ఒక పన్ను కింద లెక్కకట్టడమే వస్తు సేవల పన్ను (జి.ఎస్.టి). దీనిని వస్తువులు లేదా సేవలు లేదా రెండింటికి సంబంధించి సరఫరా చెయిన్‌లోని ప్రతిదశలో అంటే ఉత్పత్తి దశ నుంచి లేదా దిగుమతి దశనుంచి మొదలుపెట్టి చిల్లర అమ్మకం వరకు విధిస్తారు. అంటే మౌలికంగా, ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వస్తు సేవలపై విధిస్తున్న పన్నులను జిఎస్‌టిగా మార్పు చేశారు. జి.ఎస్.టి ద్వంద్వ లెవీగా వుంటుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ జిఎస్‌టిని విధించి (సిజిఎస్‌టి) దానిని వసూలు చేసుకుంటుంది. రాష్ట్రాలు అంతర్ రాష్ట్ర వస్తు సరఫరా, సేవలపై రాష్ట్ర జిఎస్‌టిని విధించి వసూలు చేసుకుంటాయి. అంతర్ రాష్ట్ర వస్తు సరఫరా, సేవలపై కేంద్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి

అడిషనల్ డైరక్టర్ జనరల్ (ఎంఅండ్‌సి), పత్రికా సమాచార కార్యాలయం (పిఐబి), భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ.
E-mail: dprfinance@gmail.com

(ఐజిఎస్‌టి)ని వసూలు చేసుకుంటుంది. ఈ రకంగా జిఎస్‌టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న పన్నులను సమ్మిళితం చేసిందని చెప్పవచ్చు. తద్వారా దేశ ఆర్థిక యూనియన్ ఏర్పాటుకు వేదికను కల్పించి నట్టు అవుతుంది. ఈ పన్నుల సంస్కరణల వల్ల ఒకే జాతీయ మార్కెట్ ఏర్పాటుకు, ఉమ్మడి పన్ను ప్రాతిపదికకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉమ్మడి పన్ను చట్టాల వర్తింపునకు వీలు కల్పిస్తుంది. మన రాజ్యాంగంలో పొందు పరిచిన ఫెడరల్ విధానాన్ని వాస్తవంగా క్షేత్రస్థాయిలో ఎలా అమలు చేయవచ్చో చూపడానికి జిఎస్‌టి ఒక ఉదాహరణగా నిలుస్తుంది. జి.ఎస్.టికి సంబంధించి మరో ముఖ్యమైన అంశం, సరఫరా ముందు దశలో చెల్లించిన పన్నుపై ప్రతిదశలో ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అందుబాటులో ఉండడం. ఇది పెద్దఎత్తున ద్వంద్వ పన్నుల భారాన్ని తగ్గిస్తుంది. ఈ పన్నుల సంస్కరణను గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ నెట్ వర్క్ (జిఎస్‌టిఎన్) ద్వారా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని విస్తృతంగా వినియో గించుకుంటారు. దీనితో పన్ను భారం విషయంలో పారదర్శకత, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నుల నిర్వహణలో జవాబుదారితనం ఉంటాయి. జి.ఎస్.టిని ప్రవేశ పెట్టడం ద్వారా ఆర్థిక ప్రగతి తక్షణం పెరుగుతుంది. దానికి తోడు అదనంగా ఒకటి నుంచి రెండు శాతం వరకు అదనపు జిడిపి వృద్ధి జరిగే అవకాశం ఉంది.


**జిఎస్‌టి వల్ల ఉపయోగాలు.....**

**ప్రభుత్వానికి**

- ఇండియాకు ఐక్య ఉమ్మడి జాతీయ మార్కెట్ ఏర్పాటుకు వీలుకల్పిస్తుంది. ఇది విదేశీ పెట్టుబడులు పెరగడానికి, మేక్ ఇన్ ఇండియాకు ఊతం ఇవ్వడానికి ఉపయోగపడుతుంది.
- వస్తు సేవలకు సంబంధించి సరఫరా ప్రతిదశలోనూ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అందుబాటులో ఉండడం వల్ల పన్ను భారం తగ్గుతుంది.
- కేంద్ర రాష్ట్రాల మధ్య, వివిధ రాష్ట్రాల మధ్య, చట్టాలు, నియమ నిబంధనలు, ప్రక్రియలు, పన్ను రేట్లు ఒక పద్ధతి ప్రకారం ఉండేట్టు చూడడం,
- అన్ని రిటర్నులను ఆన్‌లైన్ ద్వారా దాఖలు చేస్తున్నందువల్ల రిటర్నుల దాఖలులో పారదర్శకత ఉంటుంది. ఇన్‌పుట్ క్రెడిట్‌కు సంబంధించి ఆన్‌లైన్‌లో పరిశీలించడానికి వీలు కలుగుతుంది. సరఫరా చెయిన్ లోని ప్రతి దశలో కాగితపు రసీదు ఇవ్వడాన్ని ప్రోత్సహిస్తారు.
- ఇరుగు పొరుగు రాష్ట్రాలలో, రాష్ట్రం లోపల, అంతర్ రాష్ట్ర అమ్మకాల మధ్య రేట్ ఆర్బిట్రేజ్ తొలగించడం వల్ల ఏకరూప ఎస్‌జిఎస్‌టి, ఐజిఎస్‌టి రేట్లు పన్ను ఎగవేతలను తగ్గిస్తాయి.
- పన్ను చెల్లింపుదారుల రిజిస్ట్రేషన్‌కు ఉమ్మడి ప్రక్రియ, పన్నుల రిఫండ్ విధానం, పన్ను రిటర్నులకు ఉమ్మడి నమూనా, కామన్ టాక్స్ బేస్, వస్తు, సేవల వర్గీకరణకు సంబంధించి ఉమ్మడి వ్యవస్థ వంటివి పన్ను వ్యవస్థకు మరింత స్థిరత్వాన్ని కలిగిస్తాయి.
- ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ఎక్కువగా వాడడం వల్ల పన్ను చెల్లింపుదారుడు, పన్ను వసూలు యంత్రాంగం ముఖా ముఖి కలుసుకునే అవకాశం తగ్గు తుంది. దీనివల్ల అవినీతి తగ్గడానికి ఇది బాగా దోహదపడుతుంది.
- ఇది ఎగుమతులను గణనీయంగా పెంచడానికి, ఉత్పాదక కార్యకలాపాలు పెంచడానికి, మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడానికి, ఫలితంగా లాభాదాయక ఉపాధితో జిడిపి వృద్ధికి, ఆర్థిక ప్రగతికిఇది దోహద పడుతుంది.
- అంతిమంగా, ఇది మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆర్థిక వనరులను సమకూర్చడం ద్వారా పేదరిక నిర్మూలనకు సహాయపడు తుంది.

**వాణిజ్య, పారిశ్రామిక వర్గాలకు ప్రయోజనాలు.....**

- కొద్దిపాటి మినహాయింపులతో సరళీ కృత పన్ను విధానం.
- సులభతర వాణిజ్యావకాశాల పెంపు
- ప్రస్తుత మన పరోక్షపన్ను వ్యవస్థలో ఉన్న బహుళ పన్నులను తగ్గించి పన్ను



విధానాలు సరళీకృతం, ఏకీకృతం అయ్యాయి.

- వర్క్స్ కాంట్రాక్ట్, సాఫ్ట్‌వేర్, హాస్పిటాలిటీ రంగాలలో డబుల్ టాక్సేషన్‌ను రద్దు అయ్యింది.
- సరకుల సరఫరా, వస్తు, సేవలలోని ప్రతి దశలో ఇన్‌పుట్ టాక్స్ రుణం అందుబాటులో ఉన్నందువల్ల పన్నులపై పన్ను భారం తగ్గింది.
- సమర్థ పన్నుల విధానం వల్ల ఎగుమతుల విషయంలో మన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీకి తట్టుకుని నిలబడ గలుగుతాయి. ఇది భారత ఎగుమతులు పుంజుకోవ డానికి ఉపకరిస్తుంది.
- రిజిస్ట్రేషన్, పన్ను చెల్లింపు, రిఫండ్, రిటర్నుల దాఖలుకు సంబంధించి పద్ధతులు సులభతరం అయ్యాయి.
- వస్తు,సేవలపై సగటు పన్నుభారం తగ్గింది. దీనివల్ల వస్తు, సేవల వినియోగం మరింతగా పెరగనుంది. దీనితో ఉత్పత్తి పెరిగి దేశంలో తయారీ రంగ పరిశ్రమలు పురోగతి చెందడానికి అవకాశం ఉంది.
- ఉత్పత్తిదారుకు, చిల్లర వర్తకుడికి, సేవల సరఫరా దారులమధ్య ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ఎలాంటి అడ్డంకులు లేకుండా బదలీకావడం వల్ల సరకుల అంతిమ ధరలు పారదర్శకంగా ఉంటున్నాయి.
- పన్నులపై పన్ను భారంపడే స్థితి లేనందువల్ల దీర్ఘకాలంలో సరకుల ధరలు తగ్గనున్నాయి.
- చాలావరకు చిన్నపాటి చిల్లర వర్తకులను పన్ను నుంచి మినహాయిం చడమో, లేదా కాంపౌండింగ్ పథకం కింద తక్కువ పన్ను పరిధి కిందికి వారు రావడమో జరుగుతుంది. దీనితో ఇలాంటి వాటి నుంచి జరిపే కొనుగోళ్లు తక్కువ ధరలో ఉంటాయి.
- మరిన్ని ఉద్యోగ అవకాశాలు, మరిన్ని ఆర్థిక వనరుల కారణంగా పేదరికం రూపుమాపడానికి అవకాశం ఉంటుంది.

**రాష్ట్రాలకు ప్రయోజనం....**

- ఉత్పత్తిదారు నుంచి చిల్లర వర్తకుడి వరకుగల మొత్తం సరఫరా వ్యవస్థను పన్ను పరిధిలోకి తీసుకురావడం వల్ల పన్ను పరిధి విస్తరిస్తుంది.
- ఇప్పటివరకు కేంద్రప్రభుత్వ పరిధిలో ఉంటూ వచ్చిన సేవలపై పన్ను విధించే అధికారం రాష్ట్రాలకు లభించడంవల్ల రాష్ట్రాల రాబడి పెరుగడంతోపాటు ఆర్థికరంగంలో వేగంగా అభివృద్ధి చెందే రంగానికి నిధులు అందుబాటులోకి వస్తాయి.
- ఎస్‌జిఎస్‌టి, ఐజిఎస్‌టికి సంబంధించి మొత్తంమీద ఒకే రేట్లు ఉన్నందువల్ల రాష్ట్రాలకు ప్రయోజనం కలుగుతుంది.
- పన్ను చెల్లించే వారి సంఖ్య పెరగడం వల్ల రాష్ట్రాల పన్ను రాబడి పెరుగుతుంది.
- జూలై 1, 2017 నుండి జీఎస్‌టి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది.

**జిఎస్‌టి కౌన్సిల్ సమావేశాలు....**

- రాజ్యాంగసవరణ బిల్లు కింద సూచించిన అత్యున్నత నిర్ణాయక సంస్థ అయిన జిఎస్‌టి మండలి, అది ఏర్పాటైన తర్వాత 18 సార్లు సమావేశ మైంది. జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**వాటిలో కొన్ని.....**

- జిఎస్‌టి కౌన్సిల్ కార్యకలాపాల నిర్వహణకు సంబంధించిన నియమ నిబంధనలు.
- జిఎస్‌టి విధింపు మినహాయింపు పరిమితి రాజ్యాంగంలోని ఆర్టికల్ 279 ఎ కింద ప్రత్యేకహోదా కలిగిన రాష్ట్రాలు మినహా మిగిలిన రాష్ట్రాలకు 20లక్షల రూపాయలు కాగా, ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలకు అది 10 లక్షల రూపాయలు మాత్రమే.
- కాంపోజిషన్ పథకం ఉపయోగించు కోవడానికి పరిమితి 50 లక్షల రూపాయలు. సర్వీసు ప్రొవైడర్లు, మరి కొందరిని కాంపోజిషన్ పథకం వెలుపల ఉంచారు.
- రిజిస్ట్రేషన్, చెల్లింపు, తిరిగిచెల్లింపు, ఇన్‌వాయిస్, డెబిట్, క్రెడిట్ నోట్స్‌కు సంబంధించి ముసాయిదా జిఎస్‌టి నిబంధనలను స్వల్ప సవరణలతో ఆమోదించారు.
- ప్రస్తుతం అమలులో ఉన్న ఏదైనా పన్ను రాయితీ పథకం కింద పన్ను మినహాయింపు పొందిన అన్ని సంస్థలు జి.ఎస్.టి అమలుతో పన్ను చెల్లిస్తు న్నాయి. ఇందుకు సంబంధించి ఏదైనా పన్ను రాయితీ కొనసాగింపు నిర్ణయం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వానికి కానీ లేదా కేంద్ర ప్రభుత్వానికిగాని ఉంటుంది. ఒక వేళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుత మినహాయింపులు, లేదా ప్రోత్సాహకాలను కొనసాగించ దలచుకుంటే వాటిని రీ ఇంబర్స్‌మెంట్ పద్ధతిలో అమలుచేస్తారు.
- పన్ను రేటు వ్యవస్థకు సంబంధించి 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం స్లాబులు నిర్ణయించారు. దీనికి తోడు, పన్ను రేటు నుంచి మినహా యించిన వస్తువులున్నాయి. రాష్ట్రాలు జిఎస్‌టి అమలుతో కోల్పోయే రాబడికి పరిహారం ఇచ్చేందుకు, మరికొన్నింటిపై అంటే విలాసవంతమైన కార్లు, ఏరియేటెడ్ పానీయాలు, పాన్‌మసాలా, పొగాకు ఉత్పత్తుల వంటి వాటిపై 28 శాతం వసూలు చేస్తారు. ■

# జీఎస్టీ నూతన శకానికి నాంది

**- ఉపేంద్ర గుప్తా**




**జీఎస్‌టి వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల వసూళ్ల ప్రక్రియ సులభతరం అవుతుంది. అయిదారు రకాల పన్నులకు బదలు ఒకటే జీఎస్‌టీ వసూలు చేస్తున్నారు. తద్వారా పన్నుల ఎగవేతను చాలావరకూ అరికట్టవచ్చు. పన్నుల భారం తగ్గుతుంది కాబట్టి వర్తకులు, వ్యాపారస్థులు కూడా ఎగవేతకు సిద్ధపడకపోవచ్చు. పన్నుల విధానం పారదర్శకంగా ఉంటుంది. అంతేగాక పన్నుల వసూళ్లకు ప్రభుత్వం వెచ్చించే వ్యయాలు తగ్గుతాయి. ప్రభుత్వ ఖజానాపై భారం గణనీయంగా తగ్గుతుంది.**

జూన్ 30 అర్ధరాత్రి భారత ఆర్థిక వ్యవస్థలో సరికొత్త పరిణామానికి తెరలేచింది. దేశమంతటా ఏకరీతి పన్ను విధానాన్ని అమలులోకి తెచ్చేందుకు రూపొందించినదే వస్తు, సేవా పన్ను(జీఎస్టీ) బిల్లు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశ చరిత్రలో పరోక్ష పన్ను చట్టాల్లో తొలిసారిగా సంస్కరణలకు కేంద్రం శ్రీకారం చుట్టింది. కేంద్ర, రాష్ట్రాలతోపాటు స్థానిక మండళ్లు విధించే పరోక్ష పన్నులన్నీ ఒక్క తాటికిందికి తీసుకొచ్చేందుకు ఈ బిల్లు విప్లవాత్మకమైన మార్పుగా ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. పన్ను చట్టాల సంస్కరణ అమలు చేయడం వల్ల దేశ ఆర్థిక రంగం రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ సైతం వెల్లడించారు. జీఎస్టీ విధానం అమలులోకి వస్తే వ్యాపారపరంగా దేశమంతా ఒకే మార్కెట్ అన్న భావన ఏర్పడుతుంది. **జీఎస్టీ అమలైతే దేశ జీడీపీ రెండు శాతం అదనంగా వృద్ధి చెందనుంది. ఏకరీతి పరోక్ష పన్ను విధానంతో పన్ను చట్టాల్లో పారదర్శకత పెరగటంతోపాటు సంక్లిష్టత తగ్గేందుకు అవకాశం ఏర్పడింది.**

భారత దేశం 1947 నుంచి రాజకీయ స్వాతంత్ర్యం పొంది సర్వసత్తాక దేశంగా మారింది. కానీ ఆర్థిక, వాణిజ్య పరంగా ఎన్నో అడ్డంకులు ఉన్నాయి. ముఖ్యంగా సరుకు రవాణా విషయంలో ఎన్నో అడ్డంకులు నెలకొన్నాయి. ఉదాహరణకు తమిళనాడుకు చెందిన సరుకులను హిమాచల్‌ప్రదేశ్‌లో విక్రయించాలంటే ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. ముఖ్యంగా సరుకు రవాణాలో భాగంగా పలు రాష్ట్రాల్లో పలు రకాల పన్నులు చెల్లిస్తూ పోవాల్సి ఉంటుంది. ఒక ట్రక్కు కన్యాకుమారి నుంచి బయలు దేరితే అది కాశ్మీర్ చేరాలంటే అసాధ్యమే. స్వేచ్ఛా వాణిజ్యం అనే మాటకు అర్థం లేకుండా పోయింది. ఫలితంగా పెట్టుబడులకు అడ్డంకిగా మారింది. వాణిజ్యం సాఫీగా సాగే వీలులేకుండా పోయింది. ఈ అడ్డంకులకు విరుగుడు మంత్రమే జీఎస్టీ

ఒకే దేశం.. ఒకే వస్తువు.. ఆ వస్తువుపై ఎన్నో రకాల పన్నులు. ఈ పన్నుల బాదుడు ప్రజలకు ఏమాత్రం అర్థం కాదు. వీటన్నింటికీ చెక్ పెట్టి దేశ వ్యాప్తంగా ఒకే తరహా పన్ను వసూలు చేసేందుకు రూపొందించిన బిల్లే వస్తు సేవల పన్ను బిల్లు (జీఎస్టీ బిల్లు). దేశంలోని పన్నుల వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్ది... సమర్థవైన పన్నుల వ్యవస్థగా భావిస్తున్న ఏకరూప

సెంట్రల్ ఎక్సైజ్ - కస్టమ్స్ విభాగంలో జీఎస్‌టి కమీషనర్, న్యూఢిల్లీ.
E-mail: gst_cbec@nic.in

పన్నుల విధానానికి శ్రీకారం చుట్టే చర్యల్లో భాగంగా ఈ బిల్లును తయారు చేయడం జరిగింది. నిజానికి గతంలో కేంద్ర ప్రభుత్వం కొన్ని రకాలైన పన్నులు, రాష్ట్ర ప్రభుత్వాలు మరికొన్ని పన్నులను విధించేవి. ఎన్నో రకాలైన పన్నులతో గందరగోళమైన పన్నుల విధానం అమల్లో ఉండేది. వీటన్నిటి స్థానంలో ఒకటే ఏకీకృత పన్నుగా జీఎస్‌టీ అమల్లోకి తెచ్చారు. దేశానికంతటికీ వర్తించే పరోక్ష పన్ను విధానమే జీఎస్‌టీ (వస్తు, సేవల పన్ను). దీనివల్ల పన్నుల విధింపునకు సంబంధించి ఒకటే మార్కెట్ అవుతుంది. అన్ని రకాలైన వస్తువులు, సేవలపై జీఎస్టీ విధించడం సాధ్యం అయ్యింది.

రాష్ట్ర పన్నులు, కేంద్ర పన్నులు... పలు రకాలైన పన్నులతో దేశంలో ఏక మార్కెట్ లేదు. దారి సుంకం, ఎంట్రీ ట్యాక్స్, చెక్‌పోస్టులు వంటి అనేక అడ్డుగోడలు ఉన్నాయి. ఈ పరిస్థితి దేశమంతటా స్వేచ్ఛాయుత వర్తకానికి అడ్డుగోడలా మారింది. ఒకపక్క ప్రజల మీద పన్నుల భారం అధికంగా ఉండగా, అదే సమయంలో ప్రభుత్వానికి తగినంతగా పన్నుల ఆదాయం సమకూరటం లేదు. జీఎస్‌టీతో ఈ సమస్యలు చాలావరకూ పరిష్కారం కావచ్చు. జీఎస్టీ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పలు పరోక్ష పన్నులు తొలగిపోయాయి. అందులో ప్రధానంగా కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, సీవీడీ, కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ, ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవా పన్ను, రాష్ట్ర వ్యాట్, కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను, ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు- పందెం- జూదంపై పన్ను లాంటివి ఉన్నాయి.

ప్రస్తుతం మనదేశంలో ద్వంద్వ జీఎస్‌టీ విధానాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. కేంద్ర జీఎస్‌టీని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర జీఎస్‌టీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తాయి. సమీకృత జీఎస్‌టీని కేంద్ర ప్రభుత్వమే అమలు చేస్తుంది. ఒక వస్తువు లేదా సేవ అందించే ప్రదేశం, దాని వినియోగదారుడి ప్రదేశం ఒకే రాష్ట్రంలో ఉంటే దానిపై రాష్ట్ర జీఎస్‌టీ వర్తిస్తుంది. విపులంగా వివరిస్తే మొత్తం సెంట్రల్ జీఎస్టీ(సీజీఎస్టీ), స్టేట్ జీఎస్టీ (ఎస్‌జీఎస్టీ), ఇంటెగ్రేటెడ్ జీఎస్టీ (ఐజీఎస్టీ) అని మూడు వర్గీకరణలు చేశారు. కేంద్రం స్థాయిలో పన్నులన్నీ సీజీఎస్టీలో కలిసి పోతాయి. రాష్ట్రాల స్థాయిలో పన్నులన్నీ ఎస్ జీఎస్టీ పరిధిలోకి వస్తాయి. రెండు రాష్ట్రాలకు చెందిన సంస్థల మధ్య లావాదేవీలు ఐ జీఎస్టీ పరిధిలోకి వస్తాయి. ఒక వస్తువు లేదా సేవ ఓ రాష్ట్రంలో తయారై అదే రాష్ట్రంలో వినియోగమైతే దానిపై సీ జీఎస్టీ, ఎస్ జీఎస్టీ అమలవుతుంది. ఒక వస్తువు, సేవ ఒక రాష్ట్రంలో తయారై మరో రాష్ట్రంలో వినియోగమైతే (అంతర్రాష్ట్ర) అప్పుడు ఇంటెగ్రేటెడ్ జీఎస్టీ అమల్లోకి వస్తుంది. ఎగుమతులు చేసే వస్తు, సేవలకు జీఎస్టీ వర్తించదు. దిగుమతి చేసుకునే వస్తు, సేవలపై సీ జీఎస్టీ, ఎస్ జీఎస్టీ విధిస్తారు.

**జీఎస్టీలో ప్రధానాంశాలు :**

1. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జులై 1వ తేదీ నుంచి జీఎస్‌టీ విధానం అమల్లోకి వచ్చింది. జమ్మూకశ్మీర్ లో సైతం జీఎస్టీ అమల్లోకి వచ్చింది
2. వస్తువులపై పన్నులు, సేవలపై పన్నులు ఇలా సంక్లిష్టమైన పరోక్ష పన్నుల విధానం అమల్లో ఉంది. దీనికి బదులుగా ప్రభుత్వం తీసుకువచ్చిన ఏకీకృత పన్ను విధానమే జీఎస్‌టీ.
3. గతంలో అమల్లో వున్న పన్ను విధానాలను ఏకీకృతం చేస్తూ వచ్చిన పన్ను విధానమే జీఎస్టీ.
4. దిగుమతి చేసుకున్న వస్తువులపై ఇకపై ఐజీఎస్టీ అమల్లోకి వస్తుంది.
5. దిగుమతి కోవలోకి వచ్చే సేవలు సైతం ఐజీఎస్టీ విధానంలోకి వస్తాయి
6. జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్‌టీ రేట్లను నోటిఫై చేస్తాయి. ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలనుకున్నా, పెంచాలనుకున్నా.. అది జీఎస్‌టీ కౌన్సిల్‌కే సాధ్యం. జీఎస్టీ మండలికి కేంద్ర ఆర్థిక మంత్రి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. జీఎస్టీ మండలి ఆమోదిస్తేనే ఏ నిర్ణయం అయినా కార్యరూపంలోకి వస్తుంది. పన్ను రేట్ల నిర్ణయం, సవరణ, తొలగింపు, పెంపు- తగ్గింపు.. ప్రతి విషయంలోనూ తుది నిర్ణయాధికారం జీఎస్టీ మండలిదే.
7. జీఎస్‌టీ కౌన్సిల్ నాలుగు రకాలైన పన్ను శ్లాబులను ఆమోదించింది. దీని ప్రకారం 5, 12, 18, 28 శాతం పన్ను రేట్లు అమలవుతున్నాయి. ఒక్కో పన్ను శ్లాబు కింద వచ్చే వస్తువులు, సేవలు ఏమిటనేది ప్రభుత్వం నిర్ణయించింది. బంగారం, బంగారు ఆభరణాలకు మాత్రం 3 శాతం ప్రత్యేక జీఎస్‌టీ రేటు ప్రతిపాదించారు.
8. ప్రస్తుతానికి మద్యం, పెట్రోలియం ఉత్పత్తులు (ముడి చమురు, పెట్రోలు, డీజిల్, సహజ వాయువు, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్- ఏటీఎఫ్), విద్యుత్తులను జీఎస్‌టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్‌టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకోవచ్చు. జీఎస్‌టీ నుంచి వీటికి మినహాయింపు ఇచ్చినప్పటికీ ప్రస్తుతం ఎటువంటి పన్నులు ఉన్నాయో, వాటిన్నింటినీ చెల్లించాల్సిందే.

9. రూ.20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్న వారంతా జీఎస్‌టీ పరిధిలోకి వస్తారు. ఒక రాష్ట్రంలో జరిగే వ్యాపార లావాదేవీలపై కేంద్ర జీఎస్‌టీ, రాష్ట్ర జీఎస్‌టీ చెల్లించాల్సి వస్తుంది. రెండు వ్యాపార సంస్థల మధ్య లావాదేవీ అయితే సమీకృత జీఎస్‌టీ (ఐజీఎస్‌టీ) పరిధిలోకి వస్తుంది. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి ఐజీఎస్‌టీ విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్‌టీ ఉండదు. ఈ పరిమితి ప్రత్యేక రాష్ట్రాల (ఈశాన్య రాష్ట్రాల)కు రూ.10 లక్షలుగా నిర్ణయించారు. వ్యాపారుల విభజనకు సంబంధించి ఏడాదికి రూ.1.50 కోట్లలోపు టర్నోవర్ ఉన్న వ్యాపారుల్లో 90 శాతం రాష్ట్ర జీఎస్టీ పరిధిలో, మిగిలిన 10 శాతం కేంద్ర జీఎస్టీ పరిధిలో ఉంటారు.

10. జీఎస్టీ నుంచి కొన్నింటిని మినహాయించారు. సెక్యూరిటీస్ లావాదేవీలకు జీఎస్‌టీ లేదు. అంతేగాక ఎస్ఈజడ్ యూనిట్లు, ఎస్ఈజడ్ డెవలపర్లకు అందించే వస్తువులు, సేవలకు జీఎస్‌టీ నుంచి మినహాయింపు ఉంది.

11. ప్రతి దశలోనూ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ సదుపాయం లభిస్తుంది. దీనివల్ల వినియోగదారులపై భారం తగ్గుతుంది. పన్నుపై పన్ను లేకపోవడంతో ధరలు తగ్గే అవకాశం ఉంది. పన్నుల పరిధి విస్తృతం అవుతుంది. ప్రభుత్వానికి పన్ను ఆదాయం పెరిగే వీలు కలుగుతుంది. ప్రస్తుతం ఒక వస్తువును తయారు చేసే సంస్థ సెంట్రల్ ఎక్సైజ్ సుంకాన్ని చెల్లిస్తోంది. ఈ మొత్తాన్ని ఐటీసీ కింద వ్యాపారులకు ఇవ్వాలి. ఇప్పుడు అలా జరగట్లేదు. దీంతో ఆ వ్యాపారి ఆ పన్ను మొత్తానికి లాభాన్ని, వ్యాట్ (రాష్ట్రాలు విధిస్తాయి)ను కలిపి కొనుగోలుదార్లకు విక్రయిస్తున్నాడు. జీఎస్టీలో ఈ విధానం మారబోతోంది. వస్తువు తయారీదారు చెల్లించిన పన్ను మొత్తాన్ని ఐటీసీ రూపంలో వ్యాపారులు పొందే వీలుంటుందన్న మాట. అందువల్ల వ్యాపారులపై పన్ను వ్యయం తగ్గుతుంది. దీంతో వినియోగదార్లకు తక్కువ ధరకు వస్తువులు లభ్యమవుతాయి.

- జీఎస్టీ పన్ను రేట్లు 5-28 శాతం మధ్య ఉండటంతో వస్తువుల ధరలు మరింత పెరుగుతాయేమోనని వ్యాపారులు అనుకుంటున్నారు. ఈ పరిణామం తమ వ్యాపారంపై ప్రభావం చూపుతుందని కూడా ఆందోళన చెందుతున్నారు. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఒకటి ఉంది. జీఎస్టీలో ఒక వస్తువు లేదా సేవలపై 28 శాతం పన్ను విధించినప్పటికీ, ఆ మొత్తాన్ని ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ కింద వ్యాపారులు పొందొచ్చు. అందువల్ల జీఎస్టీతో ధరలు పెరగవన్న మాట. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వ్యాపారం నిమిత్తం వినియోగించిన వస్తువులపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందే వెసులుబాటు వ్యాపారులకు ఉంది.

12. వ్యాపార లావాదేవీల నమోదు, వాటిపై పన్ను చెల్లింపు, రిటర్న్‌లు దాఖలు సులభతరం అవుతాయి. పన్నుల్లో ఏకరూపత పెద్ద సౌకర్యం. లావాదేవీల వ్యయం తగ్గుతుంది.

13. పూర్తిగా కంప్యూటరీకరణతో జీఎస్‌టీని అమలు చేస్తున్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్ ఫైలింగ్... ఇలా అన్ని పనులు కంప్యూటర్ల ద్వారానే జరుగుతాయి.

14. జీఎస్‌టీ నిబంధనల ప్రకారం ఏదైనా వస్తువు లేదా సేవ మీద పన్ను తగ్గినప్పుడు, లేదా ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ పొందినప్పుడు ఆ వస్తువు లేదా సేవ ధర తగ్గాలి. ఇటువంటి సందర్భాల్లో ధర తగ్గిందీ లేనిదీ పరిశీలించి తగిన చర్యలు తీసుకునే విధానాన్నే 'యాంటీ- ప్రాఫిటరీంగ్'గా వ్యవహరిస్తున్నారు.

15. కాగితం రహిత పన్నుల చెల్లింపు విధానాన్ని అమలు చేయటానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఎలక్ట్రానిక్ చెల్లింపులను అనుమతిస్తారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్, క్రెడిట్ లేదా డెబిట్ కార్డు, నెఫ్ట్/ ఆర్‌టీజీఎస్ ద్వారా పన్నులు చెల్లించవచ్చు. చెక్కు లేదా బ్యాంకులో నగదు చెల్లించటానికి కూడా అవకాశం ఉంది. జీఎస్‌టీఎన్ నెంబరు తో ఒకటే చలాన్ నమోదు చేసి పన్ను చెల్లించవచ్చు.

16. వ్యాపారులు దాఖలు చేసే జీఎస్‌టీ రిటర్న్‌లు, జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ వివరాలు ఇతరుల చేతికి అందకుండా జీఎస్‌టీ నెట్‌వర్క్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది.

17. జీఎస్టీలో ప్రతి పన్ను చెల్లింపుదారునికి రేటింగ్ ఇస్తారు. ప్రతి ఒక్కరూ దీనిని చూసుకోవచ్చు. ఎవరికైతే మెరుగైన రేటింగ్ ఉంటుందో ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ అధికంగా పొందే వీలుంటుంది.

18. జీఎస్‌టీ అమల్లోకి వస్తే కంపెనీలకు నిర్వహణా వ్యయం బాగా తగ్గుతుంది. ఇప్పుడు చాలా కంపెనీలు కేంద్ర అమ్మకం పన్నును తప్పించుకోవడానికి ప్రతీ రాష్ట్రంలోనూ గిడ్డంగులను ఏర్పాటు చేసుకుంటున్నాయి. జీఎస్‌టీ అమల్లోకి వస్తే ఈ అవసరం ఉండదు. కంపెనీలు వ్యూహాత్మక ప్రాంతంలో ఒకేచోట భారీ గిడ్డంగులను ఏర్పాటు చేసుకొని అక్కడ నుంచి ఇతర ప్రాంతాలకు సరుకును రవాణా చేస్తాయి.

19. దేశంలో ఏ మూలకెళ్లినా వస్తువుల

ధరలు ఒకే విధంగా ఉంచే విధంగా ఏకీకృత పన్నుల విధానాన్ని అమలు చేయడమే జీఎస్‌టీ ముఖ్య ఉద్దేశం.

**జీఎస్టీతో ప్రయోజనాలు**

**మేకిన్ ఇండియా :**

ఒక వస్తువు ధర రాష్ట్రం మారినప్పుడల్లా మారడానికి కారణం ఆయా రాష్ట్రాలు విధిస్తున్న పన్నులే. దేశంలో వస్తువుల ధరలు ఒకే విధంగా ఉంచే ఏకీకృత పన్నుల విధానమే జీఎస్‌టీ. పన్నులను తగ్గించడం వల్ల జాతీయోత్పత్తి కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఎలాగంటే పన్నులు తగ్గిస్తే ధరలు దిగివస్తాయి. దానివల్ల ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. పన్నులు తక్కువగా ఉంటే పోటీని సమర్థవంతంగా తట్టుకొని దేశీయ కంపెనీలు ఎగుమతులు కూడా పెంచుకునే అవకాశముంటుంది.


అంతేకాక విదేశీ కంపెనీలు కూడా ఇక్కడే తయారీ యూనిట్లను నెలకొల్పడానికి ముందుకొస్తాయి. దీనివల్ల దేశ స్థూల జాతీయోత్పత్తి గణనీయంగా పెరుగుతుందని అంచనా. ఒకసారి దేశంలో జీఎస్‌టీ అమల్లోకి వస్తే దేశ జీడీపీ 1.5 శాతం నుంచి రెండు శాతం పెరుగుతుందని, ఎగుమతుల ద్వారా 15 బిలియన్ డాలర్ల అదనపు ఆదాయం సమకూరుతుందనేది నిపుణుల అంచనా. ఇది మేకిన్ ఇండియాకు ఇతోధికంగా సహాయపడుతుంది.

**వ్యాపార అనుకూలత :**

వ్యాపార లావాదేవీల నమోదు, వాటిపై పన్ను చెల్లింపు, రిటర్న్‌లు దాఖలు సులభతరం అవుతాయి. పన్నుల్లో ఏకరూపత పెద్ద సౌకర్యం. లావాదేవీల వ్యయం తగ్గుతుంది. అధికారుల విచక్షణతో ప్రమేయం లేకుండా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందవచ్చు. రాష్ట్రాల మధ్య చెక్‌పోస్టులు ఉండవు. దీనివల్ల సమయం, ఇంధనం ఆదా అవుతాయి. అవినీతి బెడద చాలావరకూ తొలగిపోతుంది. దేశవ్యాప్తంగా ఒకటే మార్కెట్. ఒక వస్తువుపై దేశవ్యాప్తంగా ఒకటే పన్ను అనే విధానం అమలు అవుతుంది.

**వినియోగదారులకు ప్రయోజనం**

ప్రజలకు కొన్ని రకాలైన వస్తువులపై




పన్ను భారం తగ్గుతుంది. ఇప్పుడు చెల్లిస్తున్న పన్నులతో పోల్చితే తక్కువ పన్ను చెల్లించి వస్తువులను సొంతం చేసుకోవచ్చు. వివిధ రకాలైన పన్నులను తొలగించి వాటి స్థానంలో ఒకటే జీఎస్‌టీని అమలు చేస్తున్నందున స్థానికంగా తయారయ్యే వస్తువుల ధరలు తగ్గుతాయి. వివిధ రకాలైన పన్నుల స్థానంలో ఒకటే పన్ను చెల్లిస్తే సరిపోతుంది కాబట్టి వినియోగదార్లకు తాము ఎంత పన్నుల భారాన్ని మోస్తున్నామనేది సులువుగా అర్థమవుతుంది.

**ముగింపు..**

జీఎస్‌టి వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల వసూళ్ల ప్రక్రియ సులభతరం అవుతుంది. అయిదారు రకాల పన్నులకు బదులు ఒకటే జీఎస్‌టీ వసూలు చేయవచ్చు. తద్వారా పన్నుల ఎగవేతను చాలావరకూ అరికట్టవచ్చు. పన్నుల భారం తగ్గుతుంది కాబట్టి వర్తకులు, వ్యాపారస్థులు కూడా ఎగవేతకు సిద్ధపడకపోవచ్చు. పన్నుల విధానం పారదర్శకంగా ఉంటుంది. అంతేగాక పన్నుల వసూళ్లకు ప్రభుత్వం వెచ్చించే వ్యయాలు తగ్గుతాయి. ప్రభుత్వ ఖజానాపై భారం గణనీయంగా తగ్గుతుంది. మనదేశంలో స్థూలజాతీయోత్పత్తి (జీడీపీ) లో పన్నుల ఆదాయం వాటా ఎంతో తక్కువగా ఉంది. ప్రస్తుతం మనదేశంలో జీడీపీలో పన్నుల వాటా దాదాపు 16 శాతం మాత్రమే. ఇతర అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలతో పోల్చితే ఇది చాలా తక్కువ. స్వల్పకాలంలోనే ఇది 20 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. తత్ఫలితంగా అభివృద్ధి కార్యకలాపాలకు ప్రభుత్వం అధికంగా నిధులు వెచ్చించగలిగే పరిస్థితి ఏర్పడుతుంది. ■


**యోజన చందా ఆన్‌లైన్‌లో**

భారత ప్రభుత్వ ప్రచురణల విభాగం వారి యోజన, ఇతర పత్రికలకు చందాను ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు. www.Bharatkosh.gov.in వెబ్ సైట్‌లో Publications' Divistion వారి linkను క్లిక్ చేసి సూచనలను అనుసరించండి. చెల్లింపులు నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ ద్వారా చెయవచ్చు. చందా వివరాలు సంవత్సరానికి రూ. 230/–, రెండు సంవత్సరాలకు రూ. 430/–, మూడు సంవత్సరాలకు రూ. 610/–లు.

*సీనియర్ ఎడిటర్*

# వ్యాపార సౌలభ్య సాధనలో జీఎస్టీ  పాత్ర

- డేనిష్ ఏ. హాషిం

- వర్షాకుమారి




**గతంలో పన్నుపై పన్ను చేరడంవల్ల ఉత్పత్తి/సేవల ఖర్చు పెరిగిపోయి చివరకు వినియోగదారుడికి చేరేసరికి వస్తుసేవల విలువ  ఎన్నోరెట్లు పెరిగిపోయేది. ఉదాహరణకు వంద రూపాయల విలువైన చొక్కాపై ఉత్పత్తిదారుడు 12 రూపాయలు సెంట్రల్ ఎక్సయిజ్ సుంకం చెల్లించి, ఆ తర్వాత  రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం విలువ ఆధారిత పన్ను 112 రూపాయలపై లెక్కగట్టవలసి వచ్చేది. సాధారణ వినియోగ దారుడు ఉపయోగించే వస్తువులలో 30 నుంచి 35 వరకు పన్నువిధింపు నుంచి మినహాయింపు పొందే అవకాశం వుంది**

దేశంలో అత్యంత కీలకమ్మైన పన్నుల సంస్కరణలపై వివిధ వర్గాలతో సుమారు 17 సంవత్సరాల పాటు సుదీర్ఘమైన సమావేశాలు, సంప్రదింపులు, చర్చోపచర్చల అనంతరము అనేక విభేధాలను పరిష్కరించుకున్న తర్వాత "వస్తు సేవల పన్ను (GST)" 2017 జూలై 1న అమలులోకి వచ్చింది. అటల్ బిహారీ వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు 2000లో  జీఎస్టీ నమూనా గురించి  ఆలోచించి తగిన ప్రతిపాదనలు చేసేందుకు 2003లో విజయ్ కేల్కర్ అధ్యక్షతన ఒక టాస్క్ ఫోర్స్  కమిటీని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచీ దాని అమలుకోసం తగిన విధివిధానాలను నిర్ధారించేందుకు కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి స్థిరంగా పనిచేసింది. ఫలితంగా జర్మనీ, ఇటలీ, బ్రిటన్, దక్షిణ కొరియా, జపాన్, కెనడా, ఆస్ట్రేలియా, రష్యా, చైనా, సింగపూర్, మలేషియావంటి 160కి పైగా జీఎస్టీ/వ్యాట్ వంటి సమీకృత పన్నువిధానాన్నిఅమలుచేస్తున్న దేశాల సరసన భారతదేశం కూడా చోటు సంపాదించుకున్నట్టయింది. పన్నుల ఎగవేత సమస్యను పరిష్కరించడానికి 1954లోనే జీఎస్టీని అమలు చేసిన మొట్టమొదటి దేశంగా ఫ్రాన్స్ తన ఖ్యాతి చాటుకున్నది. ప్రపంచ బ్యాంకు 190 దేశాలలో సర్వే నిర్వహించి తయారు చేసిన "ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్ రిపోర్ట్ 2017"లో భారత దేశం ఇప్పటికే ఒక శ్రేణి పెంచుకుంది.  జీఎస్టీ అమలు చేయడంవల్ల సులువుగా వ్యాపార నిర్వహణ సాధ్యపడే దేశాల్లో భారత దేశం తన స్థాయిని మరింత  పెంచుకునేందుకు వీలు కలుగుతుంది.

**జీఎస్టీ పై అవగాహన :**

తయారీదారు నుంచి  వస్తు/సేవలు వినియోగదారునికి చేరేవరకు గమ్యం ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పలురకాల ప్రత్యక్ష, పరోక్ష పన్నులను రద్దుచేసి ఒకే ఒక పన్ను (గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్) విధించడం ద్వారా దేశాన్ని ఒకే ఒక మార్కెట్‌గా మార్చింది. వివిధ రాష్ట్రాలలో అమలులో ఉన్న పన్ను విధింపులో తేడాలను, కట్టుబాట్లను రద్దుచేసి సులువుగా వ్యాపారం  కొనసాగించేందుకు వీలు కల్పించడమేగాక పన్ను ఎగవేతను తగ్గించడం, వసూళ్లను మెరుగు పరచడం, వ్యవస్థీకృత విభాగాన్ని విస్తరించడంవల్ల ఖజానాకు రావలసిన  ఆదాయం పెంచుకునేందుకు జీఎస్టీ వంటి సమీకృత పన్ను విధానం ఎంతగానో తోడ్పడుతుంది. పారిశ్రామిక ఉత్పత్తులపై ఇంతవరకు చెల్లించే

సి.ఐ.ఐ. లో వ్యాపార సులువు విభాగం డైరెక్టర్, న్యూఢిల్లీ.   E-mail: Danish_hashim@Yahoo.com

కన్సల్టెంట్, సి.ఐ.ఐ., న్యూఢిల్లీ.   E-mail: varshak.kumari44@gmail.com

పన్నులను ఇంతకు ముందున్న 25-28 శాతం నుంచి 18 శాతం వరకు తగ్గించగలిగారు. ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న 17 పరోక్ష పన్నులు, (8 కేంద్ర ప్రభుత్వపు పన్నులు 9 రాష్ట్ర స్థాయి పన్నులను) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే మరో 23 రకాల సుంకాలు (సెస్సులు) జీఎస్టీ వల్ల రద్దవుతాయి. ఇంతవరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పన్నుల విధానంవల్ల బహుళ రాబడులు, మదింపు కోసం ఉత్పత్తి దారులు/ సేవల సరఫరాదారులు అనేక పత్రాలు దాఖలు చేయవలసిన అవసరం లేకుండా పోతుంది. ఉత్పత్తిదారులు, సరఫరా దారుల నుంచి వస్తుసేవలు వినియోగదారులకు చేరేవరకు సమీకృత పన్ను విధింపు హేతుబద్ధంగా జరుగుతుంది. జీఎస్టీ విలువను ప్రతి దశలోను వసూలు చేస్తున్నప్పటికీ పన్ను క్రెడిట్ విధానం ద్వారా మునుపటి దశల్లో క్రమంగా వసూలైన లెవీ రద్దవుతూ ఉంటుంది. ఈ సరఫరా గొలుసులో వినియోగదారునికి చివరి డీలర్ జోడించిన జీఎస్టీ పైకి వెళు తుంది. ఇలా గమ్యస్థానం-ఆధారిత పన్నులో ప్రతి దశలో "ఇన్‌పుట్ క్రెడిట్" లభించే సదుపాయం ఉండడంవల్ల పన్నుపై పన్ను విధింపు లేకుండాచేసుకోవడంలో సహాయ పడుతూ ఉంటుంది. ఫలితంగా వస్తుసేవల ధరలను అదుపులో ఉంచడంతో వినియోగ దారులకు లబ్ది చేకూరుతుంది. గతంలో పన్ను పై పన్ను చేరడంవల్ల ఉత్పత్తి/సేవల ఖర్చు పెరిగిపోయి చివరకు వినియోగదారుడికి చేరేసరికి వస్తుసేవల విలువ ఎన్నోరెట్లు పెరిగిపోయేది. ఉదాహరణకు వంద రూపాయల విలువైన చొక్కాపై ఉత్పత్తిదారుడు 12 రూపాయలు సెంట్రల్ ఎక్సయిజ్ సుంకం చెల్లించి, ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం 15 శాతం విలువ ఆధారిత పన్ను 112 రూపాయలకు లెక్కగట్టవలసి వచ్చేది.

తమ వ్యాపార విస్తరణకు ప్రస్తుతం ఎదుర్కొంటున్న అడ్డంకులన్నింటినీ అధిగ మించేందుకు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో రకరకాల పన్నులు చెల్లించే అవసరం లేకుండా ఏదో ఒక చోట మాత్రమే పన్నులు చెల్లించి రాష్ట్రాల సరిహద్దులతో నిమిత్తం లేకుండా దేశమంతటా తమ వస్తువులను, సేవలను సరఫరా చేసేందుకు సమీకృత పన్ను చెల్లింపు విధానం ఎంతగానో తోడ్పడు తుంది. సరకు రవాణా సమయంలో రాష్ట్రాల సరిహద్దుల్లో ఉండే తనిఖీ కేంద్రాల వద్ద అనుమతి కోసం వేచివుండాల్సిన అవసరం లేకపోవడంవల్ల సమయంతోబాటు ఇతర లావాదేవీల ఖర్చులు కూడా ఆదా అవుతాయి. ఒక అంచనా ప్రకారం సరిహద్దుల్లో అనుమతిపత్రాల తనిఖీ సందర్భంగానే ట్రక్కు రవాణా సమయంలో సుమారు 60 శాతం సమయం వృధా అవుతోంది.


జీఎస్టీలో 5, 12, 18, 28 శాతం వంతున నాల్గు దశలలో పన్ను విధింపునకు అవకాశం ఉంటుంది. ఇందులో అత్యవసర వస్తువులకు తక్కువ, విలాసవంతమైన లేదా అసాధారణ వినియోగ వస్తువులకు హెచ్చు పన్ను విధించే అవకాశం ఉన్నందువల్ల పన్నుల రూపంలో రాష్ట్రాలకు లభించే ఆదాయాన్ని భర్తీ చేసుకోవడం కూడా సులువుగానే ఉంటుంది. సాధారణ వినియోగ దారుడు ఉపయోగించే వస్తువులలో 30 నుంచి 35 వరకు పన్నువిధింపు నుంచి మినహాయింపు పొందే అవకాశం ఉన్నందు వల్ల ధరలను తగ్గించడంలో సహాయ పడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇందువల్ల జీఎస్టీ అమలు విధానంలో పన్నురహితమైన లేదా పన్నుల విధింపు నుంచి మినహాయింపు పొందిన వస్తువుల ఎగుమతులు ఉండబోవని ఆశించవచ్చు. అంతే గాకుండా పన్నుల రూపంలో కేంద్రం లేదా రాష్ట్రాలకు లభించవలసిన రాబడులను తగ్గించే ప్రతికూల అంశాల ప్రభావాన్ని రూపు మాపేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు.

జీఎస్టీ కింద దాదాపు 60 శాతం వస్తువులపై 18 శాతం లేదా 28 శాతం వద్ద పన్ను విధించే అవకాశం ఉంది. వీటిలో దాదాపు 20 శాతం వస్తువులపై 28 శాతం వరకు పన్నువిధించవచ్చు. ఇందులో చాలావరకు చాక్లెట్లు, చూయింగ్ గమ్, షాంపూ, పరిమళ ద్రవ్యాలు, రంగుల వంటి విలాసవంతమైన లేదా ప్రతికూల వియోగవస్తువులే కావడం గమనించదగ్గ అంశం. ప్రస్తుతానికి ఎక్సయిజు, విద్యుచ్ఛక్తి, స్టాంప్ డ్యూటీ వంటి సుంకాలను, మద్య పానీయాలు, పెట్రోలియం ఉత్పత్తులను (ముడి, సహజ వాయువు, పెట్రోల్, డీజిల్ లాంటివి) జీఎస్టీ పరిధిలో చేర్చకుండా వెలుపలే ఉంచారు. 20 లక్షల రూపాయల టర్నోవర్ కు లోబడి, వ్యాపారపరంగా ఇతర ప్రాంతాలకు భారీఎత్తున సరఫరా చేయడానికి వీలులేని వస్తువ్యాపారంచేసే వర్తకులు జీఎస్టీ రిటర్నులు దాఖలు చేయనక్కరలేదు.

ఇప్పటికే అమలులో ఉన్నవిధానాలను అనుసరిస్తూ పన్నువసూలు చేసుకునే సంస్థలు, ముఖ్యంగా త్వరితంగా అమ్ముడయ్యే ఆకర్షణీయమైన వినియోగ వస్తువులు (ఎఫ్ఎంసీజీ) తయారు చేసే సంస్థలపైనా, వాటి ఉత్పత్తుల పైనా, భవన నిర్మాణ రంగంలోని సంస్థలపైనా, కొత్తగా అమలు లోకి వచ్చిన జీఎస్టీ విధానం ప్రస్తుతానికి తాత్కాలికంగానైనా తీవ్రమైన ప్రభావం కలిగిస్తుంది. మరీ ముఖ్యంగా వివిధ రాష్ట్రాలలో ఎఫ్ఎంసీజిపై ప్రభావం వేర్వేరుగా ఉంటుంది. అంతకు ముందున్న సీఎస్టీ వల్ల ఇలాంటి వ్యాపారులు తమ ఉత్పత్తులను పక్కరాష్ట్రాలకు ఎగుమతి చేయడంవల్ల వస్తువుల సుమారు 2 శాతం మేరకు ప్రయోజనం పొందుతారు. అలాగే **ఆటోమొబైల్ రంగంలో ఉత్పత్తులపై ఇప్పటివరకు దాదాపు 50 శాతం వరకు ఉన్న వివిధ రకాలైన పన్నులు 43 శాతానికి (28 శాతం జీఎస్టీ+15 శాతం సుంకాలు కలిపి) తగ్గిపోవడం వల్ల ఆటొమొబైల్ రంగం గణనీయంగా లబ్ధిపొందే అవకాశం ఉంది** అందువల్ల జీఎస్టీ అమలు తర్వాత

ఎఫ్ఎంసీజీ, ఆటోమొబైల్ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుముఖం పడుతున్నాయి.

### వ్యాపార సౌలభ్య సాధనలో జీఎస్టీ తోడ్పాటు




భారత పారిశ్రామిక మండళ్ల సమాఖ్య కేపీఎంజీ సంస్థతో కలిసి నిర్వహించిన ఒక సర్వేద్వారా ఇదివరకే పరోక్షపన్నుల అమలు విధానం వల్ల వివిధ రాష్ట్రాలలో వ్యాపార విస్తరణకు ఎదురవుతున్న ఇబ్బందులను వెల్లడిస్తూ ప్రభుత్వానికి ఒక నివేదికను అందజేసింది. ఏ వస్తువుల పై ఎలాంటి రాయితీలు వర్తిస్తాయో స్పష్టత లేకపోవడం, ముఖ్యంగా సరకు రవాణా సందర్భంగా వివిధ రాష్ట్రాల్లో వేర్వేరు తరహాలలో పన్నులు చెల్లించవలసిరావడం వల్ల పన్నులపై పన్నులు వేస్తూపోవడంతో చివరకు వినియోగదారునిపై పడే భారం తడిసి మోపెడవుతోందని హెచ్చరించింది. అంతేగాక తమ ప్రతినిధులకు ఎక్కడ ఎలాంటి ముదరాలు ఇవ్వాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొనడం వ్యాపార విస్తరణకు ప్రతిబంధకంగా తయారైందని ఈ నివేదిక ఆవేదన వ్యక్తం చేసింది. అలాగే ఒక్కో రాష్ట్రము ఒక్కో విధమైన చట్టాన్ని అమలు చేయడం వల్ల ఏ రాష్ట్రంలో ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది తలెత్తుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొనడం వల్ల వ్యాపారాలు, పారిశ్రామిక వేత్తలు అడుగు ముందుకు వేయలేక పోతున్నారని ఈ నివేదిక వివరించింది. ఈ సమస్యలన్నింటినీ అధిగమించేందుకు దేశమంతటా ఒకే పన్ను విధానాన్ని అమలుచేయడమే శరణ్యమని ఈ నివేదిక అభిప్రాయపడింది.

జీఎస్టీ అమలు చేయడంవల్ల కలిగే లాభాల నేపథ్యంలో వ్యాపారం చేయడం సులభతరం చేయు డానికి ఎలా తోడ్పడుతోందో క్రింది అంశాల ద్వారా తెలుసుకోవచ్చు.

**(1) అమలులో సులభతరమైన విధానం:**

గతంలో వివిధ రకాలైన పరోక్ష పన్నుల మదింపు కోసం అనేకమంది అధికారుల చుట్టూ తిరగాల్సిఉండడం వల్ల రిటర్నులు దాఖలు చేయడంలోనే విపరీతమైన జాప్యం జరిగిపోయేది. అన్ని రకాలైన పరోక్ష పన్నులను జీఎస్టీలో కలిపివేయడం వల్ల ఒకే పన్నుమదింపు సరళమైపోయి వ్యాపారం సులభసాధ్యమవుతోంది. వ్యాపారస్తులు జీఎస్టీనెట్ వర్క్ (జిఎస్టిఎన్) వేదికను వినియోగించుకుని తమ వివరాలను నమోదు చేసుకోవడం, ఆన్‌లైన్‌లోనే పన్నులు చెల్లించడం, అదనంగా చెల్లించిన పన్ను వాపసు తీసుకోవడం, అధికారులతో చర్చించి తమ సమస్యలను తక్షణమే పరిష్కరించుకోవడం సాధ్యమవుతుంది. ఈ నెట్‌వర్క్ ఫలితంగా అమలు సులభతరమేగాక పారదర్శకంగా, కాగితాలు అవసరంలేని అవినీతి రహితమైన పాలనద్వారా మరింత ముందుకు వెళ్లి వ్యాపారాన్ని మరింత సమర్థతతో విస్తరించుకోగల అవకాశం లభిస్తుంది.

**(2) రాష్ట్రాలమధ్య సరకు రవాణా మరింత సులువు:**

గతంలో వివిధరాష్ట్రాల పన్నుచెల్లింపులు, పత్రాల తనిఖీలకోసం చెక్ పోస్టులవద్ద వాహనాలు నిలిచిపోవడంవల్ల అంతర్ రాష్ట్ర సరకు రవాణాలో విపరీతమైన జాప్యం జరిగేది. ప్రవేశపన్ను, ఆక్ట్రాయ్ సుంకంతోసహా అన్నిరకాల పరోక్షపన్నులను విలీనంచేసి జీఎస్టీని అమలు చేయడం సులువైంది. దీనివల్ల వ్యాపారులకు సరకు రవాణా ఖర్చులు, సమయం కూడా ఆదా అవుతుండడంతో వినియోగదారులకు వస్తు సేవలను మరింత చౌకగా అందజేసే అవకాశం కలుగుతుంది. జీఎస్టీ అమలు తర్వాత వివిధ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టులను రద్దు చేయడంవల్ల ట్రక్కుల రవాణా సమయం గణనీయంగా తగ్గినట్టు స్పష్టమవుతోంది.

**(3) అందరికీ ఒకే సమన్వయ వేదిక :**

పన్ను అధికారులను, చెల్లింపుదారులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా సమస్యల పరిష్కారానికి జీఎస్టీఎన్ చక్కటి సమన్వయ వేదికగా వినియోగపడుతుంది. సరఫరాదారులు, కొనుగోలుదారులు, అధికారులు తమకు కావలసిన సమాచారాన్ని గ్రహించి తమవద్దఉన్న పత్రాలు అందుకు అనువుగా ఉన్నాయో లేదో సరిచూసుకోవచ్చు. అలాగే పెట్టుబడి పన్నులను బట్టి అమ్మకపు పన్నులో రాయితీలను వ్యాపారి ఖాతాలోకి వెంటనే జమచేసే అవకాశం ఉంది. అయితే ఇదే సందర్భంగా తమకు రావల్సిన రాయితీలు సక్రమంగా జమ కావాలంటే తాము ఎవరినుంచి కొనుగోళ్లు చేశామో వారుకూడా సక్రమంగా రిటర్నులు దాఖలు చేసేలా చూడాల్సి ఉంటుంది. ఇలా అందరూ బాధ్యతగా వ్యవహరించడానికి ఈ జీఎస్టీఎన్ పునాది అవుతుంది.

**(4) తగ్గనున్న పన్నుల భారం :**

గతంలోలా కాకుండా ముడిపదార్థాల కొనుగోలు కోసం వివిధ దశలలో చెల్లించిన పన్ను మొత్తాన్ని తగ్గించడం ద్వారా పన్నుపై మళ్ళీ పన్ను చెల్లింపు విధానానికి స్వస్తి పలికినట్టయింది. ఇందువల్ల ప్రతి ఒక్కరూ సక్రమంగా రిటర్నులు దాఖలు చేసే సరఫరాదారులనే ఎంచుకోవాల్సి ఉంటుంది.

అంతేగాకుండా అందరు తమ వంతుగా సకాలంలో సరైన రిటర్నులు దాఖలు చేయడం వల్ల ఉత్పత్తి ఖర్చు తగ్గడంతో ధరలుకూడా తగ్గిపోతాయి.

**(5) దేశమంతటా ఒకే మార్కెట్ :**

దేశమంతటికి ఒకే రకమైన పన్నుల విధానం అమలు జరుగుతుండడం వల్ల తయారీదారులు ముడిపదార్థాల లభ్యత, ఉత్పత్తి కేంద్రాలు, గిడ్డంగుల ఏర్పాటు, గిరాకీ, సరఫరా సమయం వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని హేతుబద్ధమైన నిర్ణయాలు చేయగలుగుతారు. అంతేగాకుండా దేశమంతటా ఒకే విధమైన సులువైన రిజిస్ట్రేషన్ పద్ధతి ఉండడం వల్ల ఇతర రాష్ట్రాలకు వ్యాపారాన్ని విస్తరించడంతో మరింత చొరవ చూపగలుగుతారు.

**(6) ఎగుమతి సామర్థ్యం పెరిగే అవకాశం:**

గతంలో పన్నులకు సంబంధించిన అనేక అంశాలలో లావాదేవీల ఖర్చుతో కలిపి, ధరలు పెంచుతూ పోవడం, పన్నులపై కూడా మరో రకమైన పన్నులు చెల్లించవలసి రావడంతో భారత దేశపు ఉత్పత్తులలో చాలావాటికి ప్రపంచ మార్కెట్లో పోటీని ఎదుర్కొనే సామర్థ్యం ఉండేదికాదు. జీఎస్టీ అమలుతో ఇప్పుడు పన్నులపై పన్ను వేసేపద్ధతికి మంగళం పడగలగడం వల్ల తక్కువ ధరలతోనే ప్రపంచ మార్కెట్‌లో కూడా సులభంగా పోటీపడగలుగుతాం. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి అనేక దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు తమ పన్నుల విధానాలను సరళం చేసిన తర్వాత గణనీయంగా అభివృద్ధి సాధించాయి. న్యూజీలాండ్‌లో 1986నుంచి జీఎస్టీ అమలు ప్రారంభించగా ఆ మరుసటి సంవత్సరం నుంచి ఎగుమతులు దాదాపు 22 శాతం వరకు పెరిగాయి.

**(7) అటకెక్కనున్న పక్షపాత ధోరణి :**

ఇప్పటివరకు ఇతర పరోక్ష కారణాలు /ప్రయోజనాల గురించి ఆలోచించకుండా తమకు ఏ రాష్ట్రంలో వనరుల కేటాయింపు, పన్నుల మినహాయింపు లభిస్తుందన్న అంశాలకే ప్రాధాన్యం ఇవ్వడమనేది వ్యాపార లక్షణంగా ఉండేది. దీనివల్ల వ్యాపారులు తమ వాణిజ్య సామర్థ్యాన్ని పక్కనపెట్టి ఇతర కార్యక్రమాల ద్వారా సత్తా చాటుకునేందుకు ప్రయత్నించేవారు. ఫలితంగా వారి సంస్థలు తమ అసలైన సామర్థ్యాన్ని కోల్పోయి కొంతకాలం తర్వాత మూతపడేవి. అయితే ఇప్పుడు అన్ని రాష్ట్రాలు ఒకే విధమైన పన్ను విధానాన్ని అనుసరించవలసి ఉండడంవల్ల వ్యాపారాలు ఇతర అంశాలను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులను చౌకధరలకే అందించగల సామర్థ్యాలని నిరూపించుకోవలసి ఉంటుంది.

**(8) చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు వరదాయిని :**

గతంలో 5 లక్షల రూపాయల వార్షిక టర్నోవర్ గలిగిన సంస్థలన్ని కూడా విలువ ఆధారిత పన్ను చెల్లింపు కోసం రిజిస్టర్ చేసుకోవలసివచ్చేది. ఒకవేళ ఇతర రాష్ట్రాలలో వ్యాపారం నిర్వహించాల్సివస్తే వలురకాలైన పన్నుల చెల్లింపునకు సంబంధించిన వివిధ పద్ధతులు పాటించ వలసిఉంటుంది. ఇదంతా చిన్న పరిశ్రమలపై పెనుభారంగా ఉండడమేగాక తప్పనిసరిగా ఆడిటర్లను ఆశ్రయించాల్సి వచ్చేది. అయితే జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత చిన్న సంస్థలు ఎవరికివారే తమకు సంబంధించిన అన్ని అంశాలను జీఎస్టీ నెట్ ద్వారా అనుసంధానం చేసుకుని సమస్యలను పరిష్కరించుకోవడం వల్ల ఆడిటర్ల చుట్టూ తిరిగి సొమ్ము, సమయం వృధాచేసుకోవలసిన అవసరం ఉండదు. అంతేగాకుండా అదనపు పన్ను చెల్లించివుంటే సులువుగా తిరిగిరాబట్టుకునే అవకాశం కూడా ఉండడం వల్ల చిన్న పారిశ్రామిక వేత్తలు తమ వ్యాపార నిర్వహణాసామర్థ్యం నిరూపించుకోవడంపైనే దృష్టినంతటిని నిలిపి తమ విజయం సాధించవచ్చు.

**ముందున్న మార్గం :**

వ్యాపార నిర్వహణను సులభతరం చేయడమేగాక ఒకవైపు అటు ఉత్పత్తిదారులు, ఇటు వినియోగదారులపై కూడా పన్నుభారం తగ్గిస్తూనే,మరోవైపు పన్నుసేకరణ రూపంలో ప్రభుత్వఖజానాకు రావలసిన ఆదాయాన్ని కూడా గణనీయంగా పెంచగలలని జీఎస్టీ ప్రమాణం చేస్తోంది. ఈ పన్నుల సంస్కరణల వల్లకలిగే ప్రయోజనాలలో ఉత్పత్తిదారులు, వినియోగదారులు, ప్రభుత్వం కూడా భాగస్వాములవుతారు. అంతేగాక ఈ ప్రక్రియలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కూడా పాలుపంచుకుంటూండడంవల్ల సహకారపద్ధతిలో సాగే ఫెడరలిజంపై స్పష్టత ఏర్పడుతుంది. అందరికీ లాభదాయకమైన జీఎస్టీని అమలులోకి తేవడంపై అందరిని ఒక్కతాటిపైకి తెచ్చి ఐక్యత సాధించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నడుస్తున్న భారత ప్రభుత్వాన్ని, అభినందించక తప్పదు.

జీఎస్టీ చట్టం వల్ల వ్యాపార సౌలభ్యత చేకూరుతుందనడంలో ఎవరికీ ఎలాంటి సందేహాలు ఉండనక్కర్లేదు. అయితే పన్నుల విధానం సరళతరం చేసినందువల్ల పన్నుల భారం తగ్గడంతోబాటు, ఉత్పత్తి, తదితర ఖర్చులు ఆదా అవడం, సరకు రవాణాపై ఆంక్షలు తొలగడం వల్ల వ్యాపార విస్తరణకు అవకాశాలు మెరుగుపడడం వంటివి వాటిని నేరుగా లభించే ప్రయోజనాలుగా చెప్పవచ్చు. ఇలాంటి సమగ్రమైన సంస్కరణను విజయవంతంగా అమలు చేయడంతోపాటు తదుపరి స్థాయికితీసుకెళ్లి నిరంతరంగా అభివృద్ధి చేయటానికి ప్రయత్నించాలి. నిజానికి ఒకే జాతి–ఒకే పన్ను నినాదానికి అనుగుణంగా తయారైన జీఎస్టీ అమలు విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్లి ఐదంచెల పన్నును

***తరువాయి 50వ పేజీలో...***

# వినియోగదారుడి దృష్టికోణం నుంచి జీఎస్‌టి

**– సూరజ్ జైస్వాల్**



**వస్తు సేవల పన్ను (జీఎస్‌టి) అనేది పరోక్ష పన్ను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే దాదాపు అన్ని రకాల ఇతర పరోక్ష పన్నుల స్థానంలో దీనిని తీసుకువచ్చారు. అయితే పెట్రోలియం, మద్యం,రియల్ ఎస్టేట్ వంటి కొన్ని రంగాలను మాత్రం జి.ఎస్.టి పరిధికి వెలుపలే ఉంచారు. ఇవి మాత్రం గత పన్నుల విధాన పరిధిలోనే ఉంటాయి. కస్టమ్స్ సుంకాన్ని కొనసాగించారు కాని దానిని జీఎస్‌టితో అనుసంధానం చేశారు. స్థానిక సంస్థలు అంటే మునిసిపాలిటీలు, గ్రామ పంచాయితీలు విధించే పన్నులను కూడా దీనినుంచి మినహాయించారు.**

ఎవరు చెల్లిస్తున్నారు, ఎవరు వసూలు చేస్తున్నారు అన్న దానిని బట్టి పన్నులు రెండు రకాలు. అందులో ఒకటి ప్రత్యక్ష పన్నులు, రెండోది పరోక్ష పన్నులు. సాధారణంగా రాబడి, ఆదాయం, సంపదపై విధించే పన్నును ప్రత్యక్ష పన్నులు అంటాం. ఆదాయపన్ను, కార్పొరేషన్ టాక్స్, సంపద పన్ను, ఆస్తిపన్ను ఇలాంటివి ప్రత్యక్ష పన్నులకు కొన్ని ఉదాహరణలు. ఇక పరోక్ష పన్నులంటే వస్తువులు లేదా సేవల లావాదేవీలపై వేసే పన్నులు. దీనిని అమ్మకం దారు లేదా కొనుగోలు దారు భరించవలసి ఉంటుంది. అయితే చాలా సందర్భాలలో దీనిని కొనుగోలు దారులకే బదిలీ చేస్తుంటారు. విదేశాల నుంచి దిగుమతి అయిన వస్తువులపై విధించే కస్టమ్స్ సుంకం, ఏదైనా వ్యాపార సంస్థ అందించే సేవలపై విధించే సేవల పన్ను, సరకుల తయారీపై విధించే ఎక్సైజ్ సుంకం, వస్తువుల అమ్మకంపై విధించే అమ్మకపుపన్ను వంటివన్నీ పరోక్ష పన్నులకు కొన్ని ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు. వస్తు సేవల పన్ను (జీఎస్‌టి) అనేది పరోక్ష పన్ను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే దాదాపు అన్ని రకాల ఇతర పరోక్ష పన్నుల స్థానంలో దీనిని తీసుకువచ్చారు.

జి.ఎస్.టి 2017 జూలై 1 వతేదీ నుంచి అమలులోకి వచ్చింది. దీనిలో ఉన్న ముఖ్యమైన అంశం, ఏదైనా వస్తు లేదా సేవలపై దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో పన్ను ఒకే రకంగా ఉంటుంది. అయితే పెట్రోలియం, మద్యం,రియల్ ఎస్టేట్ వంటి కొన్ని రంగాలను మాత్రం జి.ఎస్.టి పరిధికి వెలుపలే ఉంచారు. ఇవి మాత్రం గత పన్నుల విధాన పరిధిలోనే ఉంటాయి. కస్టమ్స్ సుంకాన్ని కొనసాగించారు కాని దానిని జీఎస్‌టితో అనుసంధానం చేశారు. స్థానిక సంస్థలు అంటే మునిసిపాలిటీలు, గ్రామ పంచాయితీలు విధించే పన్నులను కూడా దీనినుంచి మినహాయించారు. ఇలాంటి కొన్ని మినహాయింపులు తప్ప దేశంలో ఇంతకు ముందు వర్తిస్తూ వచ్చిన అన్ని రకాల పరోక్షపన్నుల స్థానంలో జీఎస్‌టి అమలులోకి వచ్చింది. జీఎస్.టిలో కలిసిపోతున్న కొన్ని ప్రధాన పరోక్షపన్నులలో ఎక్సైజ్ సుంకం, సేవల పన్ను,ప్రత్యేక అదనపు కస్టమ్స్ సుంకం, రాష్ట్రాలు విధించే విలువ ఆధారిత పన్ను (వ్యాట్) రాష్ట్రాల అమ్మకపు పన్ను, వినోదపన్ను, ప్రవేశపన్ను, విలాసపన్ను వంటి వాటిని చెప్పుకోవచ్చు.

జీఎస్‌టి అమలువల్ల మూడు వర్గాల వారిపై ప్రభావం పడుతుంది. అందులో

సెంటర్ ఫర్‌బడ్జెట్, గవర్నెన్స్ అకౌంటబిలిటి (సి.బి.జి.ఏ), న్యూఢిల్లీ.
E-mail: suraj@cbgaindia.org

ఒకటి వినియోగదారులు, రెండోది ప్రభుత్వం,మూడోది వ్యాపార సంస్థలు.గత పన్నుల విధానం కంటె జిఎస్‌టి ఏ రకంగా భిన్నమైనది,వినియోగదారులపై దాని ప్రభావం ఏమిటి వంటి విషయాలను ఈ వ్యాసంలో చర్చించే ప్రయత్నంచేస్తాను.

### గతంలోని పన్ను విధానాలకంటె జిఎస్‌టి ఏరకంగా భిన్నమైనది?

వినియోగదారులు వ్యక్తిగత అవసరాల కోసం ఏదైన వస్తువును కొనుగోలు చేసినపుడు అది దాని ఉత్పత్తి, సరఫరాకు సంబంధించి ఎన్నో దశలను దాటుకుంటూ వస్తుంది. డబ్బు చెల్లించి పొందే సేవలకు సంబంధించికూడా ఎన్నో దశలు ఉన్నాయి. ఈ మొత్తం ప్రక్రియలో వివిధ దశలలో ఒకటి కంటే ఎక్కువ పరోక్ష పన్నులు ఇంతవరకూ విధిస్తూ వచ్చారు. ఇందులో కొన్ని కేంద్ర ప్రభుత్వం విదించిన పన్నులు అయితే మరికొన్ని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తూ వచ్చిన పన్నులు. ఉదాహరణకు భారత దేశంలో తయారైన ఒక టెలివిజన్ సెట్‌నే తీసుకుంటే, అందులో విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న విడిభాగాలేవైనా ఉంటే వాటికి కస్టమ్స్ సుంకం చెల్లించాలి. టివి తయారైె ఫ్యాక్టరీ నుంచి వెలుపలకు వచ్చేటపుడు ఎక్సైజ్ సుంకం చెల్లించాలి. తయారీ దారునుంచి టోకు వర్తకుడికి చేరిన దశలో అమ్మకపుపన్ను చెల్లించాలి.చివరకు టోకు వర్తకుడినుంచి చిల్లర వర్తకుడికి చేరిన దశలో విలువ ఆధారిత పన్ను (వ్యాట్) చెల్లించాల్సి రావచ్చు. ఇక ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్ళే సరకులు విషయంలో పన్నుల విధానం మరింత సంక్లిష్టంగా ఉండేది. వీటిపై కేంద్రం విధించే కేంద్ర అమ్మకపు పన్ను ఒక్కో రాష్ట్రంలో ఒక్కోరీతిగా ఉండేది. ఉదాహరణకు జి.ఎస్.టి అమలులోకి రాకుముందు మహారాష్ట్రలో విలువ ఆధారితపన్ను (వ్యాట్) 12.5 శాతం ఉంటే, గుజరాత్‌లో అదే పన్ను 15 శాతం ఉండేది. చాలా సందర్భాలలో కొన్నిరకాల సరకుల వాడకాన్ని లేదా కొన్ని రకాల సేవలను నిరుత్సాహపరిచేందుకు విలాస పన్ను, సిన్ టాక్స్ వంటి వాటిని కూడా విధించేవారు. రకరకాల పన్నులు, బహుళ దశలలో విధించే పన్నులలో సంక్లిష్టత వంటి వాటి కారణంగా రెండు ప్రధాన సమస్యలు ఉత్పన్నమయ్యాయి. మొదటి పన్ను చెల్లింపు దారులు పన్నుమదింపు చేసిదానిని చెల్లించడం సంక్లిష్టంగా మారి పన్ను ఎగవేతలకు అవకాశం కల్పించింది. ఇక రెండోది ప్రతి కొత్త పన్ను అమ్మకపు ధరపై విధిస్తుండడంతో ఇంతకు ముందు దశలలో విధించిన పన్నుకు కూడా కొత్త పన్ను పడేది. అంటే ఇప్పటికే ఇంతకు ముందు దశలో చెల్లించిన పన్నుపై పన్నువేయడమన్నమాట.

ఉదాహరణకు ఎ టోకు వర్తకుడు, బి– చిల్లర వర్తకుడు, సి– వినియోగదారుడు అని అనుకుందాం. సి 130 రూపాయల ధరగల వస్తువుపై 20 శాతం పన్ను చెల్లించాడని అనుకుందాం. అంటే అందులో చిల్లర వర్తకుడైన బి, టోకు వర్తకుడైన ఎ నుంచి కొనుగోలు చేసినపుడు చెల్లించిన పన్నులు కూడా కలిసి ఉన్నాయి. కాని సీ, సరకు అసలు ధర రూ 100 మరో 20 రూపాయలపై పన్ను చెల్లించడమే కాకుండా బి ఇప్పటికే చెల్లించిన పన్నుపై (పదిరూపాయలు, పదిరూపాయలపై 20 శాతం) పన్ను చెల్లిస్తాడు. ఇలా పన్నుపై పన్ను చివరకు వినియోగదారుడు ఆ వస్తువుపై చెల్లించే అంతిమ ధరను పెంచేస్తోంది.

ప్రస్తుత కొత్త జి.ఎస్.టి విధానంలో ఒక సరకు, సేవపై ఒక పన్ను రేటు మాత్రమే ఉంటుంది. ఆదికూడా అన్ని రాష్ట్రాలలో ఒకే రకంగా ఉంటుంది. అలాగే ప్రతి తయారీదారు, అమ్మకందారు, వ్యాపార సంస్థ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటిసి) పథకం కింద ప్రయోజనం పొందడానికి వీలుంటుంది. ఇంతకు ముందు చెప్పుకున్న ఉదాహరణనే జిఎస్‌టి దృష్టితో పరిశీలించి చూద్దాం. బి 110 రూపాయల ఇన్‌పుట్ కొనుగోలుచేస్తే అందులో పన్ను చెల్లింపు పది రూపాయలు ఉంటుంది. ఏ ఈ మొత్తాన్ని కొనుగోలు దారు వివరాలతో సహా (అంటే బి గురించిన వివరాలు) ప్రభుత్వానికి చెల్లిస్తాడు. దీనితో బి పది రూపాయల ట్యాక్స్ ఇన్‌పుట్ క్రెడిట్‌ను పొందుతాడు. ఆ తర్వాత బి ఆ సరుకును సి కి 130 రూపాయల ధరకు అమ్మినపుడు బి ప్రభుత్వం వద్ద డిపాజిట్ చేయాల్సిన పన్ను మొత్తం 13 రూపాయలు (ఏకీకృత జిఎస్‌టి ఇప్పుడు పదిశాతం). అయితే బి కి ఇప్పటికే పది రూపాయల ట్యాక్స్ క్రెడిట్ ఉన్నందున బి ఇక చెల్లించాల్సిన మొత్తం మూడు రూపాయలు మాత్రమే. ఇలా పరోక్ష పన్నుల విధానాన్ని జిఎస్‌టి సులభతరం చేయడమే కాకుండా అన్ని రాష్ట్రాలలో ఒకే పన్ను రేటు ఉండేట్టు చూస్తుంది. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటిసి) విధానంలో మొత్తం పన్ను భారం తగ్గుతుంది. ఆ రకంగా వ్యాపార ఖర్చులు తగ్గుతాయి.

### జిఎస్‌టి వల్ల వినియోగదారులకు ప్రయోజనాలు, ప్రతికూలతలు

వినియోగదారులపై జిఎస్‌టి ప్రభావం రెండు రకాలుగా ఉండవచ్చు. మొదటిది, జిఎస్‌టి వల్ల వినియోగదారులపై కనిపించే తక్షణ, ప్రత్యక్ష ప్రభావం,ప్రతి వస్తువు, సేవలపై కొత్తగా అమలులోకి వచ్చే పన్ను రేటు. ఇక రెండోది, జిఎస్‌టి పరోక్ష ప్రభావం. ఇది మధ్యకాలిక నుంచి దీర్ఘకాలికంగా ఉత్పత్తి, సరఫరా లోని వివిధ దశలలోని మార్పులలో గమనించవచ్చు.

జిఎస్‌టి కింద ప్రతి వస్తువు, సేవ ప్రభుత్వం నిర్ణయించిన నాలుగు పన్ను స్లాబ్‌లు –5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతాలలో ఏదో ఒక స్లాబ్‌లో కాని లేదా అసలు పన్ను పరిధిలోకి రాని (జీరో టాక్స్)లో కాని ఉంటుంది.జిఎస్‌టి కి ముందు కాలంతో పోల్చి చూసినపుడు కొన్నింటి విషయంలో చెల్లించాల్సిన నగటు పన్ను భారం పెరిగినట్టుంటే ఆ వస్తువు, లేదా సేవను వేరే పన్ను స్లాబ్‌లో పెట్టి ఉంటారని గమనించాలి. ఉదాహరణకు ఎక్స్ అనే ఒక ఉత్పత్తిని తయారుచేసి నేరుగా వినియోగదారుకు అమ్మారని అనుకుందాం. ఇంతకు ముందు

వ్యవస్థలో తుది అమ్మకానికి ముందు విధించే పన్నులలో ఎక్సైజ్ సుంకం, రాష్ట్ర వ్యాట్, ఎంట్రీ టాక్స్, తదితరాలు ఉండేవి. ఇలాంటి పన్నులన్నీ కలుపుకుని 15 శాతం ఉన్నాయని అనుకుందాం. జి.ఎస్.టి కింద ఈ ఉత్పత్తిని 18 శాతం స్లాబ్‌లో ఉంచితే దాని ధర పెరుగుతుంది. అలాగే దీనిని 12 శాతం లేదా 5 శాతం స్లాబ్‌లో ఉంచితే ధర చవకగా ఉంటుంది. వివిధ రాష్ట్రాలలో గతంలో పన్ను రేట్లు వేరు వేరుగ ఉండేవి కనుక ఒక వస్తువు, సేవ ధర ఒక రాష్ట్రంలో తక్కువగా మరో రాష్ట్రంలో ఎక్కువగా అనిపించవచ్చు.

కొత్త జిఎస్‌టి విధానంలో విద్య, ఆరోగ్యరక్షణతో పాటు వ్యవసాయం, ఆహార ఉత్పత్తులైన ఆహార ధాన్యాలు,పప్పులు, పండ్లు, కూరగాయలు, పాలు వంటి వాటిని పన్ను నుంచి మినహాయించారు. వినియోగ ధరల సూచీ ప్రకారం, ఇవన్నీ ప్రతి కుటుంబం పెట్టే సగటు వ్యయంలో 40 నుంచి 45 శాతం వరకు ఉంటాయి. ఇతర వస్తువులైన బొగ్గు,చక్కెర, వంటనూనెలు, కాఫీ వంటివి 5 శాతం వరకు ఉంటాయి. ఇక సేవలకు సంబంధించి స్టాండర్డ్ రేటు 18శాతం గా నిర్ణయించారు. జిఎస్‌టికి ముందు ఇది 14 నుంచి 15 శాతం వరకు ఉండేది. బహుళ అంచెలలో పన్నులు వివిధ గుణిజాలలో పన్నుల వల్ల ఆయా వస్తువులు, సేవలకు సంబంధించి పన్నులలో గల కచ్చితమైన తేడాను లెక్కించడం కష్టం. అయితే స్థూలంగా చూసినపుడు,కొందరు ఆర్థిక వేత్తల అంచనా ప్రకారం,త 50 శాతం వస్తువులపై పన్ను అలాగే ఉండగా 30 శాతం వస్తువులపపై పన్నుభారం తగ్గుతుంది, మరో 20 శాతం వస్తువులపై పన్ను భారం పెరగవచ్చు.

మరోరకంగా చూస్తే, ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ కారణంగా వాస్తవంగా చెల్లించే పన్ను రేటు కూడా మారవచ్చు. ఇంతకుముందు వివరించినట్టు,ఈ ప్రక్రియలో మొత్తం పన్ను భారం తగ్గుతుంది. అలా ఉత్పత్తిదారులు, అమ్మకం దారుల ఖర్చుకూడా తగ్గుతుంది. దీనితో వినియోగదారులు చెల్లించే ధర కూడా తగ్గుతుంది. వ్యాపార సంస్థలకు తగ్గిన ఖర్చుల భారం వల్ల వినియోగదారులకు కలిగే ప్రయోజనాలను వారికి బదలాయించేందుకు జిఎస్‌టి బిల్లులో యాంటీ ప్రాఫిటీరింగ& నిబంధనలను ప్రభుత్వం పొందుపరిచింది. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ కారణంగా కలిగే ప్రయోజనంతో వినియోగదారులకు ధరలు తగ్గించాల్సి ఉంటుంది.అయితే వాస్తవానికి ధరలు తగ్గుతాయా లేదా అన్నది చూడాల్సి ఉంది. ఇపపటికిప్పుడు దీనిని గమనించడం కష్టం. ఎందుకంటే ఇప్పటికే ఆయా సరకులపై ముద్రించి ఉన్న ఎంఆర్‌పి ధరల వల్ల ఇది కష్టం.

చిన్న మధ్యతరహా వ్యాపారులపై జిఎస్‌టి ఎలాంటి ప్రభావం చూపుతుందో విస్తృతంగా చర్చకు వస్తున్నది. భారతదేశంలో నడుస్తున్న వ్యాపార సంస్థలలో చాలా వరకు అనధికారిక ఆర్థిక వ్యవస్థలో ఉన్నవే.అంటే ఇవి చట్ట నిబంధనలు, పన్ను బాధ్యతలనుంచి తప్పించుకుంటూ ఉంటాయి.ఇలాంటి సంస్థలు తక్కువ ఖర్చుతో నడవడానికి అవకాశం ఉంటుంది. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ విధానంలో దాని ప్రయోజనం పొందాలంటే ఆ సంస్థ జి.ఎస్.టి నిబంధనలు పాటించే సంస్థనుంచి కొనుగోలు చేసి ఉండాలి. ఆ రకంగా పన్నులు సక్రమంగా చెల్లించి ఉండాలి. దీనివల్ల కొనుగోలు దారు తప్పకుండా జి.ఎస్.టి నిబంధనలు పాటించే సంస్థలనుంచే కొనుగోలుకు చేస్తారు. దీనివల్ల ఇంతకుముందు పన్నుల వ్యవస్థ కు ఆవల తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థలు జిఎస్‌టి కింద తమ పేర్లను నమోదు చేయించుకునేందుకు ముందుకు వస్తాయి. అలాగే ఇప్పటికే నిబంధనలు అమలు చేస్తున్న సంస్థలు జిఎస్‌టి నెట్‌వర్క్‌లోకి మారడానికి కనీసం తొలి దశలో అయినా కొంత ఖర్చు కావచ్చు. మరోవైపు జిఎస్‌టి అమలుతో పన్ను పరిధి విస్తరించి, ప్రభుత్వానికి పన్ను రాబడి గణనీయంగా పెరగవచ్చు.


ఇక చివరగా, వస్తువుల రవాణాపై ఉండగల జిఎస్‌టి ప్రభావం. ముఖ్యంగా అంతర్ రాష్ట్ర సరఫరాపై ఎలాంటి ప్రభావం ఉంటుందన్నది గమనించాలి. గతంలో రాష్ట్రాల సరిహద్దులలో చెక్‌పోస్టులవద్ద పెద్ద సంఖ్యలో ట్రక్కులు క్లియరెన్స్‌కోసం బారులు తీరి ఉండే దృశ్యాన్ని చూస్తూ ఉండే వారం. అన్ని రాష్ట్రాలకు జిఎస్‌టి రేట్లు ఒకటే కావడంతో చెక్‌పోస్టులవద్ద క్యూలు ఇక కనిపించవు.ఈ వ్యాసం రాస్తున్న సమయానికి 22 రాష్ట్రాలు చెక్‌పోస్టులను ఎత్తివేశాయి. దేశవ్యాప్తంగా సరకులు ఎలాంటి అడ్డంకులు లేకుండా రవాణా చేయడానికి వీలుండడం వల్ల సరకు రవాణా ఛార్జీలు, అవి గమ్య స్థానాలకు చేరడానికి పట్టే సమయం తగ్గుతుంది. దీనితో మొత్తంమీద ఖర్చు తగ్గుతుంది.

**ముగింపు.....**

స్వతంత్ర భారత దేశంలో జి.ఎస్.టి అనేది ఒక పెద్ద పన్ను సంస్కరణగా చెబుతారు. దీని ఫలితాలు గణనీయంగా ఉండవచ్చని భావిస్తున్నారు. వినియోగదారుల దృష్టిలో నుంచి చూసినపుడు జి.ఎస్‌టి. ఏ రకంగా మొత్తం ధరల పరిస్థితిని మారుస్తుందన్న దానిపై కొంత అనిశ్చితి ఉంది. దీనికి కారణం ధరల పెరుగుదలకు దారితీసే అంశాలు, ధరల తగ్గదలకు కారణమయ్యే అంశాలూ రెండూ ఇందులో ఉండడమే ఇందుకు కారణం. చాలా వస్తువులపై తక్కువ పన్ను రేట్లు ఉండడం, ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్, పంపిణీ, సరఫరా వ్యవస్థలను మెరుగుపరచడం వంటి చర్యల వల్ల సరకుల ధరలు తగ్గే అవకాశం ఉంది. ఎంతో సంక్లిష్టమైన వ్యవస్థ స్థానంలో మనం జిఎస్‌టిని తీసుకువచ్చామని వేరే చెప్పాల్సిన అవసరం లేదు. ఈ పరిణామాలన్నింటి నేపథ్యంలో ఈ కారణాలన్నీ ఎలా పనిచేస్తాయో, అంతిమంగా అవి వినియోగదారుని ఏమేరకు ప్రభావితం చేస్తాయో వేచి చూద్దాం. ■

# జీఎస్టీ - సామాన్య పౌరునిపై భారమా?

– ప్రొఫెసర్ ఉషాకిరణ్



**జీఎస్టీని ప్రవేశ పెట్టడం ఒక ఎత్తైతే దానిని నిర్వహించడం ఒక ఎత్తు. వ్యాపారస్తులు, ఉత్పత్తిదారులు తమ లాభాలను వినియోగదారులకు బదలాయించాలి. జీఎస్టీ ప్రవేశపెట్టగానే వర్తకులు పెరిగిన పన్నును వెంటనే అమలు చేస్తున్నారు. కానీ పన్ను తగ్గిన వస్తువులను పాత ధరలకే అమ్ముతున్నారు. జీఎస్టీ ప్రభావము సామాన్యులకు అర్థమౌవుతుందా అన్నది ఒక పెద్ద ప్రశ్న. ఈ పన్ను పరోక్షము, కనుక దీని ప్రభావము అంటే ధరల్లో హెచ్చుతగ్గులు జీఎస్టీ వల్లనే అని సామాన్య ప్రజలకు తెలియడము చాలా అరుదు.**

ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే మార్కెట్ పేరిట NDA ప్రభుత్వము ప్రవేశపెట్టిన చారిత్రాత్మక సంస్కరణ వస్తుసేవల పన్ను. పలు రకాల పన్నుల నుండి ఒకే పన్ను విధానంలోనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకే రోజు అంటే జూలై 1, 2017 నుండి ప్రవేశించాయి. సంక్లిష్టమైన పరోక్ష పన్నుల విధానము నుండి సరళీకృత పన్నుల విధానంలోనికి పయినించే మార్గములో ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి మరియు ఎంతోమంది లాభనష్టాలు చవిచూస్తారు. సంస్కరణ ప్రవేశ పెట్టగానే దానిని విశ్లేషించడము ద్వారా, ఇబ్బందులను ఎదుర్కొనే మార్గాలు అన్వేషించవచ్చును. సంస్కరణ ఫలితాలు దీర్ఘకాలములో గోచరిస్తాయి. పన్ను సంస్కరణ ప్రవేశపెట్టగానే కొద్ది కాలములోనే అది భారమా కాదా అన్నది తెలుసుకోవడవం చాలా కష్టం అయినప్పటికీ, పన్ను రేట్ల ఆధారముగా కొంత విశ్లేషణ చేయగలగుతాము. జీఎస్టీ వలన సామాన్య పౌరునికి భారమా అన్నది పలు అంశాల ఆధారంగా తేల్చుకోవలసిన విషయము. కొత్తగా విధించిన పన్ను లేమీలేవు కాగా, ఇంతకు ముందు విధించే రకరకాల పన్నుల స్థానములో జీఎస్టీని విధిస్తున్నారు. సామాన్య పౌరులంటే దిగువ మరియు మధ్య తరగతి ఆదాయ పరిధిలో ఉన్నవారు. ఈ విశ్లేషణ వారి గురించి మాత్రమే. ఉన్నత వర్గాలకు ఆదాయ వనరులు ఎక్కువ కాబట్టి వారిపైన ట్యాక్స్ భారమైనా అది పెద్ద విషయము కాదు.

**నిత్యావసరాల వస్తువులలో పన్ను మార్పులు :**

సామాన్య పౌరుడి సగటు ఖర్చుల్లో ముఖ్యమైనవి; ఆహార పదార్థాలు, కిరాణా సామాన్లు, బ్యాంకు, బీమా, ఆరోగ్య, విద్య, టెలిఫోన్, ఇంటర్నెట్ మొదలగు సేవలు, ఇంటి అద్దె, సినిమాలు, బట్టలు, రవాణ ఖర్చు మొదలైనని. ప్రభుత్వము ప్రకటించిన పన్ను రేట్లను చూసినట్లయితే నిత్యావసర వస్తువులు మరియు గృహావసరాలకు సంబంధించిన వస్తువులలో 81 శాతం వరకు వస్తువులపై 0 శాతం, 5 శాతం, 12 శాతం మరియు 18 శాతం వరకు పన్ను విధిస్తున్నారు. వీటిపై ఇంతకు పూర్వము 22 నుండి 24 శాతము వరకు పన్నులు ఉండేవి. మిగిలిన వస్తువులపై (డిటెర్జెంట్స్, షాంపూ తదితరాలు) 28 శాతము జీఎస్టీ విధించారు. ఉదాహరణకు నూనెలపై గతములో 11 శాతము పన్ను ఉండగా, ఇప్పుడది 5 శాతానికి వచ్చింది. వంటగ్యాస్ ధర సుమారు రూ. 30 నుండి

డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.
E-mail: usha_ou@yahoo.co.in

35 వరకు పెరిగింది. దీనిపై కొన్ని రాష్ట్రాలు ఇదివరకు టాక్స్ విధించలేదు కాగా కొన్ని రాష్ట్రాలు 2 శాతము నుండి 4 శాతము వ్యాట్ విధించేవారు. కుటుంబ వినియోగ వస్తువులపై జీఎస్టీ పన్ను ప్రభావము చూసినట్లయితే పన్ను పెరిగిన వస్తువులు; నిల్వ ఉంచిన కూరగాయలు (18 శాతము), వెన్న, నెయ్యి, ఛీజ్ (6 శాతము), డ్రైఫ్రూట్స్ (6 శాతము), జాం, జెల్లీలు, టూత్‌పేస్ట్, రేజర్లు, షేవింగ్ క్రీం (2 శాతము) మరియు అల్యూమినియం ఫాయిల్ (9.5 శాతము), ఉప్పు (9 శాతము).

జీఎస్టీ పన్ను విధింపు తర్వాత పన్ను తగ్గిన వస్తువులు; పాస్తా, కార్న్‌ఫ్లేక్స్, కేకులు (5 శాతము), పల్లీలు, సోయాబీన్ (1 శాతము), కాఫీ, టీ (1 శాతము), కండెన్స్ పాలు (0.5 శాతము), సబ్బులు (8 శాతము), కాండిల్స్, పండ్లపొడి, చిరుతిళ్లు (14 శాతము), చీపుర్లు (13 శాతము), హెయిర్ ఆయిల్ (6 శాతము), బియ్యం (5 శాతము) మరియు చాక్లెట్లు, బిస్కట్లపై (14 శాతము).

**గమనిక :**

పై పేరాలో బ్రాకెట్‌లలో చూపిన పన్ను శాతము జీఎస్టీ రాక పూర్వము మరియు జీఎస్టీ వచ్చిన తర్వాత పన్నుల్లో కల్గిన హెచ్చుతగ్గులు/ మార్పులు. నిత్యావసర వస్తువుల్లో కొన్నింటిపై ధరలు తగ్గి, కొన్నింటిపై ధరలు పెరగడం వలన, వినియోగదారులపై ఎక్కువ ప్రభావము కనపడదు.

**సేవారంగంలో పన్ను మార్పులు :**

బీమా సేవలన్నింటిపై ప్రస్తుత జీఎస్టీ రేటు 18 శాతము అంటే ఇంతకు ముందు కంటే 3శాతము అదనంగా వినియోగదారులు కట్టాలి. అంటే సగటున రూ.10,000 పాలసీపై రూ.300 అధికమౌతుంది. పోస్టాఫీసు లైఫ్ ఇన్సూరెన్స్‌పై కూడా అదనపు పన్ను భారము 3 శాతము ఉంటుంది. బ్యాంకు చార్జీలు, టెలిఫోన్, ఇంటర్నెట్ సేవలపై కూడా ఇదే విధంగా 3 శాతము పన్ను పెరుగుదల కనిపిస్తుంది. క్రెడిట్ కార్డులు, IMPS, RTGS మొదలగు నగదు బదాలాయింపు బ్యాంక్ సేవలపై కూడా పన్ను భారమౌవుతుంది.

వైద్య రంగములో చూసినట్లయితే కొన్ని రకాల ఆరోగ్య సేవలపై ఇంతకు ముందు ఉన్న విలాస పన్ను రద్దయింది. విలాస పన్ను విధించే సేవలన్నింటిలోను ధరలు తగ్గుతాయి. ఔషధాలపై ఇంకా స్పష్టత రాలేదు. సినిమా టిక్కట్లపై జీఎస్టీ భారమే అయితే ఈ భారము టికెట్ ధర రూ. 100 పైగా ఉన్నప్పుడు మాత్రమే దీనికి సంబంధించిన పన్ను రేటు 28 శాతము కాగా ఇంతకు ముందు వినోదపు పన్ను పేరిట 18.5 శాతము వసూలు చేసేవారు అంటే అసలు పెరిగిన భారము 14.5 శాతము. రూ. 100 కంటే తక్కువ గల సినిమా టికెట్లపై 18 శాతము పన్ను విధించారు. అంటే 0.5 శాతము పన్ను వీటిపై తగ్గిన్నట్లు.

ఏ.సి. రెస్టారెంట్లలో భోజనము చేసినట్లయితే, జీఎస్టీ రాక పూర్వము వ్యాట్ మరియు సేవా పన్ను రెంటిని విధించేవారు. ఇప్పుడు రెంటిని కలిపి జీఎస్టీగా 18 శాతము వసూలు చేస్తున్నారు. రూ.1,000 బిల్లుపై ఇది రూ.20 నుండి రూ.25 వరకు తగ్గుతుంది. (జీఎస్టీ రాక పూర్వము వ్యాట్, సర్వీసు టాక్స్ అన్ని కలిపి పన్ను 20.5 శాతము ఉండేది). ఇది మధ్య తరగతికి కాస్త ఊరట. రవాణా సేవల్లో కూడా కొంతమేర జీఎస్టీ ప్రభావము ఉంటుంది. ఇంటర్‌నెట్ ఉపయోగించి టికెట్ కొనుగోలు చేసినప్పుడు అదనంగా 3 శాతము పెరుగుతుంది.

అద్దె సముదాయాల్లో ఎక్కడైతే రూ.5,000 లేదా ఎక్కువ మొత్తము నిర్వహణ ఖర్చులుగా వసూలు చేస్తారో జీఎస్టీ అక్కడ వర్తిస్తుంది. అయితే దీనికై భవనాల యజమానులు లేదా సంక్షేమ సంఘాల టర్నోవరు రూ.20 లక్షల పైన ఉన్నప్పుడే జీఎస్టీ వర్తిస్తుంది. అలాంటి భవనాల్లో అద్దెకు నివసించే వారికి జీఎస్టీ భారమౌవుతుంది.

**ఇతర వస్తువులపై జీఎస్టీ ప్రభావము :**

బట్టల కొనుగోళ్ళలో రూ.1,000 వరకు ఖరీదు అయినట్లయితే 5 శాతము పన్ను విధింపు కలదు. రూ. 500 ఖరీదు గల పాదరక్షలు కొన్నట్లయితే జీఎస్టీ 5 శాతము పన్ను విధిస్తారు. సెల్‌ఫోన్లపై 6 శాతము నుండి పన్ను 18 శాతానికి పెరిగింది. కార్ల ధరల్లో కూడా విలాసవంతమైన వాటిపై ఎక్కువ పన్ను వసూలుచేస్తున్నారు. మిగిలిన వాటిపై కొంతమేర పన్నును తగ్గించారు. ఏమైనా ఆస్తులు కొనుగోలు చేసినట్లయితే కూడా పన్ను విధింపు జీఎస్టీలో ఎక్కువైంది. అలాగే వాహనాల విడి భాగాలు మరియు వాటికందించే సేవలపై సుమారుగా ఒక శాతము పన్ను పెంచారు. బంగారము కొనుగోళ్ళపై ఇంతకు పూర్వము వ్యాట్, కస్టమ్స్ డ్యూటీ, ఎక్సైజ్ అన్నీ కలుపుకుంటే పన్ను రేటు 12.4 శాతము ఉండేది. ఇప్పుడది 14 శాతము వరకు ఉంటుంది. ప్రస్తుతము కస్టమ్స్ డ్యూటీతో పాటు జీఎస్టీ కలిసి ఉంటుంది. జీఎస్టీ రూపములో 3 శాతము పన్ను విధింపు కలదు. అంతే కాకుండా తయారి చార్జీలపై కూడా పన్ను పెరుగుతుంది. దీని వలన బంగారము కొనుగోళ్ళు చేసేవారికి కొంత ధర పెరుగుతుంది.

సామాన్య ప్రజలకు సంబంధించిన ఇంకొక శుభవార్త, ఎరువులపై పన్ను తగ్గించడము. మొట్టమొదట ఈ రేటు 12 శాతం జీఎస్టీగా ఖరారు చేసినా, వివిధ వర్గాల నుండి వచ్చిన విజ్ఞప్తుల వలన దీనిని 5 శాతానికి తగ్గించారు. కొన్ని రాష్ట్రాలలో వీటిపై 0-6 శాతము వ్యాట్ విధించేవారు. ఎరువుల ధర, విత్తనాల ధర మొదలగునవి ఆహార ధరలపై ప్రభావము చూపుతాయి.

మధ్య తరగతి వారికి కార్లు మరియు

ద్విచక్రవాహనాలపై పన్ను తగ్గడముతో ఎంతో కొంత లాభము చేకూరుతుంది. రవాణా వ్యయాలు, ఎంట్రీ టాక్స్, ఆక్ట్రాయ్ పన్ను మొదలగునవి తగ్గితే కొంతకాలము తర్వాత ధరలపై వాటి ప్రభావము ఉంటుంది. అలాగే టీవీలు, ఫ్రిజ్ మరియు ఏసీల ధరలు కూడా పెరుగుతాయి. ఇది కూడా మధ్య తరగతి వారికి ఇలాంటి వస్తువులు కొన్నపుడు భారమౌతుంది. సాధారణ పౌరులు వినియోగించే సైకిళ్ళు (6.5 శాతము) మరియు కళ్ళజోడు (6.5 శాతము) జీఎస్టీ తర్వాత పన్ను విధింపు తగ్గింది.

విద్యుత్తు, కుళాయి బిల్లులు, పెట్రోల్, డీసిల్, అల్కహోలు మొదలైనవి ఇంకా జీఎస్టీ పరిధిలోనికి రాలేదు. వీటిపై పన్ను విధించే హక్కు ఇంకా రాష్ట్ర ప్రభుత్వాలకే ఉన్నది. ఈ పన్నుల్లో అన్ని మార్పులు (హెచ్చు తగ్గులు) ముఖ్యంగా రెవెన్యూ న్యూట్రలైజేషన్ ప్రాతిపదిక పైన జరిగినాయి. అందువలన సగటుగా ఆలోచించినట్లయితే వినియోగ దారునిపై వెంటనే ఈ పన్ను మార్పులు పెద్ద భారము మోపవు, అలాగే ధరలు తగ్గిపోతాయి అన్న భావన కూడా నిజము కాదు. ఆర్థిక వ్యవస్థలోని ప్రతీ రంగాన్ని జీఎస్టీ ప్రభావితము చేస్తుంది. ఒక రంగములోని మార్పు వేరే రంగాలను కూడా ప్రభావితము చేస్తుంది. ఈ మార్పులు గుణాత్మక స్వభావము కల్గినవి. అందువల్లే జీఎస్టీ తర్వాత ధరలు పెరిగాయా, తగ్గాయా అన్న విశ్లేషణ కొంత దీర్ఘకాలము తర్వాతే అర్థవంతంగా వుంటుంది.

జీఎస్టీ ప్రవేశ పెట్టడము ఒక ఎత్తైతే దానిని నిర్వహించడము ఒక ఎత్తు. వ్యాపార వర్తకులు, ఉత్పత్తిదారులు తమకు కల్గిన లాభాలను వినియోగదారులకు బదలాయించాలి. జీఎస్టీ ప్రవేశపెట్టగానే వర్తకులు పెరిగిన పన్నును వెంటనే అమలు చేస్తున్నారు. కాని పన్ను తగ్గిన వస్తువులను పాత ధరలకే అమ్ముతున్నారు. వారి వ్యాపార ప్రకటనల్లో జీఎస్టీ అన్న ఒక్క పదాన్ని వాడుతూ అవసరము ఉన్నా లేకున్నా ధరలపై డిస్కౌంట్లు మరియు ఆఫర్లు ఇస్తూ ప్రజలను మభ్యపెడ్తున్నారు. అలాగే జీఎస్టీ పేరుమీద కొన్ని పన్నులేని వస్తువుల అమ్మకాలపై కూడా పన్ను విధిస్తున్నారు. ఇలాంటి ఎత్తుగడలను ప్రభుత్వము వెంటనే నియంత్రించాలి.

జీఎస్టీ ప్రభావము సామాన్యులకు అర్థమౌవుతుందా అన్నది ఒక పెద్ద ప్రశ్న. ఈ పన్ను పరోక్షము, కనుక దీని ప్రభావము అంటే ధరల్లో హెచ్చుతగ్గులు జీఎస్టీ వల్లనే అని సామాన్య ప్రజలకు తెలియడము చాల అరుదు. సామాన్య ప్రజలు చాలా వరకు బ్రాండెడ్ కాని వస్తువులను కొనవచ్చు లేదా వారి దగ్గరిలో ఉన్న జీఎస్టీ పరిధిలోకి రాని వర్తుకుని వద్ద కొనవచ్చు. అందువలన ధరల్లో కలిగే మార్పులు వారు గుర్తించక పోవచ్చు కానీ సేవలలో మాత్రము సామాన్యులు పన్ను ద్వారా కలిగే హెచ్చు తగ్గులను ధరల్లో గుర్తిస్తారు. కానీ కొన్నిసార్లు జీఎస్టీ విధింపు తర్వాత బిల్లులో సిజీఎస్టీ మరియు ఎస్జీఎస్టీ అను రెండు భాగాలు స్పష్టంగా కనిపిస్తాయి. అంతకు పూర్వము ఒక వ్యాట్ లేదా సేవా పన్ను మాత్రమే కనిపిచేవి. మిగిలిన పన్నులు అనగా ఎక్సైజు, కేంద్ర అమ్మకాల పన్ను మొదలగునవి కనిపించేవి కావు. దీనితో ప్రజల్లో జీఎస్టీ తర్వాత ధరలు పెరిగాయి అనే భ్రమకూడా కల్గుతుంది. ఇది ధరలలోనే ఇమిడి ఉంటుంది కనుక నిశితింగా పరిశీలన చేసేవారు మాత్రమే దీన్ని గమనించగలుగుతారు. అంతేకాక ధరల పెరుగుదల లేదా తగ్గుదల అనేది చాలా రకాల కారకాల వలన ప్రభావితమౌతుంది. వాటిలో జీఎస్టీ ఒక కారకము మాత్రమే. కాబట్టి జీఎస్టీ ప్రభావము ధరలపై ఎలా ఉంటుంది అన్న అవగాహన ప్రజలకు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వముపై ఉన్నది. అప్పుడే జీఎస్టీ వలన వివిధ రంగాల్లో కల్గే మార్పులు వాటి వలన ప్రజలకు కలిగే ప్రయోజనాలపై విస్తృత ప్రచారము అవసరము.

■

*44వ పేజీ తరువాయి...*

## వ్యాపార సౌలభ్య సాధనలో జీఎస్టీ పాత్ర

ఒకేఒక్క పన్నుగా మార్చగలిగే దిశగా అభివృద్ధి చేయవలసి ఉంటుంది. పరిశ్రమతో బాటు ఇతర లబ్దిదారులనుంచి కూడా తగిన సమాచారాన్ని రాబట్టేందుకు వీలైన ఒక సమగ్ర వేదికగా మార్చగలిగే యాంత్రిక విధానాలను సృష్టించడం కూడా మరింత ఉపయోగకరంగాఉంటుంది. ఇదేసందర్భంగా పరిశ్రమలకు, వినియోగదారులకు జీఎస్టీ అమలు వల్ల సమకూరే లాభాలను దోచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు పరోక్షంగా అదనపు పన్నులు విధించకుండా వాటికీ నచ్చజెప్పటమేగాక ఎలాంటి పరిస్థితిలోను జీఎస్టీ వల్ల కలిగిన లాభాలను తగ్గించే చర్యలకు పూనుకోకుండా తగిన జాగ్రత్త వహించాలి. క్రమంగా జీఎస్టీ నెట్ వర్క్ ను మరింత విస్తరించి విస్తరణ నాకు, అసంఘటిత రంగం కూడా ఇందులో చేరేందుకు తగిన ప్రోత్సాహం కల్పించడం మరొక ముఖ్యమ్కెన లక్ష్యంగా ఉండాలి.

విదేశీయులు భారతదేశంలో పెట్టుబడులు పెట్టి సులువుగా వ్యాపారం చేసే స్థితి కల్పించడమేగాక, అంతర్జాతీయస్థాయి ఉత్పత్తులను ఎగుమతి చేయగలిగే దిశగా మన పరిశ్రమలను అభివృద్ధి చేసుకుందుకు ప్రోత్సహించాం వంటివి ఈ కార్యక్రమంలో కీలకమైన అంశాలుగా నిలుస్తాయి. అంతేగాకుండా భారత ప్రభుత్వం తలపెట్టిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమ విజయానికి కూడా ఇవి ఎంతగానో తోడ్పడతాయి. జీఎస్టీ అమలు దిశగా సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసిన అనంతరం ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమ్కెన, అత్యుత్తమమైన పన్నుల విధానాన్ని అమలు చేస్తున్నామని నిర్ధారించుకోవడానికి మరికొన్ని అడుగులతో మన పన్నుల సంస్కరణల ప్రయాణాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉంది.

■

# జీఎస్టీ - పెనుమార్పుల సంస్కరణ

- దేవరాజా రెడ్డి




**మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాకజరిగిన అతిపెద్ద పన్నుల సంస్కరణ జీఎస్టీనే. జీఎస్టీ ఒక వస్తువు మీద పన్నులను విధించే విధానంలో పారదర్శకతను పాదుకొల్పుతోంది. ఇప్పటివరకు తెలీయకుండా పరోక్షంగా మనం చెల్లిస్తూ వస్తున్న అనేక పన్నులనుంచి విముక్తి కలుగనున్నది. జీఎస్టీ కారణంగా దేశవ్యాప్తంగా వస్తువుల సరఫరా మార్గం సుగమం అవుతుంది. దీని పర్యవసానంగా దేశ స్థూలజాతీయోత్పత్తి 1 నుంచి 1.8 శాతం వరకు పెరుగుతుందని భావిస్తున్నారు. పన్ను మీద పన్ను వేసే విధానానికి స్వస్తిచెప్పడం వల్ల విదేశీ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనవచ్చు.**

జీఎస్టీ అంటే గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ - వస్తుసేవలమీద వన్ను. ఇది ఒక చారిత్రాత్మకమైన పన్నుల సంస్కరణ. 2017 జూలై 1నుంచి ఇది అమల్లోకి వచ్చింది. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం విధించే పరోక్ష పన్నుల విధానాన్ని సంపూర్ణంగా మార్చేందుకు ఉద్దేశించిన సంస్కరణ. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాకజరిగిన అతిపెద్ద పన్నుల సంస్కరణ జీఎస్టీనే. ఒకే దేశం - ఒకే పన్ను - ఒకే మార్కెట్ అన్న లక్ష్యాన్ని సాకారం చేసుకునే దిశగా వేసిన కొత్త బాట ఇది. ఈ సంస్కరణ ద్వారా అటు ప్రభుత్వం, ఇటు పరిశ్రమలు, చివరకు వినియోగదారులకు ప్రయోజనం ఉంటుందని అంచనా. జీఎస్టీ హయాంలో వస్తువులు, సేవల ధరలు తగ్గుతాయని, దేశ ఆర్థికానికి ఒక ఊపు వస్తుందని, తద్వారా భారతీయ వస్తువులు, సేవలు ప్రపంచవ్యాప్తంగా గట్టిపోటీ ఇవ్వగలవని, ఫలితంగా మేకిన్ ఇండియా ఉద్యమానికి మరింత బలం చేకూరుతుందని భావిస్తున్నారు. ప్రస్తుత విధానంలో కేంద్ర, రాష్ట్రాల పరోక్షపన్నుల మధ్య ఉన్న తేడాల కారణంగా కొన్ని పన్నులకు సంబంధించిన రిఫండులు సరిగ్గా అందడం లేదు. కానీ జీఎస్టీ విధానంలో ఎగుమతుల విషయంలో అలాంటి తేడాలు ఉండవు. జీఎస్టీ నేపథ్యంలో దేశం మొత్తాన్ని ఒక ఉమ్మడి మార్కెట్‌గా పరిగణిస్తారు. కనుక ఒకేరకమైన పన్ను రేట్లు, ఒకే రకమైన పద్ధతులు ఉంటాయి. ఆర్థికపరమైన సరిహద్దులు ఉండవు. జీఎస్టీ పన్ను ప్రధానంగా సాంకేతికతతో కూడిన ప్రక్రియ. వ్యక్తులు దీన్ని దుర్వినియోగం చేసే అవకాశాలు తక్కువ. ఈ సాంకేతికత కారణంగా దేశంలో సులువుగా వ్యాపారంచేసే అవకాశాలు మెరుగయ్యే సూచనలు ఉన్నాయి.

**ఉదాహరణ :**

ఒక ఉత్పత్తి మౌలికమైన వెల రూ.100 అనుకుందాం. ఎక్సైజ్ సుంకం 12శాతం విధించిన తర్వాత ఆ వస్తువు విలువ రూ.112 అవుతుంది. ఆ వస్తువును అమ్మినపుడు 12.5శాతం చొప్పున వస్తువుల అమ్మకం మీద వ్యాట్ పన్నును విధిస్తారు. కనుక ఆ వస్తువును వినియోగదారుడు రూ.126కు కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఇక కొత్తగా వచ్చిన జీఎస్టీ విషయానికి వస్తే కేంద్రం విధించే వస్తు సేవాపన్ను 9శాతం, రాష్ట్రం విధించే వస్తుసేవాపన్ను 9శాతం వెరసి 18శాతం చొప్పున రూ.100 లెక్కిస్తే వస్తువు ధర రూ.118 మాత్రమే అవుతుంది. అంటే మన మార్కెట్ ప్రపంచ మార్కెట్‌తో పోటీపడే శక్తిని సంతరించుకుంటుంది. దీన్నిబట్టి చూస్తే జీఎస్టీ అనేది ఒకే రూపంలో

మాజీ అధ్యక్షులు ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా.
E-mail: deverajareddy@yahoo.com

విధించే సమగ్రమైన పన్ను అని అర్థమవుతోంది. జీఎస్టీ ఉత్పత్తి నుంచి మొదలుకొని పంపిణీ వరకు సరఫరా మార్గంలో ప్రతి దశలోనూ విధింపబడు తుంది. పైగా ముందుదశలో అప్పటికే విధించబడి ఉన్న పన్నును మినహాయించు కొని మిగతా పన్ను మొత్తాన్నే విధిస్తారు కనుక ఒకసారి కట్టిన పన్ను మీద మళ్లీ పన్ను కట్టే ప్రసక్తి ఉండదు. ఈరకంగా చూస్తే జీఎస్టీ అనేది తుది వినియోగం మీద పన్ను మాత్రమే.

**జీఎస్టీ వ్యవస్థలో ప్రధానమైన అంశాలు**

(1) జీఎస్టీ ప్రధానంగా విలువ ఆధారిత పన్ను (వాల్యూ యాడెడ్ టాక్స్) అంటే ఇన్‌పుట్ ట్యాక్స్ మెథడ్ లేదా తీసివేత విధానం ఇందులో ఇమిడి ఉంటుంది. వ్యాపారులు దీన్ని స్వచ్ఛందంగా తమంతతావే పాటించాలి. దీనికి వ్యాపార సంస్థల అకౌంట్స్ వ్యవస్థ ఆలంబనగా ఉంటుంది.

(2) ఇది ఒక సమగ్రమైన పన్ను విధింపు ప్రక్రియ. వస్తువులు, సేవలమీద దీని విధింపు విధానం ఒకేతీరుగా ఉంటుంది అంతకుముందు దశలో చెల్లించిన పన్ను భాగాన్ని మినహాయించి మిగిలిన మొత్తాన్ని తరువాతి దశలో పన్నుగా విధించడం జరుగుతుంది.

(3) పన్ను రేట్ల సంఖ్య చాలా తక్కువ.

(4) జీఎస్టీ కాకుండా ఇంకా ఇతర సెస్సు, తిరిగి అమ్మినప్పుడు మళ్లీ పన్ను, అదనపు పన్ను, ప్రత్యేక పన్ను, టర్నోవరు పన్ను వంటి వాటికి అవకాశం లేదు.

(5) అదేవిధంగా వస్తువుల మీద, సేవల మీద విడిగా ఇంకా అమ్మకం పన్ను, ప్రవేశపు పన్ను, ఆక్ట్రాయ్, వినోదపు పన్ను విలాసపు పన్ను వంటి వివిధ రకాల పన్నులు ఉండవు.

(6) ఎగుమతుల మీద పన్ను రేటింగ్ సున్నాగా ఉంటుంది. వివిధ రాష్ట్రాల మధ్య అమ్మకాలకు, సేవలకు కూడా పన్ను రేటింగ్ సున్నానే.

(7) వస్తువులు సేవలకు సంబంధించి తక్కువ రేట్లకే ఉత్పత్తి పన్ను విధింపు మాత్రం క్యాపిటల్ గూడ్స్, ఇన్‌పుట్స్ మీదనే ఉంటుంది. ఫలితంగా ఇన్వెంటరీ రవాణా ఖర్చులు, ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయి.

(8) దేశవ్యాప్తంగా ఒకేవిధమైన ఉమ్మడి పన్ను చట్టం, పన్ను విధింపు విధానాలు ఉంటాయి. పన్ను విధింపును ఒకే తీరుగా నిర్వహించడం జరుగుతుంది.

(9) జీఎస్‌టి గమ్యస్థానం పన్ను. అంటే లావాదేవీల ప్రక్రియలో చివరి అంచె మీద ఆధారపడి ఉంటుంది. చివరి వినియోగదారుడు వస్తువులను లేదా సేవలను వినియోగించుకునే చోట ఒకేసారిగా పన్ను విధింపు ఉంటుంది.

**జీఎస్టీ వల్ల ప్రయోజనాలు**

జీఎస్టీ వల్ల దేశవ్యాప్తంగా ఒకే మార్కెట్ ఏర్పడుతుంది. ఫలితంగా భారతీయ మార్కెట్ ఆర్థికంగా బలోపేతం అవుతుంది. జీఎస్టీ వల్ల అటు ప్రభుత్వం ఇటు వినియోగదారులు దీర్ఘకాలికంగా ప్రయోజనం పొందుతారు. ఇది ఇరువర్గాలకు లాభసాటి. జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలను కొన్నింటిని ఈ కింద ఇవ్వడం జరిగింది.

**1. పన్నుల విధింపులో ఉన్న వివిధ స్థాయిలు అదృశ్యం**

జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇప్పటివరకు అమలులో ఉన్న వివిధ పన్నులు అంటే ఎక్సైజ్ సుంకం, సేవాపన్ను, అమ్మకపు పన్ను, వ్యాల్యూ యాడెడ్ పన్ను వగైరాలన్నీ ఒక పన్ను అంటే జీఎస్టీ పన్నుగా మారిపోతాయి. ఫలితంగా ఒకరకమైన పన్ను విధించిన తర్వాత ఆ మొత్తం మీద మరోరకమైన పన్ను విధించడం ఉండదు. ఫలితంగా పలు లావాదేవీల స్థానాల వద్ద పలురకాల పన్నుపోట్లు ఉండవు. ఉదాహరణకు మనం ఒక రెస్టారెంటుకు వెళ్లినప్పుడు వ్యాట్ పన్నును, సేవాపన్నును కూడా చెల్లించాల్సి ఉంటుంది. ఫలితంగా అసలు బిల్లు మీద 40శాతం వరకు మనం అదనంగా పన్ను రూపంలో చెల్లిస్తాం.

**2. పన్నుమీద పన్ను విధింపు ఇకపై ఉండదు**

జీఎస్టీ పన్ను విధానంలో వస్తువుల మీద, పన్నుల మీద తుది పన్నును వినియోగదారుడే చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఇన్‌పుట్ క్రెడిట్ వ్యవస్థ ఉండటం వల్ల పన్నుమీద పన్ను విధింపునకు ఆస్కారం ఉండదు. ఇంతకముందు విధానంలో అయితే చెల్లించిన పన్ను మీద కూడా మరోసారి పన్నును చెల్లించాల్సి ఉంటుంది. అంటే ఉదాహరణకు ఎక్సైజ్ సుంకం మీద వ్యాట్‌ను చెల్లించాల్సి ఉంటుంది. జీఎస్టీ హయంలో అయితే అదనంగా జతకూడిన విలువమీద మాత్రమే అదనంగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

**3. ఉమ్మడి జాతీయ మార్కెట్**

అన్నీ రాష్ట్రాల్లోనూ ఒకే విధమైన ఉమ్మడి పరోక్షపన్ను విధానం ఉంటుంది. ఫలితంగా దేశంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ఎలాంటి ఇబ్బందలూ, గందరగోళాలు ఉండవు. దీని పర్యవసానంగా ఆర్థికపరమైన వ్యత్యాసాలకు తావు ఉండదు. ఎగుమతులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**4. స్వచ్ఛందంగా పాటింపు మెరుగవుతుంది**

జీఎస్టీ ప్రక్రియ సరళమైంది. పాటింపు సులువైంది. పొరపాట్లకు తావు తక్కువ. జీఎస్టీలో సమాచారం అంతా ఉమ్మడి జీఎస్టీ నెట్‌వర్క్ ద్వారా ప్రసారం అవుతూ ఉంటుంది. కనుక పన్నుల చెల్లింపు, నియమాల పాటింపు సాధారణమైన క్రమంతప్పని పద్ధతిగా ఉంటుంది. పన్ను చెల్లించిన తర్వాతనే వినియోగదారుడికి ముడిసరుకుల మీద తాను చెల్లించిన మొత్తానికి పన్ను అతని ఖాతాకు జమ అవు తుంది. ఈ విధంగా వివిధ సంస్థల మీదుగా

కొనసాగే వస్తు ఉత్పత్తి క్రమంలో ప్రతి స్థాయిలో చేరిన అదనపు విలువ మీదనే పన్ను విధింపు అయ్యే విధంగా నెట్‌వర్క్‌లోనే ఆడిట్ ట్రయల్ (పరీక్షా ప్రణాళిక) ఉంటుంది. ఫలితంగా రూపాయిలో కొంత భాగానికి పన్ను పడకుండా తప్పిపోయే ఆస్కారం కూడా ఉండదు.

**5. వివాదాలకు, వాజ్యాలకు తావు తక్కువ**

పన్నువిధింపు పరిధి స్పష్టంగా ఉండటం వల్ల జీఎస్టీ విధానంలో వాజ్యాలకు, వివాదాలకు తావుతక్కువ. ప్రస్తుతం ఉన్న విధానంలో కేంద్ర, రాష్ట్రాల విషయంలో ఉన్న అనిశ్చితి కారణంగా వివాదాలకు, పన్ను ఎగవేతలకు అవకాశం ఏర్పడుతోంది. ఉదాహరణకు సాఫ్ట్‌వేర్ వస్తువుల మీద హక్కుల వంటివి. జీఎస్టీ అంటే ఒకేచోట ఒకే పన్ను విధింపు ఉంటుంది కనుక పన్ను మదింపు, విధింపు సులభతరంగా ఉంటుంది.

**6. ప్రభుత్వానికి పన్ను నిర్వహణ సులభతరం అవుతుంది**

ప్రస్తుత విధానాల్లో పలు రకాల పన్నులు పలుచోట్ల విధిస్తూ ఉండడంతో పాటు పన్నుమీద పన్ను కూడా ఉండటంతో పరోక్ష పన్నుల నిర్వహణ, యాజమాన్యం ప్రభుత్వానికి కూడా క్లిష్టమవుతోంది. దీనికారణంగా కూడా పాటింపు తగ్గుతోంది. నిర్వహణ ఖర్చులు పెరిగిపోతున్నాయి. జీఎస్టీ విధానంలో ఒకేపన్ను, సరళమైన ఇన్‌పుట్ క్రెడిట్ విధానం, సమీకృతమైన జీఎస్టీ నెట్‌వర్క్ ఉండటం వల్ల, సమాచారం సులభంగా అందుబాటులో ఉంటుంది కాబట్టి ప్రభుత్వానికి కూడా పన్నుల నిర్వహణ సులువు అవుతుంది.

**జీఎస్టీకి ఎదురుకానున్న సవాళ్లు**

జీఎస్టీ పన్నుల వ్యవస్థను పెను మార్పులకు లోనుచేస్తుందని భావిస్తున్నారు. దీని ప్రభావం దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపార రంగం మీద, ఉత్పత్తిదార్లమీద, వర్తకుల మీద, సేవాసంస్థలమీద పడనుంది. ఈ రంగాలన్నీ ఒకే పన్ను పరిధిలోకి వచ్చేస్తాయి. వివిధరకాల పన్నులకోసం వ్యాపార సంస్థలు ప్రత్యేకంగా లెక్కలు వేసుకోవాల్సి వచ్చేది. అయితే ప్రతి కొత్త శాసనంతో పాటు కొన్ని బాలారిష్టాలు సహజంగానే ఉంటాయి. అలాంటి కొన్నింటిని ఈ కింద ప్రస్తావించడం జరిగింది.

**ఎ. మౌలిక నిర్మాణం, ఐటీ సంసిద్ధత :**

జీఎస్టీ పన్ను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆలంబనగా కొనసాగే వ్యవస్థ. ఇలాంటి భారీ వ్యవస్థను నిర్వహించేంత సామర్థ్యం, మానవ వనరులు, పరికరాలు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉండటం అనుమానాస్పదం. ఇ-గవర్నెన్స్ నమూనాను అవలంభిస్తున్న గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలు తప్పిస్తే మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ఇలాంటి ఆధునిక పంథాను ఇంకా అనుసరించడం లేదు. ఇప్పటికీ పలు రాష్ట్రాల్లో కంప్యూటర్ల వ్యవస్థల ద్వారా కాకుండా పత్రాల రూపంగానే వ్యాట్ రిటర్నులను దాఖలు చేయ డం పరిపాటి. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి.

**బి. అధికారులకు శిక్షణ :**

కేంద్ర ఎక్సైజ్ శాఖలో, సేవా పన్నుల రంగంలో, వ్యాట్ కార్యాలయాల్లో పనిచేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ జీఎస్టీ నిబంధనలను ఆకళింపుచేసుకోవాలి. ఆయా నిబంధనల పర్యవసానాల పట్ల అవగాహన సాధించాలి. ప్రస్తుతం ఉన్న పన్ను వ్యవస్థల కన్నా ఇది ఏ విధంగా విభిన్నంగా ఉందో అర్థం చేసుకోవాలి. పైగా జీఎస్టీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మీద అధికంగా ఆధారపడిన వ్యవస్థ. కనుక జీఎస్టీ పన్నుల వ్యవస్థ సరిగ్గా అమలు కావాలన్నా, సమర్థంగా పనిచేసి విజయం సాధించాలన్నా ఆయా శాఖల్లో పనిచేసే అధికారులకు శిక్షణ ఇవ్వడం ఎంతో కీలకం.

**సి. కొత్త నమోదులు :**

జీఎస్టీ వ్యవస్థ వచ్చాక ఇంతకు ముందు పన్ను వ్యవస్థ పరిధిలోకి రాకుండా ఉన్న ఎంతోమంది వ్యాపారస్తులు, వర్తకులు, సేవా సంస్థలు కొత్తగా తమ వ్యాపారాలను నమోదు చేసుకోవాల్సి రావచ్చు. జీఎస్టీ పన్ను పరిధి విస్తృతమైనది కావడమే అందుకు కారణం. పాత పన్నుల వ్యవస్థల్లో ఇప్పటికే నమోదు చేసుకొని ఉన్న మదింపుదారులను కొత్త వ్యవస్థలోకి బదిలీచేయడం, కొత్తగా నమోదు మదింపుదారులను నమోదు చేసుకోవడం పెనుసవాలే.

**డి. కొత్త వ్యవస్థలోకి బదిలీ సమస్యలు :**

జీఎస్టీ వ్యవస్థలోకి బదిలీ కావాలంటే ఎన్నో అంశాలను పరిష్కరించాల్సి ఉంది. వ్యాపార సంస్థల నమోదుకు సంబంధించి ఎన్నో అనుమానాలున్నాయి. వాటిని నివృత్తి చేయాల్సి ఉంది. క్రెడిట్లను ఎలా తర్వాతి దశకు తీసుకుని వెళ్లాలి, ఎలా కొత్తగా క్రెడిట్లను తీసుకోవాలి, రిబేట్లను ఎలా పొందాలి. ఏవిధంగా రిఫండ్‌ను క్లెయిమ్ చేయాలి, ఒప్పందాలను సమీక్షించుకోవడం, ఇంకా పూర్తికాని లావాదేవీలను ఏవిధంగా పరిగణించాలి, పెండింగ్‌లో ఉన్న మదింపుల విషయం, జాబ్ వర్క్ లావాదేవీలను ఎలా పరిగణించాలి, తమ వద్ద ఉన్న స్టాకు ఎలా చూపించాలి, రిటర్నులను ఎలా వేయాలి... ఇలా చాలా అంశాల మీద ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. పాత వ్యవస్థలో నుంచి కొత్త వ్యవస్థలోకి ప్రస్థానం ఎంత సాఫీగా సాగితే జీఎస్టీ అంత విజయం సాధిస్తుంది.

**ఇ. పెండింగ్‌లో ఉన్న కేసులు, గత వివాదాలు:**

ప్రస్తుతం రాష్ట్రాల్లో, కేంద్రంలో అమల్లో ఉన్న పన్నుల విధానంలో ఎన్నో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వివాదాలు ఉన్నాయి. ఆయా కేసులు కూడా వివిధ స్థాయిల్లో ఉన్నాయి. కోర్టులకు, ట్రిబ్యునళ్లకు

ఈ కేసుల భారం ఎక్కువగానే ఉంది. ఇప్పుడు జీఎస్టీ అమలు లోకి వచ్చిన నేపథ్యంలో ఆయా కేసులను ఎలా పరిష్కరించుకోవాలన్న విషయం మీద ప్రభుత్వం యోచన చేయాలి. కర్ వివాద్ సమాధాన్ పథకం మాదిరిగా వివాదాలను పరిష్కరించు కునేందుకు ఒక వివాద పరిష్కార పథకాన్ని ప్రవేశపెట్టే అవకాశాలను పరిశీలించాలి. పాత చట్టాల కిందనైనా, కొత్త చట్టం కిందనైనా తమతమ వివాదాలను పరిష్కరించుకునేందుకు కక్షిదారులకు అవకాశం కల్పించాలి.

**ఎఫ్. పన్నుల యాజమాన్యం, నిర్వహణ (వ్యవస్థల సమన్వయం, విలీనం) :**

ఇప్పటివరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరోక్షపన్నుల అధికారులు తమతమ పరిధుల్లో తమ తమ ప్రభుత్వాల పన్నుల వ్యవస్థ లను నిర్వహిస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు రెండు రకాల ప్రభుత్వాల అధికారులు ఒకే వ్యవస్థలో సమన్వయంతో పనిచేయాల్సి వస్తుంది. ఇందుకోసం ఆయా ప్రభుత్వాల యంత్రాంగ వ్యవస్థల్లో సర్దుబాట్లు చేసుకోవాల్సి ఉంటుంది. విభిన్న ధోరణులను పక్కన బెట్టాల్సి ఉంటుంది. మరోవైపు క్యాడర్ సమస్యలు కూడా తలెత్తవచ్చు. ఇప్పటివరకు కేంద్రం విధించే ఎక్సైజ్ సుంకాన్ని, సేవా పన్నులను ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారులు అజమాయిషీ చేస్తూఉంటే, రాష్ట్రం విధించే పన్నులను కమీషనర్ల రూపంలో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసెస్ అధికారులు అజమాయిషీ చేస్తున్నారు. కేంద్ర ఎక్సైజ్, సేవాపన్నుల పరిధిలో ప్రిన్సిపల్ ఛీఫ్ కమీషనర్లు/కమీషనర్లు/చీఫ్ కమీషనర్లు అధికారులుగా ఉన్నారు.

**జి. చిన్న వ్యాపారసంస్థలపై ప్రభావం :**

జీఎస్టీ చిన్న వ్యాపార సంస్థల మీద చూపుతున్న ప్రభావం చాలామందికి ఆందోళన కలిగిస్తోంది. ఈ జీఎస్టీ పరిధిలో మూడు రకాలైన చిన్న వ్యాపార సంస్థలు ఉండవచ్చు.

- రూ. 20లక్షల కన్నా తక్కువ (కొన్ని నిర్దిష్టమైన కేసుల్లో రూ. 10లక్షల కన్నా తక్కువ) టర్నోవరు ఉన్నవారు జీఎస్టీ కింది నమోదు చేసుకోనవసరం లేదు. అంటే వారు వినియోగదారులకు, ఉత్పత్తిదారులకు, ఆహార సేవా సంస్థలకు మాత్రమే వ్యాపారంలో ఉన్నట్టు లెక్క.
- ఇక ఆపైన రూ. 75 లక్షల వరకు మిశ్రమ టర్నోవరు ఉన్నవారు ఉత్పత్తిదారులైతే 2.5 శాతం చొప్పున, వ్యాపారస్తులైతే 1శాతం చొప్పున చెల్లించే వెసులుబాటు ఉంటుంది. జీఎస్టీ విధానంలో ఉన్న ఇన్‌పుట్ క్రెడిట్ విధానం కారణంగా ఒక చిన్న వ్యాపార సంస్థ మరో వ్యాపార సంస్థతో చేసే వ్యాపారానికి టర్నోవర్ ట్యాక్స్ విధానాన్ని ఎంచుకునే అవకాశం తక్కువ.
- ఇక మూడోరకం చిన్న వ్యాపారస్తులు పరిమితి దాటిన తర్వాత నేరుగా జీఎస్టీ పరిధిలోకి వచ్చేవారు.

**ఇతర అంశాలు**

- మీ వ్యాపారం మీద జీఎస్టీ చూపించే ప్రభావం గురించి తెలుసుకోవాలంటే జీఎస్టీ చట్టాన్ని అధ్యయనం చేయాలి
- జీఎస్టీ విధానంలో ఇన్‌పుట్ క్రెడిట్ ఎలా వస్తుందో, ఎంత వస్తుందో మదింపు వేసుకోవాలి
- జీఎస్టీ రేట్ల నేపథ్యంలో వివిధ ఉత్పత్తుల మీద పన్ను ప్రభావాన్ని అంచనా వేసి వాటి డిమాండును దృష్టిలో ఉంచుకొని ధరలు మరీ ఎక్కువ కాకుండా, మరీ తక్కువ కాకుండా మార్కెట్లో పోటీని తట్టుకునేలా నిర్ణయించుకోవాలి.
- తమతమ సంస్థలో పాటించాల్సిన పద్ధతుల గురించి తెలుసుకోవాలి.
- నిర్దిష్ట గడువు నాటికి రికార్డులను సిద్ధం చేసుకోవాలి. తగిన సవరణలను, చేర్పులను, మార్పులను, తొలగింపులను చూసుకోవాలి.
- కొత్త వ్యవస్థలోకి మారేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.
- 2017 జూన్ 30 నాటికి సెన్వాట్ క్రెడిట్ ఎంత ఉందో చూసుకొని ఆమేరకు క్రెడిట్ తర్వాతి కాలానికి అందుబాటులో ఉండేలా చూసుకోవాలి.
- ఇన్వెంటరీని సరిచూసుకోవాలి. వాటిని సరిగ్గా నమోదు చేసుకోవాలి.
- జీఎస్టీ అవసరాలకు అనుగుణంగా తగిన ఐటీ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి.
- జీఎస్టీ అమలు అయిన తర్వాత అవసరమైన ఎం.ఐ.ఎస్ నివేదికలను విశ్లేషించుకోవాలి.
- ఇతర చట్టాల తాలూకు ప్రభావం ఏ మేరకు పడుతుందో గమనించుకోవాలి.

పైన పేర్కొన్న విధంగా ఎన్నో సమస్యలు అధిగమించాల్సి ఉన్నా, జీఎస్టీ కింద ఒక వస్తువు మీద పన్నులను విధించే విధానంలో పారదర్శకతను పాదుకొల్పుతోంది. ఇప్పటివరకు తెలీయకుండా పరోక్షంగా మనం చెల్లిస్తూ వస్తున్న అనేక పన్నులనుంచి విముక్తి కలుగనుంది. జీఎస్టీ కారణంగా దేశవ్యాప్తంగా వస్తువుల సరఫరా మార్గం సుగమం అవుతుంది. దీని పర్యవసానంగా దేశ స్థూలజాతీయోత్పత్తి 1 నుంచి 1.8 శాతం వరకు పెరుగుతుందని భావిస్తున్నారు. పన్ను మీద పన్ను వేసే విధానానికి స్వస్తిచెప్పడం వల్ల విదేశీ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చూరగొనవచ్చు. ఫలితంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెరుగుతాయి. ■


## మీకు తెలుసా?

# జాతీయ లాభ నిరోధక వ్యవస్థ

పేరును చూడగానే ఇదేమిటి అని ఆశ్చర్యపోకండి, నూతనంగా ప్రవేశపెట్టిన జిఎస్‌టి పన్ను విధానంలో మితిమీరిన లాభాలను ఆర్జించకుండా ఏర్పాటు చేసిన వ్యవస్థ ఇది. జిఎస్‌టిని అమలు చేసిన ఫలితంగా ఇన్‌పుట్ క్రెడిట్‌ను అందించడంతో, ధరలు కూడా కొంచం తగ్గివస్తాయని ఆశించి, ఉత్పత్తిదారులకు పన్నులలో లభించే ప్రయోజనాన్ని వినియోగదారులకు అందచేసే లక్ష్యంతో ఈ National Anti-profiteering Authority (NAA) ను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాదు, అమాయకులైన వినియోగదారులను మోసగించే ఉద్దేశ్యంతో జిఎస్‌టి పేరుచెప్పి ధరలను మరింత పెంచే మోసకారి వ్యాపారులపై ఈ సంస్థ ఒక కన్నేసి ఉంచుతుంది. అక్రమ లాభార్జన చేసే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలి, వాటి విధివిధానాలేమిటి, ఈ సంస్థ సభ్యులుగా ఎవరిని ఎలా ఎంపిక చేయాలి, వారి అధికారాలేమిటి వంటి విధినిర్దేశాలను ఈ సంస్థ నిర్ణయిస్తుంది.

ఈ ఆధారిటీ ఒక నిర్ణాయక సంఘం, రాష్ట్ర స్థాయి స్క్రీనింగ్ కమిటీలు, జాతీయస్థాయి కమిటీ అనే మూడంచెలుగా ఉంటుంది. జిఎస్‌టి కింద రిజిస్టర్ అయిన ఒక సంస్థ ఏదైనా అక్రమంగా లాభార్జన చేస్తుంటే, దానిని గుర్తించి ముందుగా విపరీతంగా పెంచిన ధరలను తగ్గించమని చెపుతారు. తరువాత ధరలో తగ్గింపు జిఎస్‌టి వల్ల జరిగితే, ఆ తగ్గింపును వినియోగ దారునికి 18 శాతం వడ్డీతోసహా అందచేయమని చెపుతారు. ఇలా చేయని వ్యాపారస్తులు/పారిశ్రామికవేత్తలపై జరిమానా విధించడమేకాదు, వారి రిజిస్ట్రేషన్‌ను రద్దు కూడా చేస్తారు. ఈ జిఎస్‌టి విధానాన్ని అమలుచేసిన సింగపూర్, ఆస్ట్రేలియా వంటి కొన్ని దేశాల అనుభవాలను పరికిస్తే, జిఎస్‌టిని అమలుచేసిన తరువాత ద్రవ్యోల్బణం పెరిగినట్లు తెలుస్తున్నది. ఈ పెరుగుదలను నియంత్రించడానికి మలేసియా National Anti-profiteering Authority వ్యవస్థను ప్రారంభించింది. ఇందుకోసం జిఎస్‌టి అమలుకు ముందు, తరువాత వచ్చిన లాభాలలోని తేడాను రికార్డు చేస్తారు. సరఫరాదారు ఖర్చులను పరిగణలోకి తీసుకుని నూతన లాభాలను అంచనా వేస్తారు. ఉదాహరణకు ఒక సూపర్ మార్కెట్ నిత్యవసరుకులను జిఎస్‌టి తరువాత అధిక ధరలకు అమ్ముతున్నట్లయితే, ఎన్.ఏ.ఏ. (NAA) కు ఫిర్యాదు చేయవచ్చు. అదే విధంగా జిఎస్‌టి తరువాత ఒక సబ్బు ధర తగ్గినప్పటికీ షాప్ వారు పాత ధరకే ఆ సబ్బును అమ్ముతున్నట్లయితే, కేసు నమోదు చేయవచ్చు. జిఎస్‌టి వల్ల తగ్గిన ధరల ప్రయోజనాన్ని వినియోగదారులకు చేరవేయడమే ఈ ఎన్.ఏ.ఏ. లక్ష్యం. దీనికోసం వ్యాపారులను ఆదేశించే అధికారం, వారిపై జరిమానా విధించే అధికారం, అవసరమైతే, వ్యాపార సంస్థ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసే అధికారం కూడా ఈ ఎన్.ఏ.ఏ.కు ఉంటుంది. ఇలాంటి ఫిర్యాదులపై హై కోర్ట్‌లో అప్పీల్ కూడా చేసుకోవచ్చు.

## స్థూలంగా జీ.ఎస్.టి



Publishing date 1 August 2017,
Posting on 2- 3 August 2017

RNI Regd. No 37729/80
Regd. No. H/HD-663/2015-17






Printed & Published by Mrs. Sadhana Rout,Director General and Head on behalf of the Publications Division, Ministry of I & B, Govt. of India.
and Printed at Prakhya Art Printers Pvt. Ltd. 1-8-724/A/31, Vegetable Market Street, Nallakunta, Hyderabad - 500 044. E-mail: print@prakhyaarts.com
and Published at Yojana (Telugu), 205, 2nd Floor, C.G.O. Towers, Kavadiguda, Hyderabad - 500 080. Senior Editor: Vijayakumar Vedagiri, Tel: 040-27546314